# నవభూమి

## హైదరాబాద్

16 ఆగస్టు,2025 శనివారం|పేజీలు:19

www.epaper.navabhoomi.in


# హైదరాబాద్ ప్రాపర్టీ షో ప్రారంభోత్సవ కార్యక్రమం

## ❑ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి ఆగస్టు 15** :అపోహలు, అనుమానాలను దాటుకుకుని రాష్ట్ర అభివృద్ధి ప్రణాళికలతో ముందుకు వెళుతున్నాం అపోహలు సృష్టించడం ద్వారా అభివృద్ధిని అడ్డుకోవాలనుకునేవారికి కనువిప్పు కలిగించేలా ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన నిర్వాహకులను అభినందిస్తున్నా ప్రభుత్వం పాలసీ, కన్స్ట్రక్షన్ రెండూ రాష్ట్ర అభివృద్ధికి గ్రోత్ ఇంజన్స్ లాంటివి పాలకులు మారినా పాలసీ పెరాలసిస్ లేకుండా చూడటం వల్లే మనం ప్రపంచంతో పోటీ పడగలుగుతున్నాం నాయకుల మధ్య ఉన్న భిన్నాభిప్రాయాలు కొంతకాలం ఇలాంటి అనుమానాలు, అపోహలకు తావిస్తుంది పారదర్శక పాలసీలతో పెట్టుబడులను ఆహ్వానిస్తున్నాం.. పెట్టుబడులకు రక్షణ కల్పించడమేకాదు.. లాభాలు వచ్చేలా ప్రోత్సహించే బాధ్యత మా ప్రభుత్వానిది.. మాది. రాజకీయ నాయకులు సృష్టించే అపోహలకు మీరు ఊతం ఇస్తే నష్టపోయేది మీరే. అలాంటి అపోహలను తొలగించడానికే ఇక్కడికి వచ్చా ఇతర దేశాల ప్రతినిధులను ఇక్కడ పెట్టుబడులకు ఆహ్వానించే మేము%ౌ% ఇక్కడే ఉన్న మిమ్మల్ని ఎందుకు వదులుకుంటాం? పెట్టుబడుల విషయంలో మీకే మా మొదటి ప్రాధాన్యత.. నేను సగటు మధ్యతరగతి ఆలోచనలు ఉన్న ముఖ్యమంత్రిని కొల్లగొట్టి విదేశాలకు తరలించుకుపోవాలన్న విశాల దృక్పథం ఉన్న వాడిని కాదు సమాజ శ్రేయస్సు కోసమే నేను ఆ



లోచిస్తా..అందుకే మీరు అడిగిన కొన్నింటికి నేను అంగీకరించకపోవచ్చు.. నేను ఎప్పటికీ మీకు ఆ రకంగా సహకరించను.. పారదర్శక విధానంలో ప్రజలకు ఉపయోగపడేలా అభివృద్ధికి సహకరించేందుకు నాకు అభ్యంతరం లేదు జైపాల్ రెడ్డి చొరవతో హైదరాబాద్ నగరానికి మెట్రో వచ్చింది పదేళ్లుగా మెట్రో విస్తరణ జరగలేదు అలా జరిగి ఉంటే హైదరాబాద్ ట్రాఫిక్ సమస్య కొంతైనా పరిష్కారమయ్యేది జనసాంద్రత ఉన్న ప్రాంతాల్లో మల్టీ యూనిట్ ఉండే ట్రాన్స్పోర్టేషన్ ఉండాలి.. లాస్ట్ మైల్ కనెక్టివిటీ చేయడానికి నేను శాయశక్తులా ప్రయత్నిస్తున్నా.. షామీర్ పెట్, మేడ్చల్ వరకు మెట్రో విస్తరణకు కృషి చేస్తున్నాం మన నగరం ప్రతిష్ట పెంచడానికే మా ప్రయత్నం మాటిమాటికీ ఢిల్లీకి వెళుతున్నారని కొందరు మాట్లాడుతున్నారు% మెట్రో, మూసీ, ఇతర అనుమతులు ఇవ్వాల్సింది కేంద్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వం ఢిల్లీలో ఉంటే అక్కడికి కాకుండా ఎక్కడికి వెళతారు ఢిల్లీలో ముఖ్యమంత్రికి బంగళా ఇచ్చింది నెలకు నాలుగురోజులు వెళ్లి కేంద్రంతో అనుమతులు తెచ్చుకోవడానికే దాన్ని నేను సద్వినియోగం చేసుకుంటున్నా. అది ఫామ్ హౌస్ లా వాడుకుని దావత్ లు చేసుకునేందుకు కాదు%ౌ %26 వేల కోట్లు రుణాలను 35 ఏళ్లకు 7.5 శాతం వడ్డీకి రీ స్ట్రక్చర్ చేయించా అలా 2 లక్షల కోట్ల రుణాలకు రీ స్ట్రక్చర్ కోసం ప్రధానిని కోరుతున్నా ఇదినా ఒక్కడి కోసం చేస్తున్నది కాదు.. రాష్ట్ర ప్రయోజనాల కోసమే నా తాపత్రయం. తెలంగాణకు మరిన్ని విమానాశ్రయాలు తెచ్చుకోవాల్సిన అవసరం లేదా మెట్రో, ఎయిర్ పోర్ట్, రీజనల్ రింగ్ రోడ్డు, రీజనల్ రింగ్ రైల్ అనుమతులు అడిగినా రాష్ట్ర ప్రయోజనాల కోసమే రీజనల్ రింగ్ రోడ్డు నుంచి ఔటర్ రింగ్ రోడ్డుకు 11 కొత్త రేడియల్ రోడ్లు ఏర్పాటు చేయబోతున్నాం వాటర్, రోడ్డు కనెక్టివిటీ లేకుండా ఇన్ఫ్రా స్ట్రక్చర్ ఎలా అభివృద్ధి అవుతుంది హైదరాబాద్ అమరావతి గ్రీన్ ఫీల్డ్ హైవేలో డ్రై పోర్టు ఏర్పాటు చేయబోతున్నాం ఇందుకోసం కేంద్రానికి ప్రతిపాదనలు పంపాం.. త్వరలోనే అనుమతులు రాబోతున్నాయి తెలంగాణను మూడు భాగాలుగా



విభజించి అభివృద్ధి ప్రణాళికలు రూపొందిస్తున్నాం కోర్ అర్బన్, సెమీ అర్బన్, రూరల్ గా విభజించి ప్రణాళికాబద్ధంగా అభివృద్ధి చేయబోతున్నాం నీళ్ళుండే చోటుకు మనం వెళితే నీళ్లు ఎక్కడికి వెళతాయి అందుకే హైడ్రాతో చెరువులను పునరుద్ధరిస్తున్నాం. నాలాల ఆక్రమణలు తొలగిస్తే ఒక పెద్దమనిషి సోషల్ మీడియా ద్వారా మాపై దుష్ప్రచారం చేస్తున్నారు దానికి మీరు మద్దతుగా నిలిస్తే మీకే నష్టం తెలంగాణ కోసం ప్రణాళికలు మేం సిద్ధం చేస్తాం.. మీరు ప్రమోట్ చేయండి ప్రణాళికలను ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత మీపై ఉంది కులీ కుతుబ్ షా చార్మినార్ కట్టారు, ఔటర్ రింగ్ రోడ్డును వైఎస్ నిర్మించారు, హైటెక్ సిటీని చంద్రబాబు నాయుడు అభివృద్ధి చేశారు.. వాళ్లు ఇక్కడ లేకపోయినా వారి పేర్లు చెప్పుకుంటున్నాం.. వారిని గుర్తు చేసుకుంటున్నాం సంపాదించింది ఎవరైనా తీసుకెళతారేమో కానీ సమాజానికి ఇచ్చింది ఎవరూ తీసుకెళ్లలేరు నాకు వేరే కోరికలేం లేవు హైదరాబాద్ ను గొప్ప నగరంగా తీర్చిదిద్దుతా.. భవిష్యత్ లో వందేళ్లు, వెయ్యేళ్లు చెప్పుకునేలా నగరాన్ని అభివృద్ధి చేస్తాం నాకు తెలంగాణను అభివృద్ధి చేయాలన్న చిత్తశుద్ధి, తపన ఉంది నాకు వయసు ఉంది, ఓపిక ఉంది. అందరం కలిసికట్టుగా రాష్ట్రాన్ని అభివృద్ధి చేసుకుందాం భూమి ఒక సెంటిమెంట్.. ఆ సెంటిమెంట్ ను మీరు ఎంత పాజిటివ్ గా ముందుకు తీసుకెళ్తారనేదనిపైనే రియల్ ఎస్టేట్ వ్యాపారం ఆధారపడి ఉంటుంది



# ఈసీని మేనేజ్ చేస్తే.. అన్ని సీట్లే ఎందుకు వస్తాయి

**హైదరాబాద్, ప్రతినిధి-నవభూమి, ఆగస్టు 15:** తెలంగాణలో తిరంగా ర్యాలీలు ఘనంగా నిర్వహించారని కేంద్ర హోమ్ శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ తెలిపారు. ఈ ర్యాలీలో విద్యార్థులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారని చెప్పారు. అయితే కాంగ్రెస్ ప్రభుత్వం మూర్ఖత్వంతో జెండాలు ఎగురవేయనీయ లేదని ఆయన మండిపడ్డారు. శుక్రవారం హైదరాబాద్‌లో కేంద్ర మంత్రి బండి సంజయ్ విలేకర్లతో మాట్లాడుతూ.. ప్రధాని మోదీ వచ్చిన తరువాత ప్రతి ఒక్కరూ జెండా ఎగురవేసే కార్యక్రమాన్ని చేపట్టారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమం ప్రధాని మోదీ ఆలోచన అని పేర్కొన్నారు. మోదీ పాలనకు ముందు పరిస్థితి.. ఆ తర్వాత ఏమిటనేది ప్రజలు చూస్తున్నారని చెప్పారు. అవినీతి రహిత పాలన అందిస్తున్నారంటూ ప్రధాని మోదీపై ప్రశంసల వర్షం కురిపించారు. రెండు రాజ్యాంగాలు అవసరం లేదంటూ శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ పోరాటం చేశారని వివరించారు. ఓట్లు గల్లంతు విషయంలో ఎన్నికల సంఘానికి, బీజేపీకి,



ప్రధాని మోదీకి ఏం సంబంధమంటూ ఆయన ప్రశ్నించారు దీనిపై ఫిర్యాదు చేస్తే.. ఈసీ చర్యలు తీసుకుంటుందన్నారు. ఎన్నికల సంఘాన్ని తాము మేనేజ్ చేసేలా ఉంటే 240 ఎంపీ సీట్లకు ఎందుకు పరిమితమవుతామంటూ ప్రతిపక్షాలను బండి సంజయ్ సూటిగా ప్రశ్నించారు. హైదరాబాద్ ఓల్డ్ సిటీలో ఒక్క ఇంట్లోనే 300 ఓట్లు ఉన్నాయని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. అయితే కాంగ్రెస్ వాళ్లు 60 ఏళ్ళు దేశాన్ని దోచుకున్నారని.. దీనిపై తాము మీరు రిగ్గింగ్ చేశారని ఎప్పుడైనా అన్నామా అంటూ ప్రశ్నించారు.

# హెడ్ కానిస్టేబుల్‌కు రాష్ట్రపతి శౌర్య పతకం

- సీఎం చేతుల మీదుగా యాదయ్యకు ప్రదానం
- దొంగలను పట్టుకునే క్రమంలో 7 కత్తిపోట్లు



**శేరిలింగంపల్లి ప్రతినిధి-నవభూమి, ఆగస్టు 15:** దేశంలోనే అత్యంత ప్రతిష్టాత్మకమైన ప్రెసిడెంట్స్ పోలీస్ మెడల్ ఫర్ గ్యాలంటరీ (పిఎంజి)కి ఎంపికైన హెడ్ కానిస్టేబుల్ చదువు యాదయ్యకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ప్రదానం చేశారు. రంగారెడ్డి జిల్లాలోని చేవెళ్లకు చెందిన చదువు యాదయ్య (2000 బ్యాచ్) సైబరాబాద్ కమీషనరేట్ పరిధిలోని మియాపూర్ పోలీస్ స్టేషన్ క్రైమ్ విభాగంలో హెడ్ కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్నాడు. రామచంద్రాపురం పోలీస్ స్టేషన్లో హెడ్ కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్న సమయంలో యాదయ్య 2022 జూలై 26న చైన్ స్నాచర్లను పట్టుకోవడానికి వెంటపడ్డాడు. ఏడు కత్తిపోట్లకు గురైనప్పటికీ తన ప్రాణాలను సైతం లెక్కచేయకుండా అత్యంత ధైర్య సాహసాలను ప్రదర్శించినందుకు గత ఏడాది రాష్ట్రపతి శౌర్య పతకానికి ఎంపికయ్యాడు.

శుక్రవారం జరిగిన పంద్రాగస్టు వేడుకల్లో సీఎం రేవంత్ రెడ్డి హెడ్ కానిస్టేబుల్ యాదయ్యకు రాష్ట్రపతి శౌర్య పతకాన్ని ప్రదానం చేశారు. విధి నిర్వహణలో ప్రాణాలను ఫణంగా పెట్టి నేరస్థులను పట్టుకున్న యాదయ్య సేవలను




సీఎం అభినందించారు. తెలంగాణ రాష్ట్ర పోలీస్ శాఖకు ఇది గర్వకారణమని, ఇలాంటి ధైర్య సాహసాలను ప్రదర్శించే వారిని ప్రభుత్వం మరింతగా ప్రోత్సహిస్తుందని పోలీసు ఉన్నతాధికారులు ప్రశంసించారు. రాష్ట్రపతి శౌర్య పతకాన్ని సీఎం చేతుల మీదుగా అందుకున్న హెడ్ కానిస్టేబుల్ చదువు యాదయ్యను సైబరాబాద్ కమీషనరేట్ ఉన్నతాధికారులు, పోలీస్ సిబ్బంది, మియాపూర్ ఇన్స్పెక్టర్ పి.శివ ప్రసాద్, డిఐ రమేష్ నాయుడు, ఎస్ఐలు, సహచర పోలీస్ సిబ్బంది చదువు యాదయ్యకు అభినందనలు తెలిపారు.

## అమ్మానీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో హెూమ్ ఫర్ డిజేబుల్డ్ ఆశ్రమంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

### దివ్యాంగులు, వృద్ధులకు పండ్ల పంపిణీ





**హైదరాబాద్ 15 ఆగస్టు ( నవభూమి ):** హైదరాబాద్ లోయర్ ట్యాంక్ బండ్‌లోని కవాడిగూడ హెూమ్ ఫర్ డిజేబుల్డ్ ఆశ్రమంలో 79వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా అమ్మా నీ ఫౌండేషన్ ఫౌండర్ చైర్‌పర్సన్ అమ్మా నీ మలుగు సేవా కార్యక్రమాన్ని నిర్వహించారు. ముందుగా జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన ఆమె, అనంతరం ఆశ్రమంలో నివసిస్తున్న దాదాపు 500 మంది దివ్యాంగులు, వృద్ధులకు పండ్లు మరియు పలహారాలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ దేశభక్తి అనేది కేవలం జెండా ఆవిష్కరణలో మాత్రమే కాదు, ఆకలితో ఉన్నవారికి ఆహారం అందించడం, కష్టాల్లో ఉన్నవారికి అండగా నిలవడం కూడా దేశభక్తిలో భాగమని ఆమె భావోద్వేగంగా పేర్కొన్నారు.ఆశ్రమ వాసులు, నిర్వాహకులకు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసిన ఆమెతో పాటు కార్యక్రమంలో ఎస్ఐ నాగేశ్వరరావు, ముప్పర్తి లక్ష్మీ బాబు, ఆశ్రమ సిబ్బంది, అమ్మా నీ ఫౌండేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఐఎన్టీయూసీ ఆధ్వర్యంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**ఇబ్రహీంపట్నం, ఆగస్టు 15 (నవభూమి ప్రతినిధి):** ఇబ్రహీంపట్నం నియోజకవర్గ కేంద్రంలో 79వ భారత స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఐఎన్టియూసీ నియోజకవర్గ అధ్యక్షులు పాలకూర్ల ఐలేష్ గౌడ్ ఆధ్వర్యంలో సాగర్ రహదారి, మంచాల రోడ్డులోని ఆటో స్టాండ్ ల వద్ద కార్మిక యూనియన్ సభ్యులతో కలిసి జాతీయ పతాక ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడిన మహనీయులను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కంబాలపల్లి గుర్నాథ్ రెడ్డి, ఐఎన్టియూసీ ఏ బ్లాక్ ఉపాధ్యక్షులు పల్నాటి భాస్కర్, మహిళా కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షురాలు కల్పన, మున్సిపాలిటీ అధ్యక్షురాలు వర్ఠ్య జ్యోతి, నాయకులు పర్వతాలు, కుమార్, ప్రభాకర్, విష్ణు, సాయి, సురేష్, మహేష్, కూర రాజు, తదితరులు పాల్గొన్నారు.





# మహనీయుల అడుగుజాడల్లో నడవాలి

- డీసీసీబీ చైర్మన్ కొత్తకుర్మ సత్తయ్య
- తుర్కయాంజల్ సహకార సంఘంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు







**అబ్దుల్లాపూర్ మెట్, ఆగస్టు 15 (నవభూమి ప్రతినిధి):** దేశ స్వాతంత్ర్యం కోసం కృషి చేసిన మహనీయుల అడుగుజాడల్లో మనమంతా నడవాలని తెలంగాణ రాష్ట్ర కోఆపరేటివ్ అపెక్స్ బ్యాంక్ వైస్ చైర్మన్, డీసీసీబీ చైర్మన్ కొత్తకుర్మ సత్తయ్య అన్నారు. 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా అబ్దుల్లాపూర్ మెట్ మండల పరిధిలో తుర్కయాంజల్ రైతు సేవా సహకార సంఘం ప్రధాన కార్యాలయంలో జాతీయ జెండాను ఆవిష్కరించి సిబ్బందికి స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. వీరమరణం పొందిన స్వాతంత్ర్య సమరయోధులను స్మరించుకుంటూ నివాళులు అర్పించారు. అనంతరం సొసైటీ ఆవరణలో తెలంగాణ ప్రభుత్వం పాక్స్, డీసీసీబీ, పీఏసీఎస్ చైర్మన్‌ల పదవీకాలాన్ని మరో 6 నెలలు పొడిగించిన సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. పాలకవర్గాల పదవీకాలం పొడిగింపు వల్ల మరింత కాలం రైతులకు సేవ చేసేందుకు ఆస్కారం ఉంటుందని అన్నారు. రైతులు, ప్రజలకు సేవ చేసేందుకు తమ పదవి కాలం పొడగించడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో తుర్కయాంజల్‌లో సొసైటీ వైస్ చైర్మన్ కొత్త రామ్ రెడ్డి, డైరెక్టర్లు సంజీవ్ రెడ్డి, వంగేటి లక్ష్మా రెడ్డి, చేపల యాదగిరి, చెక్క లక్ష్మమ్మ, కార్యదర్శి వై రాందాస్ పాల్గొన్నారు.

# సభ్యుల సంక్షేమమే మా ధ్యేయం: కాప్రా ప్రెస్ క్లబ్



**కాప్రా,ఆగస్టు15,(నవభూమి న్యూస్):** ప్రెస్ క్లబ్ సభ్యుల సంక్షేమం కోసం తాము ఎల్లప్పుడూ పాటు పడతామని అధ్యక్ష కార్యదర్శులు పటేల్ నరసింహులు యాదవ్,దొమ్మాటి కిరణ్ కుమార్, కోశాధికారి యాటరాజులు అన్నారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు పురస్కరించుకొని జెండా ఆవిష్కరణ అనంతరం జరిగిన కార్యక్రమంలో వారు ప్రసంగించారు. కాప్రా ప్రెస్ క్లబ్ బాధ్యతలు చేపట్టిన అతి తక్కువ కాలంలోనే సభ్యుల సహకారంతో ఇప్పటికే 15 లక్షల రూపాయల వ్యక్తిగత భీమా పాలసీ,ప్రతినెల సభ్యుల ఈఎస్ఐ 450 రూపాయల చెల్లింపులు,ప్రెస్ క్లబ్ గుర్తింపు కార్డుల పంపిణీ చేయడం జరిగిందన్నారు. అంతే కాకుండా క్లబ్బు సభ్యుల కుటుంబాలకు సుమారు లక్ష రూపాయల ఆర్థిక సాయం అందజేశామన్నారు. ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో హెల్త్ క్యాంపును ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. రానున్న పది రోజుల్లో క్లబ్బు సభ్యులకు సంబంధించి ద్విచక్ర వాహన ఇన్సూరెన్స్,రైన్ కోట్,హెల్మెట్ తోపాటు పొల్యూషన్ చెకప్ చేపించడం జరుగుతుందన్నారు. సభ్యుల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొని లూసిడ్ డయాగ్నస్టిక్స్ సంయుక్తంగా 32 రకాల రక్త పరీక్షలను ఈ నెలాఖరులోగా పూర్తి చేస్తామని సభ్యులకు భరోసా ఇచ్చారు. ప్రతి ఉగాదికి సభ్యులకు 2016 రూపాయల నగదు పురస్కారం అందజేస్తామన్నారు. క్లబ్ ఆధ్వర్యంలో చేపడుతున్న ప్రతి కార్యక్రమానికి సహాయ సహకారాలు అందిస్తున్న ప్రతి ఒక్కరికి,క్లబ్ సభ్యులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏంపల్లి పద్మా రెడ్డి,బెలిదే అశోక్, గుమ్మడి హరిప్రసాద్,ముత్యం ముఖేష్ గౌడ్, రామచంద్ర మూర్తి,గంగి కృష్ణ కీర్తి,శ్రీనివాస్,ఆంజనేయులు,నరసింహ,శ్రీనివాస్,నరేష్,రోజా రాణి పాల్గొన్నారు

# బ్రూక్ బ్రాండ్ కంపెనీ కార్మికుల పోరాటానికి ఎల్లపుడూ మద్దతుగా ఉంటా

- బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మేడ్చల్ నియోజకవర్గ కాంటెస్టెడ్ ఎమ్మెల్యే అభ్యర్థి ఏనుగు సుదర్శన్ రెడ్డి





**మేడ్చల్ -ఆగష్టు15:(నవభూమి ప్రతినిధి)** ఘట్కేసర్ లో గతంలో మూత పడ్డ బ్రూక్ బాండ్ కంపెనీ లో పని చేసిన కార్మికుల సమావేశానికి హాజరైన సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ. ఉమ్మడి రాష్ట్రంలో పెరుగంచిన బ్రూక్ బ్రాండ్ కంపెనీ మూత పడడం వల్ల అనేక కార్మిక కుటుంబాలు దయనీయ మైన పరిస్థితుల్లో ఉన్నారుఈ కంపెనీలో పని చేస్తున్న క్రమంలో కాన్సర్ మొదలుకొని అనేకానేక వ్యాధులు వల్ల కార్మికులు మరణించడం జరిగింది..కార్మికులకు చెల్లించాల్సిన పరిహారం విషయంలో ఉన్న అన్ని రకాల మార్గాలను అన్వేషిద్దాం కంపెనీ బహిరంగ వేలం నిర్వహించడం ద్వారా కంపెనీ కొనుగోలు కొరకు గతంలో అడ్వాన్సులు ఇచ్చిన వారికి ఇటు కార్మికులకు న్యాయం జరుగుతుంది.. ఈ యొక్క ప్రక్రియకు సంబంధించి అత్యున్నత స్థాయి న్యాయ స్థానం సుప్రీం కోర్టు వరకు అయినా పోరాడదాం. అందరూ కార్మికుల ఏకాభిప్రాయం కొరకు ఇక ముందు కూడా సమావేశాలు నిర్వహించల్సి ఉంటుంది,ఇందుకు అయ్యే వ్యయాన్ని నా సొంత డబ్బులు ఖర్చు పెట్టడానికి కూడా సిద్ధం...

# బండ్లగూడ జాగీర్‌లో ఘనంగా రెనా క్లినిక్ ప్రారంభోత్సవం

### రిబ్బన్ కట్ చేసి హాస్పిటల్ ప్రారంభించిన పాస్టర్ జాన్





హైదరాబాద్ 15 ఆగస్టు (నవభూమి ): హైదరాబాద్ బండ్లగూడ జగీర్‌లోని ఆనంద్ నగర్ కాలనీలోని ఎస్.ఆర్. సఫైర్ అపార్ట్‌మెంట్‌లో రీనా క్లినిక్ ఆగస్టు 15వ తేదీ సాయంత్రం ఘనంగా ప్రారంభమైంది. మహిళల ఆరోగ్య సంరక్షణకు ప్రత్యేక శ్రద్ధతో, " కేర్, క్యూర్ అండ్ ఎంపవర్ " అనే ధ్యేయంతో ఏర్పాటు చేసిన ఈ క్లినిక్‌ను డాక్టర్ ఎం.ఆర్. ఎలిజబెత్ మండేలా ఆధ్వర్యంలో ప్రారంభించారు. ఆమె ప్రసూతి, గైనకాలజీ, లాపరోస్కోపిక్ శస్త్రచికిత్సలలో నిపుణురాలు. ప్రారంభంలో దైవ ప్రార్థనతో పాస్టర్ జాన్ రిబ్బన్ కట్ చేసి నిర్వాహకులు డాక్టర్ ఎలిజబెత్ మండేలా, డాక్టర్ అమరేందర్ లకు అభినందనలు తెలియజేశారు. ప్రారంభ కార్యక్రమానికి డాక్టర్ అభిషేక్, డాక్టర్ భావన, అజయ్ బాబు (బండ్లగూడ), శ్రీనివాస్, నర్సింహ, బి. ప్రసాద్, జాన్ ప్రవీణ్, కె. కిరణ్ కుమార్( కె.కె.కె) తదితరులు హాజరై క్లినిక్ ప్రారంభోత్సవానికి ప్రత్యేకతను చేకూర్చారు. నూతనంగా ప్రారంభమైన రేనా క్లినిక్ స్థానిక ప్రజలకు సమగ్ర వైద్య సేవలను అందించనున్నదని, ప్రత్యేకించి మహిళల ఆరోగ్య సమస్యల పరిష్కారంలో నూతన పద్ధతులు, అత్యాధునిక చికిత్సా సౌకర్యాలు కల్పించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.హాజరైన అతిథులు రెయ్నా క్లినిక్ విజయవంతంగా నడవాలని, మరెందరో రోగులకు ఆశాకిరణంగా నిలవాలని ఆకాంక్షించారు.

# స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

### జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

ఉప్పల్, నవభూమి, ఆగస్టు 15 – చిల్కానగర్లో 79 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు, తెలంగాణ ఉద్యమకారుడు పిట్టల నరేష్ ముదిరాజ్ అధ్వర్యంలో ఘనంగా జరిగాయి. చిల్కానగర్ చౌరస్తాలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి హాజరై స్థానిక నాయకులతో కలిసి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంతో మంది వీరుల త్యాగ ఫలమే నేటి స్వాతంత్ర్యం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో చిల్కానగర్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కార్యర్తలు, ఉద్యమకారులు, యువజన నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# భగత్‌సింగ్ పోరాట స్ఫూర్తితో ముందుకు సాగాలి

- విద్యార్థి నేత ఎరవెల్లి జగన్
- కేటీఆర్ కాలనీలో జెండా ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరు






కూకట్ పల్లి, నవభూమి ప్రతినిధి, ఆగస్టు 15: భగత్‌సింగ్ చూపిన త్యాగ మార్గం, పోరాట స్ఫూర్తి ప్రతి యువకుడికి ఆదర్శమని జేఎన్టీయూహెచ్ యూనివర్సిటీ విద్యార్థి నేత ఎరవెల్లి జగన్ అన్నారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలోని భగత్‌సింగ్ నగర్ కేటీఆర్ కాలనీలో జరిగిన జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. కాలనీ వాసులు, విద్యార్థి, విద్యార్థినులతో మాట్లాడిన ఆయన, భగత్‌సింగ్ జీవిత చరిత్ర, దేశభక్తి భావన, త్యాగం గురించి వివరిస్తూ యువత భగత్‌సింగ్ స్ఫూర్తితో సమాజ మార్పుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం కాలనీ చిన్నారులకు నోట్‌బుక్స్, స్టేషనరీ సరఫరా చేశారు. ఈ కార్యక్రమంలో భగత్‌సింగ్ నగర్ కేటీఆర్ కాలనీ అధ్యక్షుడు కరణ్‌సింగ్, ప్రజా వీక్షణం ఎండీ చైర్మన్ శ్రవణ్, యూత్ ప్రెసిడెంట్ దుర్జిత్‌సింగ్, శేషరెడ్డి, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

# జేఎన్టీయూహెచ్‌లో వైభవంగా 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

- జాతీయ జెండాను ఆవిష్కరించిన ప్రొ.టి.కిషన్‌కుమార్‌రెడ్డి



కూకట్ పల్లి, నవభూమి ప్రతినిధి, ఆగస్టు 15: జవహర్లాల్ నెహ్రూ టెక్నలాజికల్ యూనివర్సిటీ హైదరాబాద్ (జేఎన్టీయూహెచ్)లో 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు శనివారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా విశ్వవిద్యాలయ ఆవరణలో వైస్ చాన్సలర్ ప్రొ.టి.కిషన్‌కుమార్‌రెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించి వందనం స్వీకరించారు. అనంతరం స్వాతంత్ర్యం కోసం ప్రాణత్యాగం చేసిన సుభాష్ చంద్రబోస్, సర్దార్ వల్లభభాయ్ పటేల్, భగత్‌సింగ్, దాదాభాయి నౌరోజీ, మహాత్మా గాంధీ తదితర



మహనీయులను స్మరించారు. ప్రతి రంగంలోనూ భారత్ ప్రపంచంతో పోటీ పడే స్థాయికి ఎదగాలని, అందులో యువత ముందుండాలని పిలుపునిచ్చారు. దేశాభివృద్ధిలో ప్రతి పౌరుడూ తన వంతు సహకారం అందించాలన్నారు. అనంతరం సిబ్బంది, విద్యార్థులకు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రెక్టర్ ప్రొ. కె.విజయ్‌కుమార్‌రెడ్డి, రిజిస్ట్రార్ డా. కె. వెంకటేశ్వర్‌రావు, విశ్వవిద్యాలయ డైరెక్టర్లు, కళాశాల ప్రిన్సిపాళ్లు, అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు, పొరుగు సేవా విభాగాల ప్రతినిధులు పాల్గొన్నారు

# సినీ దర్శకులు సూర్యతేజకు ఎంపీ వద్దిరాజు అభినందనలు



హైదరాబాద్ నవభూమి ప్రతినిధి ఆగస్టు 15 :మెగాస్టార్, పద్మవిభూషణ్ చిరంజీవి పుట్టినరోజు సందర్భంగా ప్రముఖ సినీ దర్శకులు,స్కైరా క్రియేషన్స్ వ్యవస్థాపకులు సూర్యతేజ ఈనెల 20వతేదీన మెగా రక్తదాన శిబిరాన్ని నిర్వహిస్తున్నారు.ఈనెల 22వతేదీ సుప్రసిద్ధ సినీ హీరో చిరంజీవి 70వ పుట్టినరోజు వేడుకలకు రెండు రోజుల ముందుగానే ఏర్పాటు చేస్తున్న ఈ శిబిరానికి రెండు తెలుగు రాష్ట్రాల నుంచి సుమారు 1500 మంది అభిమానులు స్వచ్ఛందంగా హాజరై రక్తదానం చేయనున్నట్లు సూర్యతేజ చెప్పారు.ఈ సందర్భంగా రక్తదానం చేసే ప్రతి ఒక్కరికి 5 లక్షల ప్రమాద బీమా పత్రాన్ని అందజేయనున్నట్లు ఆయన తెలిపారు.హైదరాబాద్ జూబ్లీహిల్స్ లోని చిరంజీవి బ్లడ్ బ్యాంక్ ప్రాంగణంలో 20వతేదీ ఉదయం 9గంటలకు ప్రారంభమై సాయంత్రం 6 గంటల వరకు ఈ శిబిరం కొనసాగుతుందని సూర్యతేజ వివరించారు.ఇందుకు సంబంధించిన బ్రోచర్లను ఎంపీ



రవిచంద్ర,ఆయన సన్నిహితులు రౌతు కనకయ్య,జూలూరు గౌరీశంకర్,మరికల్ పోత సుధీర్ కుమార్,పీఎల్ఎన్ పటేల్ లు శుక్రవారం సాయంత్రం ఆవిష్కరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,మెగాస్టార్ చిరంజీవి పుట్టినరోజు సందర్భంగా ఏర్పాటు చేస్తున్న ఈ శిబిరం విజయవంతం కావాలని ఆకాంక్షిస్తూ సూర్యతేజకు హృదయపూర్వక అభినందనలు తెలిపారు.ఎంపీ వద్దిరాజును కలిసిన వారిలో సూర్యతేజతో పాటు చిరంజీవి అభిమానులు వంతం పవన్,చిన్ని,నేతి మహేష్,శివరామ్,మరెళ్ల శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

# భూదేవి హిల్స్‌లో కుమార్‌యాదవ్ చేతుల మీదుగా జెండా ఆవిష్కరణ



**కూకట్ పల్లి, నవభూమి ప్రతినిధి, ఆగస్టు 15:** 79వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని భూదేవి హిల్స్ కాలనీలో జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా జరిగింది. బీజేవైఎం రాష్ట్ర ఉపాధ్యక్షుడు కుమార్‌యాదవ్ స్థానిక బీజేపీ నాయకులు, కాలనీవాసులతో కలిసి జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా కుమార్‌యాదవ్ మాట్లాడుతూ దేశ పునర్నిర్మాణంలో ప్రతి పౌరుడూ భాగస్వామి కావాలని, ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో 2047 నాటికి భారత్‌ను ప్రపంచంలో అగ్రగామి ఆర్థిక శక్తిగా తీర్చిదిద్దడంలో అందరూ తమ వంతు సహకారం అందించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తిరుపతి గౌడ్, విట్టల్, రాము, సోమన్న, రజనీష్, శేఖర్, సురేష్, ఎత్తరి రమేష్, చంద్రన్న, జైపాల్, శివ, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ జెండా ఆవిష్కరణలో పాల్గొన్న కార్పొరేటర్ రోజాదేవి





**కూకట్ పల్లి, నవభూమి ప్రతినిధి, ఆగస్టు 15:** 79వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా శేరిలింగంపల్లి నియోజకవర్గం వివేకానందనగర్ డివిజన్‌లో జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమాలు ఘనంగా జరిగాయి. బాగ్అమీర్ వార్డ్ కార్యాలయం, మాధవరం కాలనీ కార్పొరేటర్ కార్యాలయం, అలాగే పలు కాలనీల వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో గౌరవ కార్పొరేటర్ మాధవరం రోజాదేవి రంగారావు జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా వెల్ఫేర్ సభ్యులు, కాలనీ వాసులు పెద్ద సంఖ్యలో పాల్గొని దేశభక్తి నినాదాలతో వేడుకలను ఉత్సాహభరితంగా నిర్వహించారు

# గుండాల మండలంలో ఎగిరిన మువ్వెన్నల జెండా

**గుండాల ఆగస్టు 15 నవభూమి:** గుండాల మండలం లో 79వ స్వాతంత్ర దినోత్సవం పురస్కరించుకొని అన్ని ప్రభుత్వం ప్రవేట్ కార్యాలయల్లో జాతీయ జెండా నూ అధికారులు ఎగురవేశారు. పాఠశాల ల్లో పోలీస్ స్టేషన్ ల్లో జాతీయ జెండా ఎగురవేశారు. పోలీస్ స్టేషన్ ల్లో సిఐ రవీందర్ జెండా ఆవిష్కరించారు. తహసీల్దార్ కార్యాలయం లో తహసీల్దార్ రషీద్ జెండా ఆవిష్కరించారు. ఎంపిడిఓ కార్యాలయం ల్లో ఎంపిడీఓ జెండా ఎగురవేశారు. గుండాల జిల్లా పరిషత్ హైస్కులు, ప్రార్ధమీకొన్నత పాఠశాల లో హెడ్ మాస్టర్ జెండా ఎగురవేశారు.

# పంద్రాగస్టు సందర్భంగా ఎంపీ వద్దిరాజు చేతుల మీదుగా
## సీ.కే.నాయుడు స్మారక బాడ్మింటన్ టోర్నమెంట్స్ ప్రారంభం







**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి ఆగస్టు 15 :** క్రీడలలో మన దేశం బాగా వెనుకబడి ఉందని,ఒలింపిక్స్, అంతర్జాతీయ పోటీలలో పెద్ద గా పతకాలు రావడం లేదని బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర ఆవేదన వ్యక్తంచేశారు.తెలంగాణ రాష్ట్రం కంటే చిన్నగా,జనాభా తక్కువగా ఉన్న దేశాలు కూడా గొప్పగా పతకాలు సాధిస్తున్నాయన్నారు.క్రీడలు, క్రీడాకారులకు కేంద్ర ప్రభుత్వం నుంచి మరింత ప్రోత్సాహం లభించకపోవడమే ఇందుకు ప్రధాన కారణమని ఎంపీ రవిచంద్ర స్పష్టం చేశారు.సంగారెడ్డి జిల్లా అమీన్ పూర్ లో పంద్రాగస్టు సందర్భంగా శ్రీకృష్ణదేవరాయ కాపు సంఘం ఆధ్వర్యాన ఏర్పాటు చేసిన సీ.కే.నాయుడు స్మారక బాడ్మింటన్ టోర్నమెంట్స్ ప్రారంభోత్సవానికి ఎంపీ రవిచంద్ర విశిష్ఠ అతిథిగా హాజరయ్యారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన మున్నూరుకాపు ప్రముఖులు గాలి అనిల్,తూడి ప్రవీణ్ లతో కలిసి ఎంపీ రవిచంద్ర బాడ్మింటన్ పోటీలను ప్రారంభించారు.అమీన్ పూర్ సత్య స్పోర్ట్స్ సెంటరులో నెలకొన్న స్కైలైన్ అకాడమీలో (రంకిరెడ్డి విశ్వనాథం క్రీడా ప్రాంగణంలో) రవిచంద్ర,అనిల్, ప్రవీణ్ తదితర ప్రముఖులు బాడ్మింటన్ ఆడి రెండు రోజుల పాటు జరిగే ఈ పోటీలను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎంపీ వద్దిరాజు మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం 55 లక్షల కోట్ల వార్షిక బడ్జెట్ ప్రవేశపెట్టి,అందులో క్రీడలకు కేవలం 2161 కోట్లు మాత్రమే కేటాయించడం, తెలంగాణకు 17 కోట్లు ఇవ్వడాన్ని ప్రస్తావించారు.కేంద్ర ప్రభుత్వం క్రీడలకు అంతగా ప్రాధాన్యతని వ్వడంలేదని చెప్పడానికి ఇంతకంటే పెద్ద ఉదాహరణ అవసరం లేదని నాలుగు రోజుల కిందటే రాజ్యసభలో తాను చెప్పడం జరిగిందన్నారు.తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు క్రీడలకు బాగా ప్రాధాన్యతనిచ్చారని, క్రీడాకారులను ప్రోత్సహించారని ఎంపీ రవిచంద్ర తెలిపారు.ప్రముఖ బాడ్మింటన్ క్రీడాకారులు గోపీచంద్,గుత్తాజ్వాల,పీ.వీ.సింధు బాడ్మింటన్ అకాడమీలు నెలకొల్పారని ఆయన పేర్కొన్నారు.సిరాజుద్దీన్,నిఖత్ జరీన్,సాధుల మేఘన,ఆకుల శ్రీజ, సాత్విక్ తదితరులు అంతర్జాతీయ వేదికలపై తమ ప్రతిభాపాటాలు చాటి చెబుతూ పతకాలు సాధిస్తున్నారని, సానియా మీర్జా,సైనా నెహ్వాల్ తదితరులు పలు మెడల్స్ సాధించారని ఎంపీ వద్దిరాజు వివరించారు.తన స్వగ్రామం మహబూబాబాద్ జిల్లా ఇనుగుర్తి వాలీబాల్ ఆటకు మరింత కీర్తి తీసుకు వచ్చిందని, జాతీయ జట్టుకు కెప్టెన్ గా వ్యవహరించిన వెంకట నారాయణ మా గ్రామానికి చెందిన వారేనని ఆయన చెప్పారు.క్రీడల వల్ల శారీరక దృఢత్వంతో పాటు మానసిక ఉల్లాసం,ప్రశాంతత లభిస్తుందన్నారు.చదువుతో పాటుగా క్రీడలపై మక్కువ పెంచుకోవాలని విద్యార్థులు,యువతకు ఎంపీ రవిచంద్ర ఉద్బోధ చేస్తూ,తాము ఎంచుకున్న క్రీడను ప్రతినిత్యం సాధన చేయడం ద్వారా ఉజ్వల భవిష్యత్తు ఉంటుందన్నారు.ఈ పోటీలను నిర్వహిస్తున్న శ్రీకృష్ణదేవరాయ కాపు సంఘం ప్రముఖులను రవిచంద్ర, అనిల్, ప్రవీణ్ లు అభినందించారు.కాపులు,మున్నూరుకాపులు అవసరమైన ప్రతి సందర్భంలో తమ ఐకమత్యాన్ని చాటి చెబుతుండాలని ఎంపీ వద్దిరాజు పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా టోర్నమెంట్స్ నిర్వాహకులు సత్యనారాయణ, విష్ణుమూర్తి,సత్తి అప్పారావు తదితరులు ఎంపీ రవిచంద్ర,మున్నూరుకాపు ప్రముఖులు అనిల్, ప్రవీణ్ లను శాలువాలతో సత్కరించి జ్ఞాపికలు ప్రదానం చేశారు.ఆ తర్వాత అనిల్, ప్రవీణ్, సత్యనారాయణలను ఎంపీ వద్దిరాజు శాలువాలతో సత్కరించారు.పుట్టినరోజు సందర్భంగా స్థానిక నాయకుడు ఏక్బాల్ భాషాకు ఎంపీ రవిచంద్ర శుభాకాంక్షలు చెబుతూ శాలువాతో సన్మానించారు.

# రాజ్ భవన్‌లో జెండా ఎగురవేసిన గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ

■ ఘనంగా 79వ పంద్రాగస్టు వేడుకలు

**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి ఆగస్టు 15 :** రాజ్ భవన్లోని చారిత్రాత్మక దర్బార్ హాల్‌లో 79 వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా తెలంగాణ గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ శుక్రవారం జాతీయ జెండాను ఎగురవేసారు. తన ప్రసంగంలో, గవర్నర్ వర్మ తెలంగాణ ప్రజలకు భారతదేశ పౌరులందరికీ వెచ్చని శుభాకాంక్షలు, స్వాతంత్ర్య దినోత్సవం "కేవలం క్యాలెండర్‌లో తేదీ మాత్రమే కాదు, దేశం యొక్క కష్టపడి సంపాదించిన స్వేచ్ఛను గౌరవించటానికి ఒక పవిత్రమైన సందర్భం" అని అభివర్ణించారు. అతను స్వతంత్ర భారతదేశానికి పునాది వేసిన స్వాతంత్ర్య సమరయోధులకు అతను గొప్ప నివాళులు అర్పించాడు మహాత్మా గాంధీ చేత విజేతగా నిలిచిన అహిమ్సా సత్యగ్రహ యొక్క శాశ్వత సూత్రాలను గుర్తుచేసుకున్నాడు – ఆదర్శాలు, "ఒక సామ్రాజ్యాన్ని మరియు ప్రేరేపిత తరంగాలను కదిలించాడు" అని ఆయన అన్నారు. దేశం యొక్క పురోగతిని హైలైట్ చేస్తూ, గవర్నర్ వైవిధ్యంలో భారతదేశం యొక్క ఐక్యతను మరియు ప్రపంచంలో మూడవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా మారడానికి దాని స్థిరమైన పెరుగుదలను నొక్కి చెప్పారు. అతను నీటిపారుదల, సాంకేతికత, కృత్రిమ మేధస్సు, షధాలు బయోటెక్నాలజీలో తెలంగాణ సాధించిన విజయాలను ప్రశంసించాడు సాయుధ దళాల శౌర్యాన్ని ప్రశంసించాడు, ఇటీవలి "ఆపరేషన్ సిందూర్" ను దేశం యొక్క పరిష్కారం సామర్థ్యానికి ప్రకాశించే ఉదాహరణగా పేర్కొన్నాడు.

జెండా–తిప్పికొట్టే తరువాత, గవర్నర్ వర్మ గౌరవప్రదమైన గౌరవనీయతను తీసుకున్నారు, రాజ్ భవన్ అధికారులు, సిబ్బంది, పోలీసులు భద్రతా సిబ్బందితో శుభాకాంక్షలు మార్పిడి చేసుకున్నారు వ్యక్తిగతంగా సిబ్బందికి స్వీట్లు పంపిణీ చేశార?









## ఎర్రబెల్లి సతీష్‌రావు చేతుల మీదుగా జెండా ఆవిష్కరణ



**కూకట్‌పల్లి, నవభూమి ప్రతినిధి, ఆగస్టు 15:** భారత 79వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని 124వ డివిజన్ పరిధిలో పలు ప్రాంతాల్లో జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమాలు ఘనంగా జరిగాయి. ఎల్లమ్మబండ చౌరస్తా (గుడ్‌విల్ హోటల్), సుభాష్‌చంద్రబోస్ కాలనీ, బాంబే కాలనీ, కూకట్‌పల్లి ఏఎస్‌రాజు నగర్ కమ్యూనిటీ హాల్‌లలో నిర్వహించిన వేడుకల్లో బీఆర్‌ఎస్ పార్టీ శేరిలింగంపల్లి సీనియర్ నాయకుడు ఎర్రబెల్లి సతీష్‌రావు ముఖ్య అతిథిగా పాల్గొని జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమాల్లో బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, యువకులు, స్థానిక ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని దేశభక్తి నినాదాలు చేశారు.

## ప్రెస్‌క్లబ్ ఆవరణలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు




**మేడిపల్లి, నవభూమి, ఆగస్టు 15 -** సమసమాజ నిర్మాణం కోసం పాత్రికేయులుగా మన కర్తవ్యాలను ముందుకు తీసుకుపోయేందు కృషి చేయాలని మేడిపల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు చిర్ర శ్రీధర్ రెడ్డి అన్నారు. శుక్రవారం 79 వ స్వతంత్ర దినోత్సవం వేడుకలను ప్రెస్ క్లబ్ ఆవరణలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు జాతీయ జెండాను అవిష్కరించారు. అనంతరం ప్రెస్ క్లబ్ ముఖ్య సలహాదారులు కల్యాూరి ఎల్లయ్య మాట్లాడుతూ సమాజ నిర్మాణంలో మీడియా పాత్ర అమోఘమైందని పత్రిక విలువలను కాపాడేందుకు జర్నలిస్టులుగా మనం పారదర్శకంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో క్లబ్ ప్రధాన కార్యదర్శి వడేమాను సుందర్, కోశాధికారి మరాటి మల్లేష్, ఉపాధ్యక్షుడు చింత రమేష్, సంయుక్త కార్యదర్శులు చిన్నం మధు, నీరుడు అంజన్ కుమార్, సభ్యులు ఎన్.రాము యాదవ్, వంగ శ్రీనివాస్ రెడ్డి, బూష గణేష్, శేరి కరుణాకర్ రెడ్డి, జంగా నరేందర్ యాదవ్, బైరెడ్డి సందీప్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా 79వ స్వతంత్ర దినోత్సవం

**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి ఆగస్టు 15 :** నాంపల్లి నియోజకవర్గం మెహదీపట్నం డివిజన్‌లో 79వ స్వతంత్ర దినోత్సవాన్ని జరుపుకున్నారు ఈ కార్యక్రమం మెహదీపట్నం డివిజన్ అధ్యక్షులు మెట్టు నటరాజ్ ఆధ్వర్యంలో నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ సిహెచ్ ఆనంద్ కుమార్ గౌడ్ నాంపల్లి నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు సీనియర్ నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు



# 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలలో భాగంగా రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి







**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి ఆగస్టు 15 :** నల్గొండ జిల్లా కేంద్రంలోని పోలీస్ పరేడ్ మైదానంలో జాతీయ పతాకాన్ని ఎగురవేసి పోలీసు గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం జిల్లాలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలపై మంత్రి జిల్లా ప్రజలకు తన సందేశం ద్వారా వినిపించారు. నల్గొండ పార్లమెంట్ సభ్యులు కుందూరు రఘువీర్ రెడ్డి, ఎమ్మెల్సీలు శంకర్ నాయక్, నెల్లికంటి సత్యం,నకిరేకల్ శాసన సభ్యులు వేముల వీరేశం, జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షులు ఎం ఏ, ఆఫీజ్ ఖాన్, జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ,జిల్లా రెవిన్యూ అదనపు కలెక్టర్ జే. శ్రీనివాస్ ,అదనపు ఎస్పీ రమేష్, ఏసిపి మౌనిక, జిల్లా సీనియర్ అధికారులు, మాజీ ప్రజాప్రతినిధులు, తదితరులు ,హాజరయ్యారు.

# మహనీయుల ఆశయ సాధనకు కృషి చేయాలి

- తట్టి అన్నారం తాజా మాజీ కౌన్సిలర్ దేవిడి గీత వేణుగోపాల్ రెడ్డి
- విద్యార్థులు దేశ ఔనత్యాన్ని చాటే స్థాయికి ఎదగాలి
- టెన్త్‌లో 10 జీపీఏ సాధించిన విద్యార్థులకు ప్రోత్సాహకాలు






**ఇబ్రహీంపట్నం, ఆగస్టు 15 (నవభూమి ప్రతినిధి) :** మహనీయుల త్యాగాలు ఎప్పటికీ వృధాగా కానివ్వమని, మహనీయుల త్యాగాలను నిరంతరం స్ఫూర్తిగా తీసుకోవాలని తాజా మాజీ కౌన్సిలర్ దేవిడి గీత వేణుగోపాల్ రెడ్డి అన్నారు. విద్యార్థులు చదువుల్లో రాణిస్తే అన్ని రకాలుగా ప్రోత్సహిస్తామని అన్నారు. శుక్రవారం పెద్ద అంబర్పేట్ మున్సిపాలిటీ పరిధిలోని తట్టిఅన్నారంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 79వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తాజా మాజీ కౌన్సిలర్ దేవిడి గీత వేణుగోపాల్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ... ఎందరో అమరుల త్యాగాల ఫలితమే నేడు స్వాతంత్ర్య దినోత్సవం అన్నారు. ఎందరో మహానుభావుల త్యాగంతోనే మనమందరం స్వేచ్ఛగా జీవిస్తున్నామన్నారు. స్వాతంత్ర సమరయోధులు పట్టు వదలకుండా రాజ్యాంగాన్ని అమలులోకి తీసుకొచ్చి బ్రిటిష్ వారు తలదించుకునేలా చేశారని గుర్తు చేశారు. అప్పటినుండి మన భారతదేశం ప్రజాస్వామ్య దేశంగా చరిత్ర పుటలల్లో నిలిచిపోయిందని తెలిపారు. స్వాతంత్ర్య సమరయోధులను స్మరించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. మహనీయుల ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. పాఠశాలలో 10 జీపీఏ సాధించే విద్యార్థులకు రూ.10 వేలు, 9కి పైగా జీపీఏ సాధించే విద్యార్థులకు రూ.5 వేల నగదు బహుమతి ఇస్తామని ప్రకటించారు. ఉన్నతమైన ఫలితాలు తీసుకొచ్చేందుకు ఉపాధ్యాయులు ప్రయత్నించాలన్నారు. ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డికి విన్నవించి పాఠశాలలో అదనపు తరగతి గదుల నిర్మాణానికి ప్రయత్నిస్తామని తెలిపారు. విద్యార్థులు బాగా చదువుకుని దేశ ఔనత్యాన్ని తెలంగాణ రాష్ట్రం నుంచి ప్రపంచ దేశాలకు చాటే స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. విద్యార్థులు ఉన్నతంగా చదివి గొప్ప ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. అనంతరం పాఠశాలకు నూతనంగా వచ్చిన ఉపాధ్యాయులు బాబులాల్, రవీంద్రబాబును శాలువాలతో ఘనంగా సన్మానించారు. అనంతరం ప్రాథమిక, ఉన్నత పాఠశాలకు చెందిన మొత్తం 600 మంది విద్యార్థులకు మునావర్ ఫెరోజ్ సర్వీసెస్ ఏజెన్సీ సంస్థ ప్రతినిధ ఎంఏ సలీం స్వీట్లు పంచారు. విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో తాజా మాజీ కౌన్సిలర్ మండల కోటేశ్వరరావు, ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు కొండల్ రెడ్డి, ఉపాధ్యాయ బృందం, తదితరులు పాల్గొన్నారు.

# కాప్రా ప్రెస్‌క్లబ్ జెండాను ఆవిష్కరించిన ఏసీపీ వెంకట్ రెడ్డి




**కాప్రా,ఆగస్టు15,(నవభూమి న్యూస్):** ప్రపంచంలోనే భారతదేశం అభివృద్ధి బాటలు పయనిస్తూ అన్ని రంగాల్లోనూ ఉనికిని చాటుకుంటూ ప్రత్యేక గుర్తింపును పొందుతుందని రాచకొండ కమిషనరేట్ కుషాయిగూడ ఏసిపి వెంకట్ రెడ్డి అన్నారు. నాటి త్యాగధనుల ఫలాలను నేడు మనం అనుభవిస్తున్నామని, వారి ఉన్నత ఆశయాల కోసం ప్రతి ఒక్కరూ పాటుపడాలన్నారు. ముఖ్యంగా యువత సన్మార్గంలో పయనించి దేశ ప్రతిష్టను ఉన్నత శిఖరాలకు తీసుకుపోవాలని ఆయన సూచించారు. అనంతరం కుషాయిగూడ ఎస్ హెచ్ ఓ భాస్కర్ రెడ్డి,డిటెక్టివ్ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ దేశానికి యువత వెన్నుముక అని దేశ ప్రతిష్టను కాపాడాల్సిన గురుతర బాధ్యత యువతపై ఉందన్నారు. కాప్రా ప్రెస్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు పటేల్ నరసింహులు యాదవ్, దొమ్మాటి కిరణ్ కుమార్,కోశాధికారి యాటరాజు ఆధ్వర్యంలో ప్రెస్ క్లబ్ సభ్యుల సంక్షేమం కోసం చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాలు ఆదర్శంగా ఉన్నాయని ప్రెస్ క్లబ్ సలహాదారులు ఎంపల్లి పద్మా రెడ్డి,గుమ్మడి హరిప్రసాద్,ముత్యం ముఖేష్ గౌడ్ కొనియాడారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ సభ్యులు కీర్తి శ్రీనివాస్,గంగి కృష్ణ,రామచంద్ర మూర్తి, ఆంజనేయులు,రోజా రాణి,నరేష్,నరసింహ, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# మాల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



**ఉప్పల్, నవభూమి, ఆగస్టు 15-** చిల్కానగర్ మాల సంక్షేమ సంఘం కార్యాలయంలో అధ్యక్షులు శేఖర్ మాస ఆధ్వర్యంలో 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. స్థానిక కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్ ముఖ్య అతిథిగా హాజరై త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణాలర్పించిన మహా నీయుల సేవలను స్మరించుకున్నారు. వారి ఆశయ సాధనకు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంఘం ప్రధాన కార్యదర్శి మంచినీళ్ల శ్రీనివాస్, సంఘం ప్రతినిధులు అనుముల వీర, కొండ్ర రాములు, దేవుళ్ళ పురుషోత్తం, పడిగం రామ్ నర్సయ్య, కొంగర రాంచందర్, బేజ్జం రవి, నీరుడు అంజన్ కుమార్, సుదర్శన్, అనిల్, బాబు రావు, రామకృష్ణ, సాయి ప్రమోద్, శివ, కోండ్ర లింగ స్వామి, చంద్రం బన్నీ తదితరులు పాల్గొన్నారు.

# స్వరప్ రెడ్డి కాలనీలో స్వతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న పంగ మహేందర్ రెడ్డి



**ఉప్పల్ -నవభూమి:** స్వరప్ రెడ్డి కాలనీలో 79వ స్వతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న స్వరప్ రెడ్డి కాలనీ అధ్యక్షులు పంగ మహేందర్ రెడ్డి,స్వరప్ రెడ్డి కాలనీలో జెండా ఆవిష్కరించి మహాత్మునికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ప్రజలందరికీ స్వతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భారతదేశం స్వతంత్రం సాధించడానికి ఎంతోమంది మహానుభావుల త్యాగఫలమే అని... వారందరి కృషి వల్లే నేడు ఈరోజు మనం స్వేచ్ఛ వాయువులు పీల్చుకుంటున్నామని.. వారి యొక్క త్యాగఫలము.. కృషిని భవిష్యత్ తరాలకు అందించాల్సిన బాధ్యత మనపై ఉందని అన్నారు,ఈ కార్యక్రమంలో స్వరప్ రెడ్డి కాలనీ సభ్యులు మల్లికార్జున్ గౌడ్,కె,జ్ఞానేశ్వర్,కుమార్, ఈశ్వరయ్య ముదిరాజ్, మల్లేష్,వినోద్,ఆర్.శ్రీను, వెంకట్, అభి సాయి ట్రస్ట్ చైర్మన్ బి,ప్రసాద్ పాల్గొన్నారు,

# మేడ్చల్ జిల్లాలో భారీ వర్షం

**మేడ్చల్ -ఆగస్టు15:(నవభూమి ప్రతినిధి)** గురువారం రాత్రి నుంచి మేడ్చల్ జిల్లాలో భారీ వర్షం పడుతుంది. మేడ్చల్, శామీర్ పేట్, కీసర , కుత్బుల్లాపూర్,అల్వాల్,కాప్రా, ఉప్పల్, మేడ్ పల్లి, ఘట్కేసర్, ఎల్బీనగర్,





కూకట్ పల్లి బాలానగర్ తదితర ప్రాంతాల్లో వర్షం కురుస్తుండడతో రోడ్డులన్ని జలమయ్యాయి. వాహనాలు ఎక్కడికక్కడే నిలిచిపోవడం తో ట్రాఫిక్ జామ్ కావడంతో వాటాదారులు ఇబ్బందులు పడుతున్నారు.

# సోనియా-రాహుల్ త్యాగాలపై మాట్లాడే నైతిక హక్కు బీజేపీకి లేదు

- టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ తూర్పు జగ్గారెడ్డి దొంగ ఓట్ల గురించి సమాధానం చెప్పలేక సోనియాపై బీజేపీ నేతలు దాడి చేస్తున్నారు




**గాంధీభవన్ , ఆగస్టు 15( నవభూమి ప్రతినిధి) :** బీజేపీ నేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ కుటుంబంపై బురదజల్లడాన్ని తక్షణం ఆపాలని కాంగ్రెస్ సీనియర్ నేత జగ్గారెడ్డి డిమాండ్ చేశారు. స్వాతంత్ర్య ఉద్యమంలో పాత్రే లేని బీజేపీకి, త్యాగాల చరిత్ర గల కుటుంబంపై విమర్శలు చేయటానికి నైతిక హక్కు లేదని ఆయన తెలిపారు.సోనియా గాంధీ దేశానికి కోడలై 59 ఏళ్లు పూర్తయ్యాయి. ప్రజల ఆహ్వానంతోనే రాజకీయాల్లోకి వచ్చారు. ప్రధాని పదవిని వదులుకొని మన్మోహన్ సింగ్‌ను ముందుకు నిలపడం, రాహుల్ గాంధీ చూపిన త్యాగయిఇవే గాంధీ కుటుంబం గొప్పతనం" అని జగ్గారెడ్డి అన్నారు.రాహుల్ గాంధీ ఎత్తిచూపిన ఎన్నికల దొంగతనాల ఆరోపణలపై బీజేపీ సమాధానం చెప్పలేకపోతుందని ఆయన విమర్శించారు. "రెండు సార్లు దొంగ ఓట్లతో అధికారంలోకి వచ్చారని రాహుల్ గాంధీ వెల్లడించారు. సుప్రీంకోర్టు, ఎన్నికల కమిషన్ ఎదుట అంశాలు చర్చకు వచ్చాయి. ఆ ఆరోపణలకు సమాధానం ఇవ్వలేక బీజేపీ నేతలు వ్యక్తిగత దాడులకు దిగుతున్నారు" అని జగ్గారెడ్డి పేర్కొన్నారు.అద్వానీ, వాజ్‌పాయి విలువల బాటలో నడిచే బీజేపీ ఇది కాదు. మోదీ%–%అమిత్ షా ఆధ్వర్యంలో ప్రజాస్వామ్య విలువలు పక్కనపడుతున్నాయి. ధర్మం గురించి మాట్లాడేవారు సంప్రదాయం, వారసత్వం అర్థం చేసుకోవాలి. దేశ సంప్రదాయాలకు కట్టుబడి జీవించిన సోనియా గాంధీని దేశ ప్రజలు గౌరవించారు" అని ఆయన అన్నారు. సోనియా%–%రాహుల్ గాంధీల త్యాగం బీజేపీకి అసహ్యం కలిగిస్తోంది. త్యాగాల గుణం లేని వారికి త్యాగాల కుటుంబంపై విమర్శించే హక్కు లేదు. దేశ ప్రజలు నిజాన్ని తెలుసుకుంటున్నారు" అని జగ్గారెడ్డి ఘాటుగా హెచ్చరించారు.ఈ మీడియా సమావేశంలో ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ నాగరిగారి ప్రీతమ్ , టీపీసీసీ ఉపాధ్యక్షులు సంగిశెట్టి జగదీష్, టీపీసీసీ లీగల్ సెల్ వైస్ ఛైర్మన్ వర్మ పాల్గొన్నారు.

# సదా అఖండ్ రహే మేరా భారత్ దేశభక్తి గీతం ఆవిష్కరణ

- ముఖ్య అతిథిగా హాజరైన బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్‌రావు
- ఈ గీతం మాతృభూమిపై ప్రేమను నింపుతుందని నిర్వాహకుల వెల్లడి



**కూకట్‌పల్లి, నవభూమి ప్రతినిధి, ఆగస్టు 15:** దేశ ప్రజల్లో జాతీయ స్ఫూర్తి, ఐక్యతను పెంపొందించే లక్ష్యంతో రూపొందించిన సదా అఖండ్ రహే మేరా భారత్ దేశభక్తి గీతాన్ని గురువారం ఆవిష్కరించారు. బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్‌రావు ముఖ్య అతిథిగా హాజరై గీతాన్ని విడుదల చేశారు. ఈ గీతాన్ని డాక్టర్ నాగార్జున ఎన్.వి.వి, డాక్టర్ తుంపాల వెంకటేశ్వరరావు సంయుక్తంగా రచించారు. కార్యక్రమంలో బీజేపీ మైనారిటీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ నాగార్జున, ఉపాధ్యక్షుడు డాక్టర్ టి.వి.రావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి.ప్రేమ్‌కుమార్, ఉపాధ్యక్షుడు పి.సుదర్శన్ పాల్గొన్నారు. ఐక్యత, త్యాగం, జాతీయ స్ఫూర్తి వంటి ఆదర్శాలను ప్రతిబింబించే ఈ గీతం దేశ యువతలో దేశభక్తిని మరింత పెంపొందిస్తుందని రాంచందర్‌రావు అన్నారు. స్ఫూర్తిదాయక సాహిత్యం, హృదయాన్ని హత్తుకునే సంగీతంతో ఈ గీతం మాతృభూమిపై ప్రేమను నింపుతుందని నిర్వాహకులు తెలిపారు. సదా అఖండ్ రహే మేరా భారత్ ప్రస్తుతం అన్ని ప్రధాన మ్యూజిక్, డిజిటల్ ప్లాట్‌ఫామ్‌లలో అందుబాటులో ఉందని, ప్రజలందరూ విని ఐక్యత సందేశాన్ని పంచాలని వారు కోరారు.

# ఉత్తమ విద్యార్థులకు నగదు పురస్కారాలు

- జిల్లా కలెక్టర్ మను చౌదరి చేతుల మీదుగా పురస్కారాలు ప్రధానం





**మేడ్చల్- (నవభూమి బ్యూరో )** జిల్లాలో 2024-25 సంవత్సరంలో పదవ తరగతిలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ఒక్కొక్కరికి రూ. పదివేల చొప్పున చెక్కులను జిల్లా కలెక్టర్ ఎం మనో చౌదరి అందజేశారు.శుక్రవారం కలెక్టరేట్ ప్రాంగణంలో నిర్వహించిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలలో జిల్లాలోని గత సంవత్సరం పదవ తరగతిలో అధిక మార్కులతో ఉత్తీర్ణత సాదించిన విద్యార్థులను జిల్లా కలెక్టర్ అభినందించారు.జానం సోనీ, (579 మార్కులు),చీకటి త్రివేణి (572 మార్కులు), జెడ్పీహెచ్ఎస్, బాలికలు, మూసాపేట, కూకట్పల్లి మండలం, కుర్మ రాజ్ కుమార్, (563 మార్కులు) ,సూరారం కాలనీ, కుత్బుల్లాపూర్, మండలం శీలంశెట్టి ఎస్.వి.ఎస్.ఎస్. సాయి విగ్నేష్ (561 మార్కులు), మల్కాజిగిరి లలో చదువుకున్న ఉత్తమ ఫలితాలు సాదించినందున విద్యార్థులకు ఒక్కొక్కరికి 10 వేల చొప్పున మొత్తం రూ.40 వేల విలువగల చెక్కులను డిసిపి కోటిరెడ్డి, అదనపు కలెక్టర్లు రాధిక గుప్తా, విజయేందర్ రెడ్డి లతో కలసి జిల్లా కలెక్టర్ అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మను చౌదరి మాట్లాడుతూ భవిష్యత్ లో మరింత శ్రమించి ఉన్నత చదువులు చదువుకోవాలని సూచించారు.

## జాతీయ జెండా ఆవిష్కరించిన ఉప్పల్ ఎమ్మార్వో టి. వాణి రెడ్డి



**ఉప్పల్ -నవభూమి:** ఉప్పల్ తాహశీల్దార్ కార్యాలయంలో 79వ స్వతంత్ర వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో ఉప్పల్ ఎమ్మార్వో టి.వాణి రెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు, అనంతరం స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు, ఈకార్యక్రమంలో ఉప్పల్ డిప్యూటీ తాసిల్దార్ డి. సునీల్ కుమార్,ఉప్పల్ ఆర్,ఐలు ఎం,అశ్విని గౌడ్,విజయసాయి,సీనియర్ అసిస్టెంట్లు స్వర్ణ లత,జూనియర్ అసిస్టెంట్లు అనంత రాములు,నాగలక్ష్మి ఎం,అలివేలు, పి,వెంకన్న, లక్ష్మి, విజయలక్ష్మి,స్వాతి, సత్యనారాయణ, బాలకృష్ణ ,ప్రవీణ్ ,స్వామి ,రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు,

## కోఠి చౌరస్తాలో రాష్ట్ర ఫిషరీస్ ఫెడరేషన్ చైర్మన్ మెట్టు సాయికుమార్ జాతీయ జెండా ఆవిష్కరణ



**ఖైరతాబాద్ ఆగస్టు 15 (నవభూమి ప్రతినిధి)-** గోషామహల్ నియోజకవర్గం కోఠి చౌరస్తాలో రాష్ట్ర ఫిషరీస్ ఫెడరేషన్ చైర్మన్ మెట్టు సాయికుమార్ జాతీయ జెండా ఎగురువేసి, జెండా వందనం చేశారు. కార్యక్రమంలో గోషామహల్ కాంగ్రెస్ నాయకులు నర్సింహా, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## యాప్రాల్‌లో అంబేద్కర్ సంఘు ఆధ్వర్యంలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

**అల్వాల్ , నవభూమి ప్రతినిధి, ఆగస్టు 15 :** 79 వ స్వతంత్ర దినోత్సవ వేడుకలను శుక్రవారం యాప్రాల్ అంబేద్కర్ సంఘము ఆధ్వర్యంలో సంఘ సభ్యులు అందరూ ముందుగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు సమర్పించి నారు తర్వాతి కార్యక్రమంలో అంబేద్కర్ భవన వద్ద జండా వందన కార్యక్రమం లో సీనియర్ సభ్యులు స్టీరింగ్కమిటీ సభ్యులు అధ్యక్ష ప్రధాన కార్యదర్శి ట్రెజరర్లు లైఫ్ మెంబర్షిప్ వారు సాధారణ మెంబర్లు గ్రామ ప్రజల ఆధ్వర్యంలో 79 వ భారత స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా జండా వందన కార్యక్రమంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు సమర్పించి పూజా కార్యక్రమాలు నిర్వహించ డమైనది త్రివర్ణ జండా ఎగరవేయడం అయినది జనగణమన తర్వాత అందరికీ సీట్లు అరటి పళ్ళు పంచడం అయినది ఈ కార్యక్రమం అంబేద్కర్ సంఘ ఆధ్వర్యంలో జరిగిన భారత స్వాతంత్ర దినోత్సవం బ్రహ్మాండంగా జరిగింది ఈ కార్యక్రమంలో పాల్గొన్న అందరికీ సంఘము తరపున ధన్యవాదములు తెలియజేసారు






## 79వ స్వతంత్ర దినోత్సవ వేడుకలలో పాల్గొన్న మాజీ డిప్యూటీ మేయర్, ఎన్ఎంసీ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, మాజీ కార్పొరేటర్లు





**కుత్బుల్లాపూర్ - ఆగష్టు 15:(నవభూమి ప్రతినిధి)** స్వతంత్ర దినోత్సవం సందర్భంగా నిజాంపేట్ మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలోని పలు కాలనీలలో నిర్వహించిన 79వ స్వతంత్ర దినోత్సవ వేడుకలకు మాజీ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, ఎన్ఎంసీ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రంగరాయ ప్రసాద్, మాజీ కార్పొరేటర్లు ప్రణయ ధనరాజ్ యాదవ్, కాసాని సుధాకర్, పెద్ది రెడ్డి సుజాత, బాలాజీ నాయక్,రవికిరణ్,ముఖ్యఅతిధులుగా హాజరై జాతీయ జెండానుఆవిష్కరించి ప్రజలందరికీ స్వతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఆగస్టు 15న జాతీయ జెండా ఎగురవేసి, స్వాతంత్రం కోసం ప్రాణాలర్పించిన వీరులకు నివాళులు అర్పిస్తున్నాం అని తెలిపారు. భారత స్వాతంత్ర పోరాటం ఒక అలుపెరగని పోరాటం, ఎందరో అమర వీరుల ప్రాణ త్యాగాలకు ప్రతీక అని అన్నారు. ఎందరో యోధులు వారి ప్రాణాలు పణంగా పెట్టి స్వాతంత్రాన్ని సాధించారని గుర్తుచేశారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా మన దేశ ఔన్నత్యాన్ని చాటి చెప్పాలని అన్నారు. జాతీయ జెండా ఎగురవేసి, ఎగురవేసిన కాలనీలు నిజాంపేట్ వాటర్ ట్యాంక్ ఆటో యూనినన్ నిజాంపేట్ ఆదిత్య లాగున్ నిజాంపేట్ కేటీఆర్ కాలనీ ప్రగతి నగర్ అమరవీరుల స్తూపం ప్రగతి నగర్ జగన్ స్టూడియో నిజాంపేట్ మధురానగర్ నిజాంపేట్ 191 ఎన్టీఆర్ నగర్ నిజాంపేట్ రెడ్డీస్ ఎవెన్యూ బాచుపల్లి రాజీవ్ గాంధీ నగర్నిజాంపేట్ డబల్ బెడ్ రూమ్ నిజాంపేట్ రాజీవ్ గృహకల్ప అంబేద్కర్ విగ్రహం వద్ద నిజాంపేట్ రాజీవ్ గృహకల్ప వైయస్సార్ విగ్రహం వద్ద నిజాంపేట్ దోబీ ఘాట్బాచుపల్లి ఎస్ కే కే ఎంక్లవే కాలనీ లలో జాతీయ జెండాను ఎగురవేసి ప్రజలందరికీ స్వతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు,బిఆర్ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు,నాయకులు, ఉద్యమకారులు, కార్యకర్తలు, మహిళా నాయకురాళ్లు, కాలనీ అసోసియేషన్ సభ్యులు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు





**కుత్బుల్లాపూర్ - ఆగష్టు 15:(నవభూమి ప్రతినిధి)** ప్రబుద్ధ భారత్ ఇంటర్నేషనల్ . గట్టు మైసమ్మ ఆటో యూనియన్ ఆధ్వర్యంలో భారత దేశానికి స్వాతంత్ర సిదించి 78సంవత్సరాలు గడుస్తున్నా సందర్భంగా ఈరోజు ఘట్కేసర్లోని డా.బాబాసాహెబ్ అంబెడ్కర్ విగ్రహం ముందు భారత దేశ త్రివర్ణ పతాకాన్ని ముల్లి పావని జంగయ్య మాజీ చైర్‌పర్సన్, ఘట్‌కేసర్ మున్సిపాలిటీ ఆవిష్కరించడం జరిగింది. డా.బాబాసాహెబ్ అంబెడ్కర్ విగ్రహానికి ముత్యాల యాదవ్ అధ్యక్షుడు, కాంగ్రెస్ పార్టీ, ఘట్‌కేసర్ మున్సిపాలిటీ పూలమాల వేసి నివాళులు అర్పించారు. మేకల దాస్ మాట్లాడుతూ స్వాతంత్ర సమరయోధులు చేసిన కృషిని గుర్తిచేసి ఈరోజు మనం అందరం జీవిస్తున్న జీవితం ఆ స్వాతంత్ర సమరయోధులు చేసిన కృషి ఫలితంగానే అని తెలియజేసారు. భారత రాజ్యాంగ పీఠిక పైన ప్రమాణం చేసాము. డా.బాబాసాహెబ్ అంబెడ్కర్ రాసిన రాజ్యాంగం ఆధారంగా ఈరోజు మేము ప్రభుత్వం లో భాగస్వాములు కాగలిగాము అని తెలియజేసారు. డా.బాబాసాహెబ్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని పూర్తిగా అవగాహన చేసుకొని మన హక్కులు మనం తెలుసుకొని జాతి ఐక్యత కోసం పాటుపడాలని తెలియజేసారు. మీసాల అరుణ్ కుమార్ మాట్లాడుతూ స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఆ రోజులో డా.బాబాసాహెబ్ అంబెడ్కర్ స్వాతంత్రం బ్రిటిష్ ప్రభుత్వం చేతులోనుంచి అగ్రవర్ణాల చేతులోకి వెళ్లకూడదు అని భావించారు. కానీ చివరికి అదే జరిగింది. ఇక నుంచి ఐనా బహుజనులు అందరూ కలిసి బహుజన రాజ్యాధికారాన్ని సాధించే దిశగా అందరూ అడుగులు వేయాలని పిలుపునిచ్చారు. మోహన్ దాస్ గాంధీ, బాబాసాహెబ్ అంబెడ్కర్, సుభాష్ చంద్రబోస్, భగత్ సింగ్, సర్దార్ ఉద్ధం సింగ్, చంద్రశేఖర్ ఆజాద్, మహాత్మా జ్యోతి రావు ఫూలే, లాల్ బహదూర్ శాస్త్రి, అల్లూరి సీతారామ రాజు, కొమరం భీం, బాబు జగ్జీవన్ రామ్ లాంటి మహనీయులు వల్లే స్వాతంత్ర సిధించింది. దేశమంటే మట్టి కాదోయ్, దేశామంటే మనుషులోయి అని గురుజాడ అప్పారావు గారి మాటలు గుర్తు చేస్తూ స్వాతంత్ర సమరయోధులు అందరూ భారత దేశానికి స్వతంత్రం తీసుకొస్తే భారత దేశ ప్రజలకి స్వతంత్రం తీసుకొచ్చారు డా.బాబాసాహెబ్ అంబెడ్కర్. అని తెలియజేసారు. ఆ స్వాతంత్రం బ్రిటిష్ ప్రభుత్వం నుండి భారత దేశ అగ్రవర్ణాలోకి మాత్రమే చేరుకుంది కానీ బడుగు బలహీన అట్టడుగు వర్గాలు ప్రభుత్వం లో కీలక పదవుల్లో భాగస్వామ్యం కాలేకపోతున్నారు. ఈ కార్యక్రమంలో మేకల దాస్అద్యేక్షులు,అంబెడ్కర్ యువజన సంఘము కడుపోల మల్లేష్ (మాజీ కౌన్సెలర్, ఘట్‌కేసర్ మున్సిపాలిటీ కుతాడి రవీందర్ మాజీ కౌన్సిలర్, ఘట్‌కేసర్ మున్సిపాలిటీ మీసాల అరుణ్ కుమార్, శ్రీనివాస్ అధ్యక్షుడు, ఎస్సీ సెల్, కాంగ్రెస్ పార్టీ, ఘట్‌కేసర్ మున్సిపాలిటనర్సింగరావు, థోకాబాలప్రేయ్య, ఆటో యూనియన్ ఘట్‌కేసర్ మున్సిపాలిటీ), చుక్కల రవిశంకర్, నాగరాజు, మ ఖయూం, మధు గౌడ్, కడుపోల్ల సుధాకర్, తోక రాజు, కె రాజు, మేకల సునీల్, జగదీష్, జాఫియా, సంతోష్ నాయక్, మోహన్ నాయక్, వి రాజా, ఎమ్‌డి భాస్కర్, జె. శ్రీనివాస్, మహేష్, విష్ణు తదితరులు పాల్గొన్నారు.

## ఇల్లెందులో జెండా ఎగురవేసిన డిసిహెచ్ ఎస్ డాక్టర్ జి.రవిబాబు

**ఇల్లెందు ఆగస్టు 15 నవభూమి ప్రతినిధి:** ఇల్లెందు ప్రభుత్వ వైద్యశాలలో శుక్రవారం 79వ స్వతంత్ర దినోత్సవ వేడుకలు అత్యంత వైభవంగా జరిగినాయి. ఈ ఈ వేడుకలో జిల్లా వైద్య విధాన పరిషత్ అధికారి డి సి హెచ్ ఎస్ డాక్టర్ రవి బాబు పాల్గొన్నారు. ఆయన ఇల్లందు వైద్యశాలలో ఏర్పాటుచేసిన జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొని జెండా ఆవిష్కరించారు.. అనంతరం ఆయన మాట్లాడుతూ పూర్తి ఏజెన్సీ ప్రాంతంగా ఉన్న ఇల్లందు వైద్యశాలను ఏజెన్సీ వాసులకు అందుబాటులో ఉండే విధంగా ప్రత్యేక చొరవ చూపుతున్నట్లు తెలిపారు.

## రాజ్ భవన్‌లో ఎట్ హోమ్ కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి







**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి ఆగస్టు 15 :** రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ పుట్టినరోజు సందర్భంగా ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన సీఎం రేవంత్ రెడ్డి

## కాప్రా ప్రెస్ క్లబ్ జెండాను ఆవిష్కరించిన ఏసీపీ వెంకట్ రెడ్డి




**కాప్రా,ఆగస్టు15,(నవభూమి న్యూస్):** ప్రపంచంలోనే భారతదేశం అభివృద్ధి బాటలు పయనిస్తూ అన్ని రంగాల్లోనూ ఉనికిని చాటుకుంటూ ప్రత్యేక గుర్తింపును పొందుతుందని రాచకొండ కమిషనరేట్ కుషాయిగూడ ఏసిపి వెంకట్ రెడ్డి అన్నారు. నాటి త్యాగధనుల ఫలాలను నేడు మనం అనుభవిస్తున్నామని, వారి ఉన్నత ఆశయాల కోసం ప్రతి ఒక్కరూ పాటుపడాలన్నారు. ముఖ్యంగా యువత సన్మార్గంలో పయనించి దేశ ప్రతిష్టను ఉన్నత శిఖరాలకు తీసుకుపోవాలని ఆయన సూచించారు. అనంతరం కుషాయిగూడ ఎస్ హెచ్ ఓ భాస్కర్ రెడ్డి,డిటెక్టివ్ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ దేశానికి యువత వెన్నుముక అని దేశ ప్రతిష్టను కాపాడాల్సిన గురుతర బాధ్యత యువతపై ఉందన్నారు. కాప్రా ప్రెస్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు పటేల్ నరసింహులు యాదవ్, దొమ్మాటి కిరణ్ కుమార్,కోశాధికారి యాటరాజు ఆధ్వర్యంలో ప్రెస్ క్లబ్ సభ్యుల సంక్షేమం కోసం చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాలు ఆదర్శంగా ఉన్నాయని ప్రెస్ క్లబ్ సలహాదారులు ఎంపల్లి పద్మా రెడ్డి,గుమ్మడి హరిప్రసాద్,ముత్యం ముఖేష్ గౌడ్ కొనియాడారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ సభ్యులు కీర్తి శ్రీనివాస్,గంగి కృష్ణ,రామచంద్ర మూర్తి, ఆంజనేయులు,రోజా రాణి,నరేష్,నరసింహ, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ సేవా పురస్కారం అందుకొన్న రేషన్ షాపు, జీసీసీ పెట్రోల్ బాంక్ బాలు నాయక్

**అన్నపురెడ్డిపల్లి ఆగస్టు 15 నవభూమి:** మండలంలో ఉత్తమ రేషన్ షాప్ డీలర్, జీసీసీ పెట్రోల్ బంక్ విధినిర్వహణలో భాగంగా ఐటీడీఏ పీవో రాహుల్ చేతులమీదగా అన్నపురెడ్డిపల్లి ప్రభుత్వ ఉద్యోగి అయిన భూక్య బాలు నాయక్ కు ప్రజా సేవకు తమ విధులను అంకితభావంతో నిర్వర్తించినందుకు ఐటీడీఏ పిఓ ప్రశంసాపత్రం స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా అందజేసి సత్కరించారు

## గణేశ్ నిమజ్జన ఏర్పాట్లపై ఐడిఎల్ సరస్సు వద్ద సైబరాబాద్ ఉన్నతాధికారుల పరిశీలన

- ప్రజల భద్రత, పార్కింగ్ సదుపాయాలు వంటి అంశాలపై సమీక్ష
- ట్రాఫిక్ మేనేజ్మెంట్‌ను కట్టుదిట్టం చేయాలని అధికారుల సూచనలు





**కూకట్ పల్లి, నవభూమి ప్రతినిధి, ఆగస్టు 15:** రానున్న గణేశ్ నవరాత్రి నిమజ్జన కార్యక్రమాలను దృష్టిలో ఉంచుకొని, కూకట్ పల్లి ఐడిఎల్ సరస్సు వద్ద ఏర్పాట్లను సైబరాబాద్ పోలీసు ఉన్నతాధికారులు గురువారం పరిశీలించారు. మధ్యాహ్నం 12 గంటలకు జరిగిన ఈ తనిఖీలో సైబరాబాద్ జాయింట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ డాక్టర్ గజరావు భూపాల్ ఐపీఎస్, బాలానగర్ జోన్ డీసీపీ కె. సురేశ్‌కుమార్ ఐపీఎస్, మెడ్చల్ ట్రాఫిక్ డీసీపీ జె. రంజన్ రథన్ కుమార్, కూకట్‌పల్లి ఏసీపీ ఈ. రవికిరణ్ రెడ్డి లు పాల్గొన్నారు. ఎల్‌అండ్‌ఓ, ట్రాఫిక్ విభాగాలకు చెందిన ఇతర పోలీసు సిబ్బందితో కలిసి ఐడిఎల్ సరస్సు పరిసరాలను పరిశీలించిన అధికారులు, నిమజ్జన సమయంలో ప్రజల భద్రత, పార్కింగ్ సదుపాయాలు వంటి అంశాలపై సమీక్ష జరిపారు. నిమజ్జన ఘాట్ల వద్ద తగిన సంఖ్యలో సిబ్బంది, రవాణా నియంత్రణ, జనసంచారం నిర్వహణ, ప్రమాద నివారణ చర్యలపై స్పష్టమైన సూచనలు జారీ చేశారు. నిమజ్జన కార్యక్రమాల సమయంలో ఎటువంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని, రాకపోకలు సజావుగా సాగేందుకు ట్రాఫిక్ మేనేజ్మెంట్‌ను కట్టుదిట్టం చేయాలని అధికారుల సూచనలు వెలువడ్డాయి. ఈ కార్యక్రమంలో కూకట్ పల్లి సిఐ కె.వి. సుబ్బారావు, కెపిహెచ్బి సిఐ రాజశేఖర్ రెడ్డి తో పాటు పలువురు అధికారులు పాల్గొన్నారు

## కౌకూర్, భరత్ నగర్ బస్టాప్‌ను ప్రారంభించిన మైనంపల్లి హనుమంతరావు





**అల్వాల్, నవభూమి ప్రతినిధి, ఆగస్టు 15:** 79వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా భరత్ నగర్‌లో జెండా ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ప్రత్యేక అతిథిగా మైనంపల్లి హనుమంతరావు పాల్గొన్నారు. భరత్ నగర్‌లో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన అనంతరం, గతంలో గ్రామస్తులకు ఇచ్చిన మాట మేరకు మైనంపల్లి సోషల్ సర్వీస్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో స్వంత నిధులతో బస్ స్టాప్ నిర్మించడం జరిగింది.స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా హాజరైన ముఖ్య అతిథి జవహర్ నగర్ సి ఐ సైదయ్య చేతుల మీదుగా రిబ్బన్ కట్ చేసి బస్ స్టాప్‌ను ప్రారంభించారు.ప్రారంభోత్సవ కార్యక్రమంలో శిలాఫలకాన్ని ఆవిష్కరించి, బస్ స్టాప్‌ను ప్రజల వినియోగానికి అందించారు. ఈ సందర్భంగా భరత్ నగర్ గ్రామ సభ్యులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని, హనుమంతరావు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా 133



డివిజన్ కార్పొరేటర్ జితేంద్రనాథ్ , ఎం ఇ ఓ మురళి కృష్ణ , కాంగ్రెస్ పార్టీ మల్కాజిగిరి ఇంచార్జీ తోట లక్ష్మీకాంత్ రెడ్డి , బ్యానపల్లి మార్కెట్ చైర్మన్ ఆనంద్ బాబు , జిహెచ్ఎంసి డి ఈ రఘు , అశోక్ రెడ్డి, ఎస్ ఆర్ ప్రసాద్ కుసుగుండ్ల బాలకృష్ణ రెడ్డి ,అల్లి మల్లేష్ , బండి కృష్ణ గౌడ్ ఆర్. నర్సింహా శివరాజ్ , చందు , తుడిమడ్ల మల్లికార్జున్, నక్క శివ కవిత రేణుక పుష్ప మరియు ప్రశాంత్ విహార కాలనీ,జేకె ఆర్కేడ్ కాలనీ, విల్లా అర్చిడ్స్ కాలనీ పెద్దలు పెద్ద ఎత్తున్న తదితరులు పాల్గొన్నారు.

## హీల్ గౌతమ్ మోడల్ స్కూల్‌లో స్వతంత్ర దినోత్సవ వేడుక

**భద్రాచలం ఆగస్టు 15 నవభూమి ప్రతినిధి:** 79వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా స్థానిక శాంతి నగర్ కాలనీ నందు గల హీల్ గౌతమ్ మోడల్ స్కూల్ లో జెండా వందన కార్యక్రమం ఘనంగా జరిగినది. ఈ కార్యక్రమం నకు ముఖ్య అతిథి గా శ్రీ తాళ్లూరి పంచాక్షరయ్య మాట్లాడుతూ స్వతంత్రం సిద్ధించడానికి ఎంతోమంది మహానీయుల త్యాగఫలమే స్వసంత్రం రావటానికి కారణమని అన్నారు ఈ సందర్భంగా మహానీయుల పటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సామాజిక సేవా కార్యకర్త సత్య నారాయణ రిటైర్డ్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ తిప్పన సిద్దులు. రిటైర్డ్ ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్, హీల్ కమిటీ మెంబర్ వనం రాజేశ్వరరావు మరియు పాఠశాల కరెస్పాండెంట్ మణికంఠ జయన పాల్గొన్నారు..ఈ సందర్భంగా పిల్లలు ఉత్తేజితులై వారిలో దేశ భక్తి పెంపొందే లా ఉద్వేగ్నంగా ఉపన్యసించిన వారికి కరెస్పాండెంట్ మణికంఠ జయన గ ప్రత్యేక కృతజ్ఞతలు



తెలిపారు. పాఠశాల సిబ్బంది, విద్యార్థులు మరియు తల్లి తండ్రులు పాల్గొన్నారు.

# ఉర్దూ మీడియం పాఠశాల ముందు జెండా ఎగుర వేసిన మాజీ వైస్‌చైర్మన్ మాధవ్ రెడ్డి



**కుత్బుల్లాపూర్ - ఆగస్టు 15:(నవభూమి ప్రతినిధి)** 79వ స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా యూనివర్సల్ యూత్ అసోసియేషన్ తెలుగు మీడియం ఉర్దూమీడియం పాఠశాలలో జాతీయ పతక ఆవిష్కరణ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఘట్కేసర్ మున్సిపాలిటీ మాజీ వైస్ చైర్మన్ పలుగుల మాధవరెడ్డి . ఈ కార్యక్రమంలో మాజీ వార్డ్ సభ్యురాలు దేవరకొండ పద్మరాజాచారి గారు. బిఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా సభ్యులు ఎండి సిరాజ్ యూనివర్సల్ యూత్ అసోసియేషన్ సభ్యులు వెంకటేశ్వర్లు. బానుక నవీన్. లింగస్వామి. ఉదయ్ కుమార్. శ్రీధర్ చారి. కిషోర్. హంసరాజు. ప్రవీణ్. చంద్రయ్య. ముక్తార్. శివ భార్గవ్. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు. ఉపాధ్యాయులు. తదితరులు పాల్గొన్నారు.

# భిన్నత్వంలో ఏకత్వం భారతదేశ గొప్పతనం

## మల్కాజిగిరి మాజీ శాసనసభ్యులు మైనంపల్లి హనుమంతరావు







**అల్వాల్ , నవభూమి ప్రతినిధి, ఆగస్టు 15:** భిన్నత్వంలో ఏకత్వం భారతదేశము యొక్క గొప్పతనమని మల్కాజ్గిరి మాజీ శాసనసభ్యులు మానపల్లి హనుమంతరావు చెప్పారు . శుక్రవారం 79 వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా అల్వాల్, కౌకూర్ , గోల్నాక చౌరస్తా ఇతర కాలనీలో ప్రదేశాల్లో జరిగిన స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో మచ్చ బొల్లారం కార్పొరేటర్ రాజ్ జితేంద్రనాథ్ తో కలసి పాల్గొన్నారు

# కలెక్టరేట్‌లో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

## ■ జాతీయ జెండాను ఆవిష్కరించి పోలీసు గౌరవ వందనాన్ని స్వీకరించిన ప్రభుత్వ సలహాదారు డా. కె. కేశవరావు

**మేడ్చల్- ఆగస్టు (నవభూమి బ్యూరో)** మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా కలెక్టరేట్ లో 79వ, స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకలకు ముఖ్యఅతిధిగా రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు డాక్టర్. కె. కేశవరావు పాల్గొని జాతీయ జెండా ను ఆవిష్కరించి పోలీస్ గౌరవ వందనాన్ని స్వీకరించారు. ఈ వేడుకలలో మల్కాజ్గగిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్, జిల్లా కలెక్టర్ యం. మను చౌదరి, డిసిపి కోటిరెడ్డి, జిల్లా అదనపు కలెక్టర్లు రాధిక గుప్తా, విజయేందర్ రెడ్డి లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేశవరావు మాట్లాడుతూ స్వాతంత్ర్యం కోసం ఎందరో మహానుభావులు వారి జీవితాలను పణంగా పెట్టారని, వారి కుటుంబాలకు కృతజ్ఞతలతో జోహార్లు అర్పించారు. ఆ త్యాగఫలంతో స్వాతంత్ర్యం సిద్ధించుకున్నామన్నారు, రాష్ట్ర అభివృద్ధికి ప్రభుత్వము చేపట్టిన సంక్షేమ, అభివృద్ధి పథకాల అమలు తీరును ఆయన వివరించారు. తెలంగాణ రాష్ట్రం రాష్ట్రభివృద్ధికి ఆర్థిక, సామాజిక, పరిపాలన రంగాల్లో ఆదర్శవంతమైన లక్ష్యాలతో తెలంగాణ రైజింగ్ - 2047 నిర్దేశించుకుని, లక్ష్యాన్ని సాధించే దిశలో కృషి చేస్తుందని పేర్కొన్నారు.

ప్రభుత్వం ప్రజా పాలన ను రూపకల్పన చేసిందని, తదనుగుణంగా ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా సంక్షేమ, అభివృద్ధి పథకాలను అర్హులై న ప్రతి ఒక్కరికి అందించి, పేదలను ఆర్థికంగా అభివృద్ధి పర్చుటకు నిరంతరం శ్రమిస్తుందని అన్నారు. ఇందులో భాగంగా గృహజ్యోతి, రేషన్ కార్డుల పంపిణీ తో పాటు లబ్ధిదారులకు సన్న బియ్యం అందిస్తుందని, అలాగే విద్యా, వైద్యానికి అధిక ప్రాధాన్యతను ఇస్తుందని, బస్తీ దవఖానాలు ఏర్పాటు చేసి నిరంతరం వైద్య సేవలను అందింస్తుంది. అలాగే రాష్ట్రంలోని వసతి గృహాలలో అన్ని మౌళిక వసతుల కల్పనతో పాటు బుక్స్, యూనిఫామ్స్ సరఫరా చేస్తున్నారు.ఈ సందర్భంగా జిల్లాలో చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలు తీరుతెన్నులను సందేశం ద్వారా వివరించారుఈ వేడుకలలో పాల్గొన్న స్వాతంత్ర్య సమరయోధులు జానాభాయ్ ని ప్రభుత్వ సలహాదారు డాక్టర్ కె. కేశరరావు, జిల్లా కలెక్టర్ మను చౌదరి, డిసిపి కోటిరెడ్డి, అదనపు కలెక్టర్లు శాలువ కప్పి పూల బోకేతో సత్కరించారు. స్టాళ్లను సందర్శించిన కలెక్టర్ మను చౌదరి అనంతరం వేడుకలలో వివిధ శాఖల స్టాళ్ళ లో భాగంగా జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ (సెర్ప్), విద్యుత్ శాఖ, జిల్లా పౌరసరఫరాల శాఖ, పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ (మెప్మా) ఇందిర మహిళా శక్తి వారిచే, గృహనిర్మాణ సంస్థ, పాఠశాల విద్యాశాఖ, సమగ్ర సంస్థ వారిచే ఏర్పాటు చేసిన స్టాళ్ళను డిసిపి కోటిరెడ్డి అదనపు కలెక్టర్లు రాధిక గుప్తా , విజయేందర్ రెడ్డిలతో కలిసి జిల్లా కలెక్టర్ మను చౌదరి సందర్శించారు.ఆకట్టుకున్న సాంస్కృతిక కార్యక్రమాలువిద్యాశాఖ ఆధ్వర్యంలో బిసి వెల్ఫేర్, కీసర, జెడ్పీహెచ్ఎస్ మేడిపల్లి, ఎస్టీ వెల్ఫేర్ హాస్టల్, మేడిపల్లి, ఎస్సీ వెల్ఫేర్, ఉప్పల్, సిరినిటీ స్కూల్, కీసర వారు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు చూపరులను ఎంతగానో ఆకర్షించాయి. ఉత్తమ నృత్యప్రదర్శనలు ఇచ్చినందున వారికి ముఖ్య అతిధి చేతుల మీదుగా మెమెంటోలను అందించి, చిన్నారుల ను ఆయన అభినందించారు. ప్రశంసా పత్రాల పంపిణీ:ఈ సందర్భంగా జిల్లాలోని ఉద్యోగ ధర్మంలో ఉత్తమ సేవలు అందించిన జిల్లా అధికారులకు ఉద్యోగులకు డిసిపి కోటిరెడ్డి అదనపు కలెక్టర్లు రాధిక గుప్తా విజయేందర్ రెడ్డి లతో కలసి జిల్లా కలెక్టర్ మన చౌదరి ప్రశంసా పత్రాలను అందజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి హరిప్రియ, డిఇఓ విజయకుమారి, కలెక్టరేట్ పరిపాలన అధికారి రాంమోహన్, ఇంచార్జ్ డిఆర్డిఓ పిడి కాంతమ్మ జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి గౌరిఉమాదేవి, వివిధ శాఖల జిల్లా అధికారులు, విద్యార్థులు, ఉద్యోగులు, పాల్గొన్నారు.









# ఘనంగా 79వ స్వతంత్ర దినోత్సవ వేడుకలు

**ఖైరతాబాద్ ఆగస్టు 15 (నవభూమి ప్రతినిధి)** టీఎన్జీవోస్ యూనియన్ హైదరాబాద్ జిల్లా కార్యాలయంలో స్వతంత్ర దినోత్సవ వేడుకలు హైదరాబాద్ యూనియన్ హైదరాబాద్ జిల్లా కార్యాలయంలో 79 వ స్వతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి ఈ సందర్భంగా ఈ సందర్భంగా టిఎన్జీవో యూనియన్ హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు శ్రీ విక్రమ్ కుమార్ యూనియన్ తరపున జాతీయ జెండా ఆవిష్కరించారు ఈ కార్యక్రమంలో టీఎన్జీవో కేంద్ర సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీ డాక్టర్ ఎస్ ఎం హుసేని (ముజీబ్) , అసోసియేట్ ప్రెసిడెంట్ కస్తూరి వెంకట్ హైదరాబాద్ జిల్లా కార్యదర్శి కురాడి శ్రీనివాస్, అసోసియేట్ అధ్యక్షులు శ్రీ కె ఆర్ రాజ్ కుమార్, రాష్ట్ర స్పోర్ట్స్ సెక్రటరీ బొలిగిద్ద శంకర్,క్లాస్ ఫోర్ సెంట్రల్ అసోసియేషన్ అధ్యక్షుడు శ్రీ దాస్య నాయక్, కార్యదర్శి ఖాదర్ హసన్, క్లాస్ ఫోర్ అసోసియేషన్ హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు శ్రీ సత్యనారాయణ జిల్లా ప్రతినిధులు శ్రీ వైదీక్షాస్త్ర శ్రీ ముఖీమ్ జిల్లా ఏపీఆర్ఓ మమ్మద్ వాయిద్ ఇ ఎన్ టి ఆస్పత్రి అధ్యక్షులు శ్రీ తూముకుంట రాజు, ఎక్సైజ్ డిపార్ట్మెంట్ యూనిట్ వైస్ ప్రెసిడెంట్ కృష్ణ, ఈఎస్ఐ అసోసియేట్ అధ్యక్షులు రాజ్ కుమార్ వాటర్ వర్క్స



అంజయ్య గౌడ్, ఎమ్మెస్ సాజిద్, మరియు మిత్రులు ఉస్మాన అల్లి ఉద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు ఈ సందర్భంగా కేంద్ర సంఘం ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఎస్ ఎం హుస్సేనీ ముజీబ్ ఉద్యోగులని ఉద్దేశించి ప్రసంగించారు భారతదేశ స్వతంత్ర పోరాట వీరులు త్యాగాలను మన్నించుకున్నారు ఈ వేడుకకు హాజరైన ఉద్యోగులకు అధ్యక్షులు శ్రీ విక్రమ్ కుమార్ గారు కృతజ్ఞతలు తెలిపారు

## పార్టీ తరఫున పేద ప్రజలకు సేవా కార్యక్రమాలు చేయడం అభినందనీయం

### టీపీసీసీ ఉపాధ్యక్షుడు, కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్

### మూసాపేటలో ఉచిత వైద్య శిబిరానికి స్పందన



**కూకట్‌పల్లి, నవభూమి ప్రతినిధి, ఆగస్టు 15:** పార్టీ తరఫున పేద ప్రజలకు ఉపయోగపడే సేవా కార్యక్రమాలు చేయడం అభినందనీయమని టీపీసీసీ ఉపాధ్యక్షుడు, కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ అన్నారు. నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎం.డి. సలీం ఆధ్వర్యంలో శుక్రవారం మూసాపేట జనతా నగర్‌లో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరానికి రమేష్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. శిబిరంలో 250 మందికి ఉచిత ఈసీజీ, కంటి, రక్తపోటు, షుగర్ తదితర పరీక్షలు నిర్వహించగా, 67 మందికి ఉచిత కంటి అద్దాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు లక్ష్మయ్య, గొట్టిముక్కల వెంకటేశ్వరరావు, పుష్పరెడ్డి, పొన్నం తరుణ్, బొమ్మక్ అజయ్, సునీల్ యాదవ్, కామినేని వాసు, గోవింద్, శ్రావణ్, రమణ, సోను పాల్గొన్నారు

## జాతీయ జెండాను ఎగురవేసిన మున్సిపల్ కమిషనర్ రాజేష్



**మేడ్చల్ - ఆగస్టు 15:(నవభూమి ప్రతినిధి)** ఘట్కేసర్ పురపాలక సంఘం ఆవరణలో ఈరోజు 79వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా ఈరోజు జాతీయ జెండాను ఆవిష్కరించిన మున్సిపల్ కమిషనర్ రాజేష్ . ఈ కార్యక్రమంలో మాజీ చైర్మన్ ముల్లి పావని జంగయ్య యాదవ్, కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ అధ్యక్షులు మామిళ్ళ ముత్యాల్ యాదవ్, ప్రధాన కార్యదర్శి బర్ల రాధాకృష్ణ ముదిరాజ్ ,మాజీ సర్పంచ్ మేడ బోయిన వెంకటేష్ ముదిరాజ్, మాజీ కౌన్సిలర్ బొక్క సంగీత ప్రభాకర్ రెడ్డి,మాజీ ఎంపీటీసీ శోభా రెడ్డి,డిసిసి కార్యదర్శి ఉల్లి ఆంజనేయులు యాదవ్,రైతు సమన్వయ సమితి మాజీ మండల అధ్యక్షుడు కొంతం అంజిరెడ్డి, మాజీ వార్డు సభ్యులు వెంకటనారాయణ ముదిరాజ్, యూత్ ప్రెసిడెంట్ బొక్క సంజీవరెడ్డి , ఎస్ సెల్ బ్లాక్ ప్రధాన కార్యదర్శి మేకల సునీల్ కుమార్,మైనార్టీ సెల్ నాయకులు ఖయ్యూం భాయ్, సీనియర్ నాయకులు బొక్క సత్తిరెడ్డి, బాబురావు,తదితరులు పాల్గొన్నారు.

## కార్మికుల సమస్యల కోసం కృషి చేస్తా: ఐఎన్టియుసి సెక్రెటరీ సాయి గణేష్

**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి ఆగస్టు 15 :** 79వ స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా ఆయన కార్మికులని ఉద్దేశించి మాట్లాడుతూ స్వతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు కార్మికులకి ఎల్లవేళల అందుబాటులో ఉండి సేవలు అందిస్తానని చెప్పారు

# డ్రగ్స్ కుటుంబ సమైక్యతను, సమాజ శాంతి భద్రతను నాశనం చేస్తాయి

- కూకట్ పల్లి స్టేషన్ హౌస్ ఆఫీసర్ కే.వి సుబ్బారావు
- చట్టపరమైన అవగాహనతో పాటు సామాజిక బాధ్యతను పెంపొందించడమే లక్ష్యం
- స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా డ్రగ్స్ దుర్వినియోగంపై కూకట్‌పల్లి పోలీసుల అవగాహన







**కూకట్‌పల్లి, నవభూమి ప్రతినిధి, ఆగస్టు 15 :** 79వ స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని కూకట్‌పల్లి పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో డ్రగ్స్ దుర్వినియోగం ప్రమాదాలపై ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. సమాజంలో పెరుగుతున్న మత్తుపదార్థాల వాడకాన్ని అరికట్టడం, ముఖ్యంగా యువతను ఈ ప్రమాదం నుంచి దూరంగా ఉంచడం ఈ కార్యక్రమం లక్ష్యంగా పోలీసులు వివరించారు. ఈ సందర్భంగా స్టేషన్ హౌస్ ఆఫీసర్ మాట్లాడుతూ, మత్తుపదార్థాలు వ్యక్తి ఆరోగ్యాన్ని మాత్రమే కాకుండా, కుటుంబ సమైక్యతను, సమాజ శాంతి భద్రతను కూడా ధ్వంసం చేస్తాయని హెచ్చరించారు. డ్రగ్స్ స్వాధీనం చేసుకోవడం లేదా వాడటం నేరమని, ఇందుకు కఠినమైన శిక్షలు, జైలు శిక్షతో పాటు జరిమానాలు విధించే చట్టపరమైన నిబంధనలు అమల్లో ఉన్నాయని వివరించారు. విద్యార్థులు, యువతకు మత్తుపదార్థాలు ఎలా మానసిక, శారీరక ఆరోగ్యాన్ని దెబ్బతీస్తాయో, వాటి వల్ల చదువులో, ఉద్యోగ అవకాశాల్లో, వ్యక్తిగత సంబంధాల్లో కలిగే ప్రతికూల ప్రభావాలను ఉదాహరణలతో వివరించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న తల్లిదండ్రులు, కాలనీ నివాసులు, విద్యార్థులు పోలీసుల ఈ ప్రయత్నాన్ని ప్రశంసించారు. సమాజంలో ఇలాంటి అవగాహన కార్యక్రమాలు నిరంతరం జరగాలని కోరుకున్నారు. కూకట్‌పల్లి పోలీసులు, ఈ కార్యక్రమం ద్వారా ప్రజల్లో చట్టపరమైన అవగాహనతో పాటు సామాజిక బాధ్యతను పెంపొందించడం లక్ష్యమని పేర్కొన్నారు.

# అక్రమంగా క్లినిక్‌లు నడుపుతున్న తల్లీకొడుకుల అరెస్టు

- వారి నుంచి రూ. 6.47 లక్షల నగదు
- లేనోవా ల్యాప్ టాప్,ప్రాపర్టీ నోట్లు- బాండ్ పేపర్లు -సిరంజీలు, గర్భధారణ మందులు, హార్మోన్ ఇంజెక్షన్లు, హెగ్డే హాస్పిటల్ కేషీట్లు, 5స్మాట్ ఫోన్లు,కీ ప్యాడ్ మొబైల్ స్వాధీనం
- వివరాలను వెల్లడించిన మేడ్చల్ డీసీపీ కోటిరెడ్డి, మేడ్చల్ డిఎంహెచ్ ఓ ఉమగౌరీ








**మేడ్చల్ - (నవభూమి బ్యూరో)** అక్రమ సంపాదన అలవాటు పడి,సంతానం లేని దంపతులను టార్గెట్ చేసుకుని,వారికి సరోగసీ పద్ధతిలో పిల్లలను ఇస్తున్న మరో అక్రమ ఇల్లీగల్ సరోగసీ అండ్ ఎగ్ ట్రేడింగ్ సెంటర్ గుట్టురట్టు చేశారు, పేట్ బషీరాబాద్ పోలీసులు మేడ్చల్ ఎస్ ఓ టీ పోలీసులు.కొద్ది రోజుల క్రితం రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం సృష్టించిన సృష్టి ఐవిఎఫ్ ఫర్టిలిటీ సెంటర్ మోసం మరవకముందే,మరో మోసం వెలుగులోకి వచ్చింది.మేడ్చల్ డి.సి.పి తెలిపిన వివరాల ప్రకారం%ఔ%ఆంధ్రప్రదేశ్ చిలుకలూరి పెట్ కు చెందిన లక్ష్మి రెడ్డి ఆమె కుమారుడు నరేంద్ర రెడ్డి సుచిత్ర,పద్మా నగర్ లో నివాసం ఉంటూ అక్రమంగా సరోగసీ అండ్ఎగ్ట్రేడింగ్సెంటర్నిర్వహిస్తున్నారు.వివిధ రాష్ట్రాల నుండి పిల్లలు లేని మహిళల్ని తీసుకువచ్చి లక్ష్మి రెడ్డి తన ఇంట్లో పెట్టుకుని,సరోగసీ ఐవిఎఫ్ పద్ధతి ద్వారా గర్భం దాల్చి,చికిత్స అందిస్తున్నట్లు తెలిపారు.నిందితురాలి



కుమారుడు నరేందర్ రెడ్డిజేఎన్టీయూ లో కెమికల్ ఇంజినీరింగ్ చదివి)తల్లికి తోడుగా ఈ అక్రమ క్లినిక్ నడపడంలో సహాయం చేస్తున్నాడని తెలిపారు పోలీసులు. నిందితురాలు లక్ష్మి రెడ్డి పూర్వంలోనే ఎగ్ డోనర్,సరోగేట్ మదర్ అనుభవం ఉండటంతో మాధపూర్ కు చెందిన హెగ్డే,లక్స్ అనే రెండు ఆసుపత్రి లతో మమేకం అయ్యిఈ అక్రమ క్లినిక్ నడుస్తున్నట్లు వెల్లడించారు.ఈ అక్రమ క్లినిక్ నిర్వహిస్తున్న నిందితులు అయిన తల్లి కొడుకులక్ష్మి రెడ్డి,నరేందర్ రెడ్డి లను అరెస్ట్ చేశామనినిందితుల దగ్గర నుంచి ?6.47 లక్షల నగదు, లెనోవో ల్యాప్‌టాప్, ప్రామిసరీ నోట్లు, బాండ్ పేపర్లు సిరంజీలు, గర్భధారణ మందులు, హార్మోన్ ఇంజెక్షన్లు, హెగ్డే హాస్పిటల్ కే షీట్లు ,5 స్మార్ట్‌ఫోన్లు, 1 కీప్యాడ్ మొబైల్ కూడా స్వాధీనం చేసుకున్నారు.సరోగసీ రెగ్యులేషన్ యాక్ట్, అసిస్టెడ్ రిప్రొడక్టివ్ టెక్నాలజీ యాక్ట్, బిఎన్ఎస్ యాక్ట్ కింద కేసు కేసు నమోదు చేసి వీరికి సహకరించిన వారిని గుర్తించే పనిలో ఉన్నామని పోలీసులు తెలిపారు

# గాంధీభవన్‌లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న ఉప్పల్ కాంగ్రెస్ నేతలు



**ఉప్పల్ -నవభూమి:** 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు గాంధీభవన్లో ఘనంగా జరిగాయి. టీపీసీసీ అధ్యక్షులు మహేష్ గౌడ్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ సీనియర్ నాయకులు జనంపల్లి వెంకటేశ్వర రెడ్డి, గడ్డం రవికుమార్, రామంతపూర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి తవిడబోయిన గిరిబాబు, ఏ. బ్లాక్ అధ్యక్షులు సురివి మురళి గౌడ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ను ప్రత్యేకంగా కలిసి స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.

# కొంపల్లి మున్సిపల్ కార్యాలయం ఎదుట జాతీయ జెండాను ఎగురవేసిన స్పెషల్ ఆఫీసర్ చంద్రమోహన్



**కుత్బుల్లాపూర్- ఆగస్టు 15:(నవభూమి ప్రతినిధి),** కొంపల్లి మున్సిపల్ ఆవరణలో తదుపరి దూలపల్లి వార్డు కార్యాలయంలో కొంపల్లి మునిసిపల్ ప్రత్యేక అధికారి చంద్రమోహన్‌చే జాతీయ పతాక ఆవిష్కరణ నిర్వహించబడినది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఎస్.కృష్ణారెడ్డి , ఎక్స్ చైర్ పర్సన్, ఎక్స్ వైస్ చైర్-పర్సన్, ఎక్స్ కౌన్సిల్ సభ్యులు, ఎక్స్ కో-ఆప్షన్ సభ్యులు, ఇతర పుర ప్రముఖులు, మున్సిపల్ మేనేజర్ శ్రీ శ్రీనివాస్ గౌడ్ డి.ఈ.ఈ తిరుపతి ఇతర మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలలో జాతీయ జెండాను ఆవిష్కరించిన మాజీ ఎమ్మెల్యే నల్లమోతు



**మిర్యాలగూడ నవభూమిఆగస్టు 15:-** బిఆర్ఎస్ కార్యాలయంలో 79 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మిర్యాలగూడ నియోజకవర్గ ఇంచార్జి నల్లమోతు భాస్కర్ రావు జాతీయ జెండాను ఆవిష్కరించారు. మిర్యాలగూడ నియోజకవర్గ, రాష్ట్ర ప్రజలందరికి స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ సమరయోధుల పోరాట బలం, అమరవీరుల త్యాగ ఫలం , స్వేచ్ఛ, స్వాతంత్రం కోసం పోరాడిన ఎందరో మహానుభావులను ఈ సందర్భంగా స్మరించుకుంటూ వారి చిత్రపటాలకు నివాళులు అర్పించి ఆశయసాధన కోసం పాటుపడాలన్నారు. కార్యక్రమములో మాజీ ఎమ్మెల్యే తిప్పన విజయసింహారెడ్డి, నల్లమోతు సిద్ధార్థ, చింతరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, ఎండి.మోహసీన్అలీ, ఎడవెల్లి శ్రీనివాస్రెడ్డి, ధనావత్ చిట్టిబాబునాయక్, బైరం సంపత్, అన్నబిమోజు నాగార్జునచారి, జొన్నలగడ్డ రంగా రెడ్డి, ఎండి.మగ్దుం పాషా , మాజీ కౌన్సిలర్లు, ముఖ్య నాయకులు పాల్గొన్నారు..

# ఎందరో మహానుభావులు త్యాగ ఫలితమే నేటి ప్రజాస్వామ్య దేశం

- పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్
- కుల మతాల కతీతంగా ప్రజలందరూ ప్రేమ భావంతో ఉండాలి
- మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి
- కాలనీలో బస్తీల వారిగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

**అల్వాల్, నవభూమి ప్రతినిధి, ఆగస్టు 15 :** 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు జరుపుకుంటున్న సందర్భంగా మీ అందరికీ శుభాకాంక్షలు.ఎందరో మహానుభావుల పోరాటం ఫలితమే నేటి స్వతంత్ర మని మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్ చెప్పారు . శుక్రవారం అల్వాల్ సర్కిల్ పరిధిలోని బొల్లారంలో స్వాతంత్ర దినోత్సవం కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న మల్కాజ్ గిరి ఎంపీ ఈటల రాజేందర్ మాట్లాడారు

మనం ఈరోజు అనుభవిస్తున్న స్వేచ్ఛ, స్వాతంత్రం ఊరికే వచ్చింది కాదు. వందల సంవత్సరాల కాలం పాటు ఆనాటి బ్రిటిష్ సామ్రాజ్యానికి వ్యతిరేకంగా ప్రాంతాలు భాషలు, సంస్కృతులు వేరైనా, ఒకటే జెండా, ఒకటే నినాదం, **"భారత్ మాతాకీ జై",**

భారతదేశానికి స్వాతంత్రం రావాలనే సంకల్పంతో భగత్ సింగ్,రాజ్ గురు, సుఖ్ దేవ్, ఆజాద్ చంద్రశేఖర్ లాంటి చిన్నపిల్లలు బ్రిటిష్ సామ్రాజ్యానికి వ్యతిరేకంగా పోరాటంచేసి, ఉరికంబాలెక్కి ఈ దేశ విముక్తి కోసం, మన స్వేచ్ఛ కోసం వాళ్ళ అమూల్యమైన ప్రాణాలకు బలి దానం పుణ్యమాని నేడు స్వేచ్ఛ గా ఉన్నామని చెప్పారు .మహాత్మా గాంధీ వారి నాయకత్వంలో ఎక్కడ హింసకు ఆస్కారం లేకుండా స్వాతంత్రం కోసం పోరాటం చేశారు.

ఒకవైపు అహింస, మరోవైపు ఒక చెంప కొడితే ఇంకో చెంపని ఇవ్వకూడదు, మన పటిమ, మన వేడి ఏంటో తెలియాలన్నటువంటి భగత్ సింగ్ లాంటి వాళ్ళు మరోవైపు.

ఇలా కాదని చెప్పి బయటి దేశాలకెళ్ళి సైన్యాన్ని నిర్మాణం చేసి, భారతదేశ విముక్తి కోసం సుభాష్ చంద్రబోస్ మన ప్రాంతాల్లో అల్లూరి సీతారామరా జు లాంటి వాళ్ళు త్యాగాల ఫలితమేనని ఆయన స్పష్టం చేశారు .కార్యక్రమంలో అర్బన్ డిస్ట్రిక్ట్ సెక్రటరీ చింతల మాణిక్యం రెడ్డి , అజయ్ రెడ్డి డివిజన్ ప్రెసిడెంట్, ఉదయ్ ప్రకాష్ ,ఎం శ్రీనివాస్, డి వెంకటేష్, మైపాల్ రెడ్డి, మల్లికార్జున్ గౌడ్, కరుణాశ్రీ ,సుజాత, సూర్య , పిట్ల నగేష్, విజయ్ ,మల్లికార్జున్ యాదవ్, యశ్వంత్

**కుల మతాల కతీతంగా ప్రజలందరూ ప్రేమ భావంతో ఉండాలి**

**మల్కాజ్గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి**

79వ భారత స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా మల్కాజ్‌గిరి ఎమ్మెల్యే శ్రీ మర్రి రాజశేఖర్ రెడ్డి స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ పలు ప్రదేశాలలో జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ ఎందరో త్యాగధనులు, మహానుభావులు చేసిన పోరాట ఫలితంగానే మనకు స్వాతంత్ర్యం లభించింది. యువత సంకల్పం చేస్తే ఏదైనా సాధించవచ్చు. భారతదేశం ఎన్నో రంగాలలో వేగంగా అభివృద్ధి చెందుతోంది. యువతకు విస్తారమైన అవకాశాలు ఉన్నాయి. భారతదేశం అందించిన గొప్ప విద్యాసంస్థలు, అవకాశాలను వినియోగించుకొని, బాధ్యతగల పౌరులుగా సమాజ అభివృద్ధికి తోడ్పాటు అందించాలి. బిన్నత్వంలో ఏకత్వం పాటిస్తూ ప్రేమ, అనురాగాలతో ముందుకు సాగాలి." అని పిలుపునిచ్చారు.సామ్రాజ్యవాద సంకెళ్లు తెంచుకొని స్వేచ్ఛ సాధించిన చారిత్రాత్మకమైన రోజు ఇదని, ఈ సందర్భంగా స్వాతంత్ర్య పోరాటంలో ప్రాణత్యాగం చేసిన మహనీయుల త్యాగాలను స్మరించుకుందాం అని ఎమ్మెల్యే గారు పేర్కొన్నారు. "భారతీయులుగా పుట్టినందుకు గర్వించాలి, మహిళలను గౌరవించాలి, మెరుగైన సమాజాన్ని నిర్మిద్దాం" అని పిలుపునిచ్చారు.

**అల్వాల్ మున్సిపల్ కార్యాలయంలో**

అల్వాల్ మల్కాజ్గిరి ప్రాంతంలో ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి జాతీయ పతాకాన్ని అనేక చోట్ల ఆవిష్కరించారు .అల్వాల్ లయోలా డిగ్రీ కళాశాల, జిహెచ్ఎంసి అల్వాల్ సర్కిల్ కార్యాలయం,మీసేవ కేంద్రం, అల్వాల్ చౌరస్తా ,యునైటెడ్ కాలనీస్ ఆఫ్ స్వర్ణ ఆంధ్ర ఫేస్ 2, యాప్రాల్,

యాప్రాల్ బస్ స్టాప్, నేరేడ్మెట్ చౌరస్తా, డ్రైవర్ అసోసియేషన్, డి-మార్ట్, వినాయక్ నగర్, అల్వాల్ మునిసిపల్ డిప్యూటీ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి, లయోలా కాలేజ్ ప్రిన్సిపల్ డాక్టర్ ఎన్. బి. బాబు,కార్పొరేటర్లు శాంతి శ్రీనివాస్ రెడ్డి, సబితా అనిల్ కిషోర్ గౌడ్, బిఆర్ఎస్ నాయకులు రావుల అంజయ్య, బద్దం పరుశురాం రెడ్డి, జీకే హనుమంతరావు,జేఏసీ వెంకన్న, తోట నరేందర్ రెడ్డి, అమీనుద్దీన్, కరంచంద్, డోలి రమేష్, ఢిల్లీ పరమేష్, లక్ష్మణ్ యాదవ్, చిందం శ్రీనివాస్, మధుసూదన్ రెడ్డి, శివ గౌడ్, సాయి గౌడ్, శరణగిరి, మోసిన్, యాదగిరి గౌడ్, శోభ, వాసు, అరుణ్, లియో, లియోనార్డ్, తదితరులు, స్థానిక ప్రజలు, మహిళలు, యువత, విద్యార్థులు పాల్గొన్నారు.

**టీజేఎస్ ఆధ్వర్యంలో**

టీజేఎస్ పార్టీ ఆధ్వర్యంలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలలో పాల్గొన్న నాయకులు దయాకర్ రవి అఫ్జల్ తదితరులు

**మచ్చ బొల్లారంలో**

సామాజిక సంఘ సేవ టిఆర్ఎస్ సీనియర్ నాయకుడు నర్ల సురేష్ ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ చేసి నాయకులను సత్కరించారు స్కూలు పిల్లల కు చాక్లెట్లు బిస్కెట్స్ పంచారు

**అల్వాల్ ఆయుష్ విభాగం డాక్టర్ శైలజకు ప్రశంసా పత్రం**

అల్వాల్ ప్రాథమిక హాస్పిటల్ ఆయుష్ విభాగానికి చెందిన డాక్టర్ శైలజ కు విశేష సేవలు అందించినందుకు మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంస పత్రం అందుకున్న డాక్టర్ శైలజ

**అల్వాల్ భవాని నగర్‌లో**

79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలలో పాల్గొన్న మాజీ అల్వాల్ రైతు సహకార సంఘం చైర్మన్ తోట దేశమంత రెడ్డి ఓల్డ్ ఆల్వాల్ భవాని నగర్ లో జరిగిన వేడుకలలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు రామ్మోహన్ పెంటా రెడ్డి తిరుమలరెడ్డి రాము సాయి విజయానంద్ దుర్గారావు యాదగిరి మాధవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**మచ్చ బొల్లారం గంగపుత్ర కాలనీలో**

మచ్చ బొల్లారం గంగపుత్ర కాలనీలో జరిగిన కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ డోలి రమేష్ జాతీయ పథకాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో డోలి మహేష్, జావీద్,దేవేందర్, వెంకటేష్ హాఫిజ్ ఉ మేష్, కార్తీక్ కాలనీ వాసులు పాల్గొన్నారు













## 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు. జెండావిష్కరించిన కాలనీ అధ్యక్షుడు తన్నీరు శ్రీనివాస్ కమిటీ సభ్యులు



**కుత్బుల్లాపూర్ - ఆగష్టు 15:(నవభూమి ప్రతినిధి)** నిజాంపేట్ జర్నలిస్ట్ కాలనీ లోని శ్రీ లక్ష్మీ గణపతి దేవస్థానం ఉత్సవ కమిటీ, కాలనీ సభ్యుల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన జెండా ఆవిష్కరణలో, కాలనీ అధ్యక్షుడు తన్నీరు శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి కొలేపాక వెంకట్, కార్యదర్శి ఓర్స్ లింగస్వామి, ముక్క దేవేందర్ గుప్తా, గోవిందరావు, కే వి వి సత్యనారాయణ, కృష్ణారావు, మల్లికార్జున్ ,వెంకట్రావు, రాము యాదవ్ , సతీష్, జితయ్య, వెంకటేష్, పెంటయ్య, అబీబు, శ్రీనివాస్, ముఖ్య సభ్యులతో కలిసి జండా ఆవిష్కరణ చేశారు, కమిటీ సభ్యులు జెండా ఆవిష్కరణలో పాల్గొన్నారు.

## కిడ్డోస్ కింగ్ డమ్ ప్రీస్కూల్‌లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



**అల్వాల్, నవభూమి ప్రతినిధి, ఆగస్టు 15 :** అల్వాల్ పట్టణ పరిధి వెంకటాపురంలోని కిడ్డోస్ కింగ్ డం ప్రీస్కూల్లో శుక్రవారం 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా చిన్నారులు స్వాతంత్ర్య సమరయోధుల వేషధారణలో అలరించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ యాజమాన్యం, టీచర్స్, పిల్లలు పాల్గొన్నారు

## ఉప్పల్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



**ఉప్పల్ -నవభూమి:** స్వతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించు కొని ఉప్పల్‌లోని సర్వే ఆఫ్ ఇండియా వద్ద గల ఇందిరాగాంధీ విగ్రహం వద్ద ఉప్పల్ నియోజక వర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మందుముల పరమేశ్వర్ రెడ్డి, ఉప్పల్ కార్పొరేటర్ మందుముల రజిత పరమేశ్వర్ రెడ్డి జాతీయ జెండావిష్కరణ జరిగింది. ఈకార్య క్రమంలో ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

# ప్రకాష్‌నగర్‌లో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

- జాతీయ జెండాను ఆవిష్కరించిన గొట్టిముక్కల వెంకటేశ్వరరావు
- చేగూరి మహేందర్ ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకలకు నేతలు హాజరు





**కూకట్‌పల్లి, నవభూమి ప్రతినిధి, ఆగస్టు 15:** ప్రకాష్ నగర్‌లో 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు దేశభక్తి ఉత్సాహంతో సాగాయి. చేగురి మహేందర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా సీనియర్ కాంగ్రెస్ నాయకుడు గొట్టిముకుల వెంకటేశ్వరరావు హాజరై జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...స్వాతంత్ర దినోత్సవం అనేది యావత్ భారతదేశ ప్రజల గుండెల్లో దేశభక్తి రగిలించే పండుగ అన్నారు. మన స్వేచ్ఛ కోసం ప్రాణత్యాగం చేసిన మహానీయుల త్యాగాలను స్మరించుకుంటూ, దేశాభివృద్ధిలో ప్రతి ఒక్కరూ తమ వంతు పాత్ర పోషించాలని పిలుపునిచ్చారు. తెల్లదొరల బానిస సంకెళ్ల నుండి విముక్తి పొందిన చారిత్రక రోజును ఘనంగా జరుపుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా వాసవి వెల్నెస్ సెంటర్ మహిళలు భారత్‌మాత వేషధారణలో హాజరై, దేశభక్తి గీతాలతో పలువురుని ఆకట్టుకున్నారు. ఈ వేడుకల్లో వాసవి వెల్నెస్ క్లబ్ సభ్యులతో పాటు, ప్రకాష్ నగర్ బస్తీవాసులు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు మేకల సుదర్శన్, ఎం. సత్యనారాయణ, నరన్ రాజు, బొట్టు బాలరాజ్, చేగురి నరేంద్ర, శ్రీనివాస్ చౌదరి, మేకల రమేష్, మేకల కృష్ణ, నరన్ శ్యామ్, సాయిప్రకాష్, డనియల్ తదితరులు పాల్గొన్నారు.

# బాలానగర్ ఏసీపీ నరేష్ రెడ్డికి అరుదైన గౌరవం

- ఉత్తమ సేవలకు ఇండియన్ పోలీస్ మెడల్
- ఇది నా వ్యక్తిగత విజయమే కాదు, నా బృందం కష్టానికి లభించిన గుర్తింపు
- ఏసిపికి పలువురి సహచరుల నుండి అభినందనలు



**కూకట్‌పల్లి, నవభూమి ప్రతినిధి, ఆగస్టు 15 :** సైబరాబాద్ కమీషనరేట్ పరిధిలోని బాలానగర్ డివిజన్ ఏసీపీ పింగిలి నరేష్ రెడ్డికి జాతీయ స్థాయి గౌరవం దక్కింది. విధుల పట్ల అంకితభావం, శాంతిభద్రతల పరిరక్షణలో విశిష్ట సేవలు అందించినందుకు భారత ప్రభుత్వం ప్రతిష్టాత్మక ఇండియన్ పోలీస్ మెడల్కు ఆయనను ఎంపిక చేసింది. శుక్రవారం గోల్కొండ కోటలో జరిగిన 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ఈ అవార్డును స్వీకరించారు. 1991 బ్యాచ్‌కు చెందిన నరేష్ రెడ్డి, ఖమ్మం జిల్లా కొనిజర్ల పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐగా తన సేవా ప్రస్థానం ప్రారంభించారు. అనంతరం ఖమ్మం, ఉమ్మడి వరంగల్, హైదరాబాద్, రాచకొండ, సైబరాబాద్ కమీషనరేట్ ప్రాంతాల్లో వివిధ హోదాల్లో అత్యుత్తమం గా సేవలందించారు. 2017లో డీఎస్పీగా పదోన్నతి పొంది, 1999లో సేవా పతకం, 2013లో ఉత్తమ సేవా పతకం, 2020లో మహోన్నత సేవా పతకం వంటి పలు పురస్కారాలను అందుకున్నారు. మే 2025లో ఏసీపీగా పదోన్నతిపై బాలానగర్ బాధ్యతలు స్వీకరించిన నాటి నుండి ప్రజలతో మమేకమై శాంతిభద్రత పరిరక్షణలో కీలక పాత్ర పోషిస్తున్నారు. అవార్డు లభించిన సందర్భంగా ఏసీపీ నరేష్ రెడ్డి మాట్లాడుతూ...ఇది నా వ్యక్తిగత విజయమే కాదు, నా బృందం కష్టానికి లభించిన గుర్తింపు అన్నారు. ఈ గౌరవం నాకు మరింత స్ఫూర్తినిచ్చిందన్నారు. ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి, వారి సమస్యలను పరిష్కరించేందుకు నిరంతరం కృషి చేస్తానని పేర్కొన్నారు.నరేష్ రెడ్డి నిబద్ధత, క్రమశిక్షణ, ప్రజలతో అనుబంధం పోలీసు వ్యవస్థలో ఆయనను ఆదర్శప్రాయ అధికారి స్థానంలో నిలబెట్టాయని సహచరులు అభినందించారు. ఏసీపీకి బాలానగర్ డీసీపీ సురేష్ కుమార్, ఏడీసీపీ సత్యనారాయణ, డివిజన్ ఇన్స్పెక్టర్లు, పోలీసు అధికారులు, సిబ్బంది హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.

# మాలలకు జరుగుతున్న అన్యాయంపై అన్ని రాజకీయ పార్టీలు స్పందించాలి

- సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావుకి వినతి పత్రం సమర్పించిన మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు గోపోజు రమేష్ బాబు



**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి ఆగస్టు 15 :** మాల సామాజిక వర్గంతో పాటు గ్రూప్ త్రీ లోని 26 కులాలకు ఉద్యోగాలలో ప్రమోషన్లలో న్యాయం జరిగే విధంగా రిజర్వేషన్ చట్టాన్ని సవరించి రోస్టర్ పాయింట్లు కేటాయించాలని ఉద్యోగాల్లో ప్రమోషన్లలో న్యాయం జరిగేలా చూడాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు కి విజ్ఞప్తి చేయడం జరిగింది గ్రూప్ త్రీ లోని 26 కులాలకు రెండు శాతం రిజర్వేషన్ పెంచాలని రెండు రోస్టర్ పాయింట్లు కేటాయించాలని మాలలకు జరుగుతున్న అన్యాయంపై ప్రభుత్వాన్ని ఒప్పించి మాల సామాజిక వర్గానికి న్యాయం జరిగేలా చూడాలని కోరడం జరిగింది ఎస్సీ వర్గీకరణ చేయాలని ఒక కులానికి అన్యాయం జరుగుతుందని చెప్పిన రాజకీయ పార్టీలు ఇప్పుడు ఎస్సీ వర్గీకరణ చేయడం వలన 26 కులాలకు జరుగుతున్న అన్యాయంపై కూడా మాట్లాడాలని అన్ని కులాలకు ఎస్సీ ఎస్టీ బిసి మైనారిటీ ఈడబ్ల్యూఎస్ కులాలకు రోస్టర్ పాయింట్ 20 లోపు రోస్టర్ పాయింట్లు కేటాయించారని కానీ మాల సామాజిక వర్గానికి మాత్రమే 22 కేటాయించారు అది కూడా మహిళలకు సంబంధించింది అందువలన మాలలతో పాటు 26 కులాలకు ఉద్యోగాలు రావట్లేదని అలాగే ఉద్యోగస్తులకు ప్రమోషన్ రావట్లేదని కావున 20 లోపు రెండు రోస్టర్ పాయింట్లు కేటాయించాలని ఉద్యోగ అవకాశాలు ఉద్యోగులకు ప్రమోషన్లు వచ్చే విధంగా కృషి చేయాలని సిపిఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు కి విజ్ఞప్తి చేయడం జరిగింది.

## కంటోన్మెంట్ రెండో వార్డులో స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో బోయిన్పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ టిఎన్ శ్రీనివాస్






**కంటోన్మెంట్ ,నవభూమి ప్రతినిధి, ఆగస్టు 15:** కంటోన్మెంట్ నియోజకవర్గం లోని పలు చోట్ల స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు హాజరైన సందర్భంగా బోవెన్పల్లిలో ఎమ్మెల్యే సీహెచ్ మల్లారెడ్డి ఆధ్వర్యంలో జెండాలు ఎగురవేశారు రెండో వార్డ్ లోని అర్జున్ నగర్ సీబీన్ నగర్ నాగమ్మ దేవాలయం రామాలయం ఎదురుగా అంబేద్కర్ నగర్ 150 డివిజన్తో పాటు మాజీ చైర్మన్ టీఎన్ శ్రీనివాసులు తెరాస పార్టీ అధ్యక్షుడు కుమార్ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్ నారాయణ ముదిరాజ్ దేవరాజ్ శ్యాంరెడ్డి కుమార్ గౌడ్ నర్సింహ ఫర్దీన్ ప్రవీణ్ పొన్నాల బాబు స్వామి కృష్ణ మూర్తి శ్యాం నాగేష్ సీబీన్ నగర్ మల్లేష్ నవీన్ జగన్ అమర్ ఇతరులతో కలిసి పాల్గొన్నారు

## నాటి త్యాగాల ఫలితమే నేటి స్వతంత్ర్య భారతం

### కంటోన్మెంట్ సివిల్ నామినేటెడ్ సభ్యురాలు భానుక నర్మదా మల్లికార్జున్






**కంటోన్మెంట్, నవభూమి ప్రతినిధి, ఆగస్టు 15 :** స్వాతంత్ర సమరయోధుల త్యాగ ఫలితమే నేటి స్వతంత్ర భారత మని కంటోన్మెంట్ బోర్డ్ సివిల్ నామినేటెడ్ సభ్యురాలు నర్మదా మల్లికార్జున్ చెప్పారు. శుక్రవారం 79 వ స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా కంటోన్మెంట్ లో జరిగిన పలు ప్రాంతాల్లో స్థానిక కాలనీవాసులు నాయకులతో కలిసి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు

# పాత నేరస్తులపై ప్రత్యేక నిఘా

- బాలానగర్ ఏసీపీ నరేష్ రెడ్డి హెచ్చరిక
- ఎంఎస్ఎంఈ ఆడిటోరియంలో జరిగిన సమీక్షా సమావేశంలో హాజరైన 34 మంది పాత నేరస్తులు



**కూకట్పల్లి, నవభూమి ప్రతినిధి, ఆగస్టు :** బాలానగర్ పరిధిలో నేరాలను అరికట్టేందుకు సైబరాబాద్ పోలీస్ కమిషనర్ అవినాష్ మొహంతి ఆదేశాల మేరకు బాలానగర్ డివిజన్ ఏసీపీ పి. నరేష్ రెడ్డి కఠిన చర్యలకు ఉపక్రమించారు. ఇందులో భాగంగా బాలానగర్, సనత్ నగర్ పోలీస్ స్టేషన్ల పరిధిలోని పాత నేరస్తులకు ఆయన తీవ్ర హెచ్చరికలు జారీ చేశారు. నేరాలు మానుకొని, చట్టానికి లోబడి జీవించాలని ఆయన స్పష్టం చేశారు. శుక్రవారం



ఎంఎస్ఎంఈ ఆడిటోరియంలో ఏర్పాటు చేసిన సమీక్షా సమావేశంలో 34 మంది పాత నేరస్తులను ఏసీపీ నరేష్ రెడ్డి హెచ్చరించారు. భవిష్యత్తులో చిన్న నేరం చేసినా కఠిన చర్యలు తప్పవని ఆయన అన్నారు. ఇతరులతో సంబంధాలు పెట్టుకోవద్దని, సరైన జీవనం సాగించాలని సూచించారు. పోలీసులు ఎప్పుడు తనిఖీ చేసినా పూర్తి సహకారం అందించాలని ఆదేశించారు. వేలిముద్రల నమోదు ఈ సమావేశానికి హాజరైన పాత నేరస్తులందరి వివరాలను, వేలిముద్రలను నమోదు చేయాలని ఏసీపీ నరేష్ రెడ్డి అధికారులను ఆదేశించారు. దీని ద్వారా వారి కదలికలపై నిఘా ఉంచవచ్చని, నేరాలను ముందుగానే నివారించవచ్చని తెలిపారు. ప్రజల భద్రతను కాపాడటానికి, నేర నివారణకు పోలీసు శాఖ చేపట్టిన ప్రయత్నాలలో ఇది ఒక భాగమని ఆయన పేర్కొన్నారు. ఈ సమావేశంలో బాలానగర్ డీఐ సక్రాం, సనత్ నగర్ డీఎస్ఐ నాగరాజుతో పాటు ఇతర పోలీసు సిబ్బంది పాల్గొన్నారు

# బాలానగర్ పోలీస్‌స్టేషన్‌లో వైభవంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

- జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన సీఐ నర్సింహా రాజు



**కూకట్పల్లి, నవభూమి ప్రతినిధి, ఆగస్టు 15:** బాలానగర్ పోలీస్‌స్టేషన్‌లో 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. సీఐ నర్సింహా రాజు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణత్యాగం చేసిన సమరయోధు లకు, త్యాగమూర్తులకు నివాళు లర్పించారు. మన స్వేచ్ఛ కోసం ఎంతోమంది మహానుభావులు ప్రాణాలు అర్పించారని తెలిపారు. వారి త్యాగఫలమే నేడు మనం ఈ సంబరాలు జరుపుకోవడానికి కారణమని అన్నారు. ప్రపంచంలోనే అన్ని రంగాల్లో భారతదేశం ఉన్నత స్థాయిలో నిలిచేలా



మనమందరం కృషి చేయాలన్నారు. ప్రతి పోలీస్ అధికారి దేశాన్ని, చట్టాన్ని, సంప్రదాయాలను గౌరవిస్తూ ప్రజలతో స్నేహపూర్వకంగా మెలగాలని కోరారు. అంతేకాక, దేశ ద్రోహులు, అరాచక శక్తులు, చట్టవ్యతిరేక చర్యలకు పాల్పడే వారికి పోలీసులు సింహస్వప్నంలా ఉండాలని ఆయన స్పష్టం చేశారు. ప్రజలంతా కలిసిమెలిసి స్నేహభావంతో ఉండాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో డిఐ సక్రమ్, ఎస్ఐలు సరితా రెడ్డి, హాజీ మియా, వినోద్ కుమార్, ఏఎస్ఐ హనుమయ్యతో పాటు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# 19 నుంచి కేరళలో సీనియర్ జర్నలిస్టుల జాతీయ సమావేశాలు

**హైదరాబాద్, నవభూమి ప్రతినిధి ఆగస్టు 15:** సీనియర్ జర్నలిస్టుల ఫోరం ఆధ్వర్యంలో ఈనెల 19వ తేదీ నుంచి మూడు రోజుల పాటు కేరళలోని త్రివేంద్రంలో సీనియర్ జర్నలిస్టుల జాతీయ సమావేశాలు జరుగుతాయని ఇండియన్ ఫెడరేషన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్(ఐఎఫ్‌డబ్ల్యూజే) కార్యదర్శి పులిపలుపుల ఆనందం, తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర అధ్యక్షుడు,ఐఎఫ్ డబ్ల్యూజే వర్కింగ్ కమిటీ సభ్యులు మామిడి సోమయ్య, రాష్ట్ర ఉపాధ్యక్షుడు బండి విజయ్ కుమార్ తెలిపారు. ఈనెల 19న త్రివేంద్రం ప్రెస్ క్లబ్ లో ప్రారంభమయ్యే ఈ సమావేశాలు 21వ తేదీ సాయంత్రం ముగుస్తాయని,ఈ సమావేశాలను కేరళ రాష్ట్ర ముఖ్యమంత్రి పినరయి విజయన్ ప్రారంభిస్తారని వారు తెలిపారు. ఈ సమావేశాల్లో భాగంగా 19వ తేదీన త్రివేంద్రం ప్రెస్ క్లబ్ లో వివిధ రంగాలకు చెందిన ప్రముఖుల సంఘీభావ సమావేశం, అంతర్జాతీయ ఫోటో ప్రదర్శన,20, 21తేదీలలో ప్రతినిధుల సమావేశం జరుగుతుందని పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా 21 రాష్ట్రాలకు చెందిన 250 మంది సీనియర్ జర్నలిస్టులు ప్రతినిధులుగా సమావేశాలకు హాజరవుతారని, తెలంగాణ రాష్ట్రం నుంచి తమతో పాటు తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ తరపున 20 మంది సీనియర్ జర్నలిస్టులు ప్రతినిధులుగా పాల్గొంటారని వారు తెలిపారు. అదేవిధంగా తెలంగాణ వెటరన్ జర్నలిస్ట్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి



కె.లక్ష్మణ్ రావు, కోశాధికారి పి.శ్రీనివాస్ రెడ్డి, సభ్యులు సీనియర్ జర్నలిస్టులు ఉడయవర్లు, నందిరాజు రాధాకృష్ణ తదితరులు ఈ సమావేశాల్లో ప్రతినిధులుగా పాల్గొంటారని వివరించారు. ప్రత్యేక అతిథులుగా ఆ రాష్ట్రానికి చెందిన పలువురు మంత్రులు, ఆ రాష్ట్ర మీడియా అకాడమి ఛైర్మన్, ఎంపీలు, ప్రతిపక్ష నేతలు హాజరవుతారని అన్నారు. రెండు రోజుల ప్రతినిధుల సమావేశాల్లో జర్నలిస్టుల జాతీయ పెన్షన్ పథకం, ఆరోగ్య సంరక్షణ, భీమా రక్షణ,జాతీయ మీడియా కమీషన్ ఏర్పాటు, రైల్వే రాయితీ పాసుల పునరుద్ధరణ తదితర అంశాలపై చర్చించి పలు తీర్మాణాలతో కూడిన జాతీయ కార్యాచరణను రూపొందిస్తారని అన్నారు. ఈ సందర్భంగా జాతీయ స్థాయిలో సీనియర్ జర్నలిస్టుల సంఘాన్ని ఏర్పాటు చేసి, అన్ని రాష్ట్రాల భాగస్వామ్యంతో జాతీయ కమిటీని ఎన్నుకోవడం జరుగుతుందని తెలిపారు.

# కంటోన్మెంట్‌లో ఘనంగా 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

## బోర్డు కార్యాలయంలో జాతీయ జెండా ఆవిష్కరించిన సీఈఓ మధుకర్ నాయక్





**కంటోన్మెంట్, నవభూమి ప్రతినిధి, ఆగస్టు 15:** కంటోన్మెంట్ బోర్డు కార్యాలయంలో 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. బోర్డు కార్యాలయం పైన ఏర్పాటుచేసిన జాతీయ జెండాను కంటోన్మెంట్ సిబ్బంది సమక్షంలో ఎగ్జిక్యూటివ్ అధికారి మధుకర్ నాయక్ ఆవిష్కరించారు కార్యక్రమంలో సిబ్బంది పెద్ద సంఖ్యలో హాజరైనారు

# గౌతమ్ నగర్ డివిజన్‌లో జరిగిన స్వాతంత్ర దినోత్సవ వేడుకలు



**మల్కాజిగిరి - నవభూమి ప్రతినిధి :** గౌతమ్ నగర్ డివిజన్ పరిధిలోని పలు కాలనీలలో శుక్రవారం జరిగిన స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో గౌతమ్ నగర్ డివిజన్ కార్పొరేటర్ మేకల సునీత రాము యాదవ్ ముఖ్య అతిథిగా పాల్గొని జాతీయ జెండాలను ఆవిష్కరించారు. గౌతమ్ నగర్, యాదవ నగర్, వాణి నగర్, భవాని నగర్, ఇందిరా నెహ్రూ నగర్, రామాంజనేయ నగర్ మిర్జాల్ గూడ, రాజా నగర్, మల్లికార్జున నగర్, గోపాల్ నగర్ తదితర ప్రాంతాలలో ఏర్పాటుచేసిన జండా కార్యక్రమంలో కార్పొరేటర్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు

# కెపిహెచ్బీ కాలనీలో ఘనంగా జెండా వందనం

**కూకట్ పల్లి, నవభూమి ప్రతినిధి, ఆగస్టు 15:** 79వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని కెపిహెచ్బి కాలనీలోని ఎమ్ఐజి బస్ స్టాప్ వద్ద జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా జరిగింది. స్థానిక నాయకులు, నివాసితులు, సంఘ ప్రతినిధులు పాల్గొని దేశభక్తి గీతాలతో వేడుకలను ఉత్సాహంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యక్రమంలో పాల్గొన్న వారు మాట్లాడుతూ, ఎంతోమంది మహనీయుల త్యాగం ఫలితంగానే భారతదేశం స్వాతంత్ర్యం సాధించిందని పేర్కొన్నారు. స్వాతంత్ర్య సమరయోధుల జీవితాలు ప్రతి పౌరుడికి స్ఫూర్తిదాయకమని, వారి ఆదర్శాలను అనుసరిస్తూ దేశ భవిష్యత్తు కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గాలి రెడ్డి, నాగిరెడ్డి, సుబ్బారెడ్డి, జి.ఎల్. రెడ్డి, ఆర్.వి., బ్యాంకు సుబ్బారెడ్డి, ఆదిరెడ్డి, గంగాధర్ రెడ్డి, సంజయ్, తిరుపతి, వి. రామిరెడ్డి, మూర్తి, మురళి, శ్రీనివాస్, చిప్స్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# నాటి యోధుల త్యాగ ఫలమే నేటి స్వేచ్ఛ

■ టీపీసీసీ ఉపాధ్యక్షుడు, కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్





**కూకట్‌పల్లి, నవభూమి ప్రతినిధి, ఆగస్టు 15:** నాటి స్వాతంత్ర్య సమర యోధుల త్యాగఫలితంగానే నేడు మనం స్వేచ్ఛావాయువులు పీలుస్తున్నామని టీపీసీసీ ఉపాధ్యక్షుడు, కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ అన్నారు. 79వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా నియోజకవర్గంలోని అన్ని డివిజన్లలో స్థానిక నాయకులతో కలిసి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి ప్రజలకు, పార్టీ నాయకులు%-%కార్యకర్తలకు స్వాతంత్ర్య దినోత్సవ శు భాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, నాటి నాయకుల సేవా నిరతిని గుర్తుంచుకుని దేశ అభివృద్ధి కోసం వారి బాటలో నడవాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కాంగ్రెస్ సీనియర్ నాయకులు, మార్కెటింగ్ కమిటీ సభ్యులు, ఆలయ కమిటీ సభ్యులు, బ్లాక్ అధ్యక్షులు, మహిళా అధ్యక్షురాళ్లు, డివిజన్ అధ్యక్షులు, యూత్ కాంగ్రెస్, ఎన్ఎస్‌యూఐ, మైనారిటీ, ఎస్సీ సెల్, బీసీ సెల్ నాయకులు, కార్యకర్తలు, కాంగ్రెస్ అభిమానులు భారీగా పాల్గొన్నారు.

# రామకృష్ణ వెల్ఫేర్ స్టేషన్‌లో ఘనంగా జెండావందనం

**కూకట్‌పల్లి, నవభూమి ప్రతినిధి, ఆగస్టు 15:** రామకృష్ణ వెల్ఫేర్ స్టేషన్ ఆధ్వర్యంలో స్వాతంత్ర్య దినోత్సవ జెండావందన కార్యక్రమం ఘనంగా జరిగింది. స్టేషన్ అధ్యక్షులు జె. పురందర్ రెడ్డి, కార్యదర్శి ఆర్. రామచంద్రరావు సమక్షంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు జె. పురందర్ రెడ్డి మాట్లాడుతూ, మనకు స్వాతంత్ర్యం అందించిన మహానుభావుల త్యాగం వలన నేడు భారత ప్రజలు సుఖసంతోషాలతో జీవిస్తున్నాం. స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొన్న మేధావులు, పెద్దలకు శిరస్సు వంచి వందనాలు అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు చంగల్ రెడ్డి, జి. ప్రసాద్, తాండవ కృష్ణ, వెంకటేశ్వరరావు, శ్రీనివాస్ రెడ్డి, లక్ష్మీనారాయణ, కిషోర్, మూర్తి, పురుషోత్తం, జి. రాఘవేందర్, బాబ్జి, సూర్యనారాయణ, శ్రీధర్, గణేష్, యూత్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న అందరినీ అధ్యక్షులు, కార్యదర్శి అభినందించారు.



# యాంకర్,జర్నలిస్టు రామారావుకు అవార్డ్ ప్రధానం

**హైదరాబాద్ - నవభూమి ప్రతినిధి :** సుమారు దశాబ్ద కాలంగా భారతదేశంలో విభిన్న వర్గాల ప్రజల మధ్య కొంతమంది మత ఛాంద్రసవాదులు విద్వేషం రేపుచున్నారని శ్యామల ఫౌండేషన్ అండ్ చారిటబుల్ ట్రస్ట్ ఐదవ వార్షికోత్సవ సందర్భంగా నిర్వహించిన సభలో పలువురు వక్తలు తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. శుక్రవారం నాడు

సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో శ్యామల ఫౌండేషన్ అండ్ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు శ్యామల ఇశ్రాయేలు ఆత్రం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ సభకు క్రిస్టియన్ హిందూ ముస్లిం మతాలకు చెందిన పలువురు ప్రముఖులు పాల్గొని ప్రసంగించారు. దేశంలో సహోదర భావం కలిగి ఉండవలసిన అవసరం ఎంతైనా ఉందని అలాగే ఆస్తులు సంపాదన కంటే వ్యక్తిత్వ సంపాదన 100 రెట్లు ఆ వ్యక్తిని ప్రతిబింబిస్తుందని గీతా సారాం తత్వవేత్త , బ్రహ్మకుమారి రిక్రియేషన్ సెంటర్ నాయకులు అయినాల త్రినాథ్ అన్నారు. ఐసిసి అధ్యక్షులు శ్యామల జోసెఫ్ మాట్లాడుతూ దేశ స్వతంత్రం వచ్చి 79 ఏళ్ళు పూర్తి చేసుకున్నప్పటికీ స్వతంత్ర ఫలాలు అట్టడుగు ప్రజలకు అందలేదని అన్నారు. తెలంగాణ రాష్ట్ర బార్ కౌన్సిల్ మాజీ అధ్యక్షులు అడ్వకేట్ శ్రీనివాసచారి మాట్లాడుతూ కష్టపడి పని చేసేవారు ఉన్నత శిఖరాలకు ఎదుగుతారని పేదరికం వెక్కిరించిన కష్టించే గుణం ఉన్న వ్యక్తులకు ఐశ్వర్యం వరిస్తుందని ఆయన వ్యాఖ్యానించారు అనంతరం ప్రముఖ క్రైస్తవ నాయకులు, దైవ సేవకులు రెవరెండ్ సమూయేల్ దేవరాజ్ మాట్లాడుతూ.. క్రైస్తవ మిషనరీలు ఈ దేశానికి విద్యా వైద్యం తో పాటు అన్ని రంగాల్లో అభివృద్ధిపరిచిందని చెప్పారు. అనంతరం మాట్లాడిన శ్యామల ఫౌండేషన్ మరియు ట్రస్ట్ నిర్వాహ వ్యవస్థాపకులు శ్రీమతి శ్యామల ఇజ్రాయిల్ మాట్లాడుతూ.. పేదలను ఆదుకోవడంలో తమ ట్రస్టు ఎప్పటికీ ముందు వరుసలో ఉంటుందని ఈ విధంగా మూడు వేలకు పైగా రెడ్ లైట్ లోని ప్రాస్టిట్యూట్ వృత్తిని చేపట్టిన మహిళలను కౌన్సిలింగ్ నిర్వహించి సన్మార్గంలో పెట్టడం జరిగిందని ఆమె చెప్పారు ఈ కార్యక్రమంలో వివిధ రంగాల్లో సేవలు అందించిన 25 మందికి అవార్డును అందజేసి సన్మానించారు అవార్డును అందుకున్న వారిలో ప్రముఖ కవి కేంద్ర సాహిత్య అకాడమీ పురస్కార గ్రహీత మార్గరెట్, సీనియర్ జర్నలిస్టు, యాంకర్, యాక్టర్ బి రామారావు, సామ్యూల్ జేమ్స్, జకారియా తోపాటు పలువురికి ఈ సందర్భంగా అవార్డులో ప్రధానం చేశారు ఈ కార్యక్రమానికి ట్రస్టీలు డాక్టర్ జి సోలోమన్ రాజు , అనిత తదితరులు అధ్యక్షత వహించారు అనంతరం అనాథ బాలబాలికలతో పాటు పేద మహిళలకు బట్టల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు.



# కుత్బుల్లాపూర్‌లో ఘనంగా 79వ స్వాతంత్రదినోత్స వేడుకలు

**కుత్బుల్లాపూర్- ఆగష్టు 15:(నవభూమి ప్రతినిధి):** కుత్బుల్లాపూర్ మున్సిపల్ ఆఫీస్ గాజులరామారం సర్కిల్ ఆఫీస్ ముందు డిప్యూటీ కమిషనర్లు నర్సింహ ,మల్లా రెడ్డి గారితో కలిసి జెండా ఆవిష్కరణలో పాల్గొన్న బిజెపి నాయకులు, గాజులరామారం కార్పొరేటర్ రావుల శేషగిరి పాల్గొన్నారు . అనంతరం సౌతంత్రదినోత్స సందర్భంగా శానిటేషన్ సిబ్బంది ని సన్మానం చేసి, మెమొంటో అందజేశారు.చింతల్ లోఎ మ్మెల్యే కార్యాలయంలో ఘనంగా పంద్రాగస్టు వేడుకల స్వాతంత్ర దినోత్సవ వేడుకలకు మాజీ కార్పొరేటర్ కెఎం. గౌరీష్ హాజరై జాతీయ పతకాన్ని ఎగురవేశారు. ఈ సందర్భంగా స్వాతంత్ర సమరయోధుల త్యాగాలను గుర్తుచేసుకున్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యాలయ సిబ్బంది తదితరులుపాల్గొన్నారు.గాజులరామరంమెట్కాన్ గూడ కోలన్ ఎస్టేట్ జనరల్ సెక్రెటరీ వాసు మహేష్ రెడ్డి ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణలో బిజెపి నాయకులు గాజులరామారం కార్పొరేటర్ రావుల శేషగిరి తిరుమల హిల్స్ లో జెండా ఆవిష్కరించిన నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి79 వస్వాతంత్ర్యం దినోత్సవం సందర్భంగా తెలంగాణ రాష్ట్ర మహిళాకాంగ్రెస్ఉపాధ్యక్షురాలు గంగుల అంజలి యాదవ్ ఆధ్వర్యంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గం మహాదేవపురం లోని కార్యలయం నందు మరియు తిరుమల హిల్స్ పరిధిలో ఏర్పాటు చేసిన జెండా వందన కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొని జెండాను ఆవిష్కరించిన లికుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి అనంతరం హన్మంతన్న మాట్లాడుతూ స్వాతంత్ర్యం తరువాత, భారతదేశం ఆర్థిక, సాంకేతిక సామాజిక రంగాలలో ఎంతో అభివృద్ధి సాధించింది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు సిద్దనోల్ల సంజీవ రెడ్డి, డివిజన్ అధ్యక్షులు ఎండి లాయక్, కుత్బుల్లాపూర్ మైనారిటీ చైర్మన్ సుల్తాన్ మీర్జా, మేక రాజు, పిన్నింటి సంబాశివ రావు, శ్రీనివాస్, ఆల్వాల్ రెడ్డి, నరేష్, పసల కృష్ణ మరియు తదితరులు పాల్గొన్నారు. 79వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా పలు కాలనీలో మెట్ గానిగూడా, పెద్దమ్మ నగర్,హెచ్ఐఎల్ కాలనీ, మారుతి నగర్, మల్లికార్జున్ నగర్, రోడామేస్త్రి నగర్ బి కాలనీ లో సౌతంత్రదినోత్సవం వేడుకలో సీనియర్ లీడర్ ఫ్యాక్స్ డైరెక్టర్ శ్రీనివాస్ యాదవ్ పలు కాలనీల ప్రెసిడెంట్లు పెద్దలు సంఘ సభ్యులు పాల్గొనడం జరిగింది.79 వ స్వాతంత్ర దినోత్సవంసందర్భంగా,కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని పలు కాలనీలలో,బస్తీలలో, పారిశ్రామిక వాడలలో, కృష్ణవేణి టాలెంట్ స్కూల్లో, వారి యొక్క ఆహ్వానం మేరకు ముఖ్యఅతిథిగా విచ్చేసి జాతీయ జెండాను ఆవిష్కరించిన రంగారెడ్డి జిల్లా మాజీ డిసిసి అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు, పెద్దలు, శ్రీ కె.యం. ప్రతాప్ఈ సందర్భంగా ప్రతాప్ కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ప్రజలకు స్వతంత్ర దినోత్సవ శుభాకాంక్షలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలోపలుకాలనీలా,బస్తీల సంక్షేమ సంఘం నాయకులు, కంపెనీల యూనియన్ నాయకులు, కార్మికులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.79 వ స్వతంత్ర దినోత్సవ వేడుకలలో పాల్గొన్న మాజీ టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ నాయకులు సొంటి రెడ్డి పున్నారెడ్డి కుత్బుల్లాపూర్ నియోజక వర్గం 125 డివిజన్ గాజులరామారంలో గల వివిధ కాలనీలలో ఈరోజు 79 వ స్వతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా ఫ్లాగ్ పోస్టింగ్ కార్యక్రమంలో పాల్గొని స్వతంత్ర ఉద్యమంలో పాల్గొన్నఅమరవీరులను స్మరిస్తూ వారి యొక్క త్యాగాలను గుర్తు చేసుకోవడం జరిగినది. అదేవిధంగా మనందరం దేశ అభివృద్ధిలోపాలుపంచుకోవాలనీగా కోరారు.స్వాతంత్ర దినోత్సవ%శీ% సందర్భంగా పలు బస్తీలలో జెండా ఆవిష్కరించిన కార్పొరేటర్ కొలుకుల జగన్ 79స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని జగద్గిరిగుట్ట డివిజన్ కార్పొరేటర్ కొలుకుల జగన్ డివిజన్ పరిధిలోని పలు బస్తీలలో జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్రం కోసం ప్రాణాలను అర్పించిన మహానేతల త్యాగాలను గుర్తు చేశారు. నేటి యువత మహనీయుల త్యాగాలను వృధకానీయకుండా దేశ భవిష్యత్తు కోసం కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో. వివిధ బస్తి ల అధ్యక్షులు కార్యదర్శులు. వార్డు మెంబర్లు. మరియు నాయకులు అభిమానులు పాల్గొనడం జరిగింది 79వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొనికుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని బీరప్ప నగర్, ఆయోధ్యా నగర్, రాఘవేంద్ర కాలనీ, జీఆర్ మయూరా అపార్ట్మెంట్ గాయత్రి నగర్ ఫస్ట్ ఎవెన్యూ కాలనీ, వెంకన్న హిల్స్, శ్రీరామ్ నగర్ కాలనీ గాయత్రి నగర్, కుత్బుల్లాపూర్ గ్రామం, జీడిమెట్ల గ్రామం, వేణుగోపాల స్వామి హై స్కూల్ ప్రశాంత్ నగర్,శ్రీని ఎంక్లేవ్, శ్రీనివాస్ నగర్,స్కోలా కిడ్స్ ది డిజిటల్ ప్రీ స్కూల్,భగత్ సింగ్ నగర్, ఎం.ఎన్. రెడ్డి నగర్, నియో స్కాలర్స్ ప్రీ స్కూల్ గోదావరి హోమ్స్,ఎం.ఎన్ రెడ్డి నగర్హనుమాన్ టెంపుల్ జాతీయ పతాకాలను ఆవిష్కరించిన బిజెపి మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి చెరుకుపల్లి భరత్ సింహా రెడ్డి.రావి నారాయణరెడ్డి నగర్. అసోసియేషన్ కార్యాలయము నందు.79 వ స్వాతంత్ర దినోత్సవ జెండా పతాకావిష్కరించిన. కాలనీ అధ్యక్షులు సాతాల గోపాల్ జెండా ఎగురవేశారు.132 డివిజన్ పేట్-బశీరాబాద్ సయ్యద్ నగర్‌లో జాతీయ జెండా ఆవిష్కరణ మిర్ కోసర్ అలీ ఖాన్, మిర్ అఫ్రోజ్ అలీ ఖాన్, గుమ్మడి మధుసూదన్ రాజు, నవీన్ ఆకుల, ఎమ్.డి యాసిన్ పాషా, ఎమ్.డి సలీం, అష్రఫ్ అలీ జమీల్ అహ్మద్ ఆధ్వర్యంలో సూరారం కాలనీలోజాతీయజెండాఆవిష్కరించిన మన్నే రాజుసుభాష్‌నగర్ డివిజన్ సూరారం జై దుర్గా భవాని కాలనీలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. కాలనీ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి మేడ్చల్ జిల్లా ఫిషరీస్ కార్పొరేషన్ చైర్మన్ మన్నే రాజు ముఖ్య అతిథిగా హాజరై జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఆయనతో పాటు సీనియర్ నాయకులు గుబ్బల లక్ష్మీనారాయణ పాల్గొని, స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను గుర్తుచేశారు.ఈ వేడుకలో సీనియర్ నాయకులు కాలనీ అసోసియేషన్ సభ్యులు యాదగిరి , శ్రీనివాస్ దొరబాబు , మహేష్ , తోఫాన్ శివ , ప్రభాకర్ మహేష్ , రఘు , సత్యనారాయణ , జ్ఞానేశ్వర్ వినోద్ , రవితదితరులుపాల్గొన్నారు.నిర్వహించబడింది.జై హింద్ భాగ్యరథి డిగ్రీ కళాశాలలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగాభాగ్యరథి విద్యాసంస్థల ప్రాంగణంలో స్వాతంత్ర్య దినోత్సవం ఉత్సాహంగా జరిగింది. ప్రధాన అతిథిగా ఆకుల సతీష్ సామాజిక కార్యకర్త నేవలి వెంకట్ రెడ్డి చైర్మన్, భాగ్యరథి ఇన్‌స్టిట్యూషన్స్, అకడమిక్ డైరెక్టర్ నల్ల జై శంకర్ గౌడ్, ప్రిన్సిపాల్ భాగ్యరథి డిగ్రీ కాలేజీ నవీన్ రాజ్ కారింగుల పతాకావిష్కరణ చేశారు. కళాశాల అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు ఈ వేడుకలోపాల్గొన్నారు.

ఆకుల సతీష్ శభక్తి అనేది కేవలం ఒక రోజుకే పరిమితం కాదు,అదిప్రతిరోజూ మనలో ఉండాలి. చదువుతో పాటు క్రమశిక్షణ, విలువలు పెంపొందించు కోవాలి" అని విద్యార్థులను ప్రోత్సహించారు.నెవలి వెంకట్ రెడ్డి సాంకేతికతతో పాటు సాంస్కృతిక విలువలు కూడా సమానంగా పెంపొందించుకోండి. ఈ రెండూ కలిసే మీ భవిష్యత్తు బలపడుతుందన్నారు

**నల్ల జై శంకర్ గౌడ్:** జీవితంలో లక్ష్యం పెట్టుకొని కృషి చేస్తే ఎలాంటి అడ్డంకులైనా అధిగమించవచ్చు. కాలేజీ ఇచ్చే అవకాశాలను పూర్తిగా వినియోగించుకోండి అని సూచించారు.ప్రిన్సిపాల్ నవీన్ రాజ్ కరింగుల: కళాశాల అంతర్గత సాంస్కృతిక, విద్యా, క్రమశిక్షణ, సాహిత్య కమిటీల ప్రతినిధులను ప్రకటించి,మీరు ఎన్నుకోబడిన ప్రతినిధులు కాబట్టి కళాశాల సాఫీగా నడవడానికి, మంచి కార్యక్రమాలు జరుగడానికి బాధ్యతగా వ్యవహరించండిఅనిఉత్సాహపరిచారు.ఈ వేడుకలో దేశభక్తి గీతాలు, ప్రసంగాలు, సాంస్కృతిక కార్యక్రమాలు విద్యార్థులను ఉత్సాహపరిచాయి. రాబోయే 2025-26 విద్యా సంవత్సరానికి విద్యార్థులు శక్తివంతంగా, సృజనాత్మకంగా ముందుకు సాగాలని అతిథులు ఆకాంక్షించారు.భాగ్యరథి డిగ్రీ కళాశాలలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగాభాగ్యరథి విద్యాసంస్థల ప్రాంగణంలో స్వాతంత్ర్య దినోత్సవం ఉత్సాహంగా జరిగింది. ప్రధాన అతిథిగా ఆకుల సతీష్ గారు( సామాజిక కార్యకర్త , నేవలి వెంకట్ రెడ్డి చైర్మన్, భాగ్యరథి ఇన్‌స్టిట్యూషన్స్, అకడమిక్ డైరెక్టర్ నల్ల జై శంకర్ గౌడ్, ప్రిన్సిపాల్ భాగ్యరథి డిగ్రీ కాలేజీ నవీన్ రాజ్ కారింగుల పతాకావిష్కరణ చేశారు. కళాశాల అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు ఈ వేడుకలో పాల్గొన్నారు

ఆకుల సతీష్ "దేశభక్తి అనేది కేవలం ఒక రోజుకే పరిమితం కాదు, అది ప్రతిరోజూ మనలో ఉండాలి. చదువుతో పాటు క్రమశిక్షణ, విలువలు పెంపొందించుకోవాలి" అని విద్యార్థులను ప్రోత్సహించారు. నెవలి వెంకట్ రెడ్డి: "సాంకేతికతతో పాటు సాంస్కృతిక విలువలు కూడా సమానంగా పెంపొందించుకోండి. ఈ రెండూ కలిసే మీ భవిష్యత్తు బలపడుతుంది అన్నారు. నల్ల జై శంకర్ గౌడ్: "జీవితంలో లక్ష్యం పెట్టుకొని కృషి చేస్తే ఎలాంటి అడ్డంకులైనా అధిగమించవచ్చు. కాలేజీ ఇచ్చే అవకాశాలను పూర్తిగా వినియోగించుకోండి అని సూచించారు.ప్రిన్సిపాల్ నవీన్ రాజ్ కరింగుల: కళాశాల అంతర్గత సాంస్కృతిక, విద్యా, క్రమశిక్షణ, సాహిత్య కమిటీల ప్రతినిధులను ప్రకటించి, "మీరు ఎన్నుకోబడిన ప్రతినిధులు కాబట్టి కళాశాల సాఫీగా నడవడానికి, మంచి కార్యక్రమాలు జరుగడానికి బాధ్యతగా వ్యవహరించండి అని ఉత్సాహపరిచారు.ఈ వేడుకలో దేశభక్తి గీతాలు, ప్రసంగాలు, సాంస్కృతిక కార్యక్రమాలు విద్యార్థులను ఉత్సాహపరిచాయి. రాబోయే 2025-26 విద్యా సంవత్సరానికి విద్యార్థులు శక్తివంతంగా, సృజనాత్మకంగా ముందుకు సాగాలని అతిథులు ఆకాంక్షించారు.వందల ఏళ్ల బానిసత్వం నుంచి విముక్తి పొందిన రోజు.కార్పొరేటర్ హేమలత సురేష్ రెడ్డిసుభాష్ నగర్ డివిజన్ లోని పలు బస్తీలలో, కాలనీలలో జాతీయ జెండాలను ఎగురవేస్తూ సూరారం లోని రాజి రెడ్డి నగర్ లో జెండా ను ఎగురవేస్తూ ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతుభారతదేశం వందల ఏళ్ళ బానిసత్వాన్నుంచి విడుదలైన రోజు స్వతంత్ర దేశంగా పరిగణించిన రోజు ఆగష్టు 15 ఈరోజు ఈ దేశవ్యాప్తంగా వాడవాడల స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ప్రతి ఒక్కరు ఘనంగా జరుపుకోవాలని సుభాష్ నగర్ కార్పొరేటర్ హేమలత సురేష్ రెడ్డిమాజీ కార్పొరేటర్ సురేష్ రెడ్డి సుభాష్ నగర్ డివిజన్ పరిధిలోని రాజీవ్ గృహకల్ప సూరారం కాలనీ మైత్రి నగర్, తెలుగు తల్లి నగర్, రాజ్య లక్ష్మి నగర్, జై సంతోష్ నగర్, శ్రీను బస్తీ, హమీద్ బస్తీ, సాయిబాబా నగర్, అల్లూరి సీత రామ రాజు నగర్, సుభాష్ నగర్, తదితర కాలనీలలో జాతీయ జెండాలను ఎగురవేశారు. ఈ సందర్భంగా సురేష్ రెడ్డి ప్రజలను ఉద్దేశించి ఇలా అన్నారు స్వాతంత్ర్యం దినోత్సవం అందరు జరుపుకుంటరన్నారు. ప్రజలు తమ పూర్తిసామర్థ్యాన్నిఉపయోగించుకోవడానికి, వారి జీవితాలను మెరుగుపరచడానికి సమాజానికి మరింతగా దోహదపడటానికి సహాయపడుతుంది సురేష్ రెడ్డి అన్నారు.ఈ కార్యక్రమం లో డివిజన్ ప్రధాన కార్యదర్శి శివాజీ, రాజీవ్ గృహ కల్ప అధ్యక్షులు శివా గౌడ్, విజయ్, తిరుపతి, ప్రభాకర్, యూత్ అధ్యక్షులు జహంగీర్, రాజు గౌడ్, నారాయణ రెడ్డి సంతోష్ వివిధ కాలనీల నాయకులు ఉన్నారు.















# భరత్‌నగర్‌లో ఘనంగా జాతీయ పతాకావిష్కరణ



**కూకట్‌పల్లి, నవభూమి ప్రతినిధి,.ఆగస్టు 15:** కూకట్‌పల్లి నియోజకవర్గం భరత్‌నగర్ కాలనీలో 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. సర్వేపల్లి రాధాకృష్ణన్ వాకింగ్ గ్రౌండ్‌లో కాలనీ సంక్షేమ సంఘం, వాకింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన జాతీయ పతాకావిష్కరణ కార్యక్రమంలో సనత్‌నగర్ పోలీస్‌స్టేషన్ సీఐ జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో వాకర్స్ అసోసియేషన్ సభ్యులు డివి రత్నారావు, వెంకటేశ్వర్లు, బుచ్చిబాబు, లక్ష్మీనారాయణ, వెంకటేష్ యాదవ్, రవీందర్, విజయ్‌కుమార్, బిక్షపతి గౌడ్, శారద పాల్గొన్నారు. అనంతరం సీనియర్ సిటిజన్ అసోసియేషన్ సభ్యులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షుడు బి. మాణిక్‌రెడ్డి, రిటైర్డ్ జడ్జి మధుసూదన్ రాజు, ప్రసాద్, కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# తూంకుంటలో ఘనంగా స్వాతంత్ర దినోత్సవం





**శామీర్‌పేట, ఆగస్టు 15 (నవభూమి ప్రతినిధి)** : తూంకుంట పురపాలక సంఘ కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ ఎం.ఎన్.ఆర్. జ్యోతి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. కార్యాలయం వద్ద 79వ స్వాతంత్ర దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపాలిటీ విధులలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన సిబ్బందికి ప్రశంసా పత్రాలు అందజేశారు, జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో పురపాలక సంఘ సిబ్బంది ఎం.కృష్ణ (ఆఫీసు అటెండర్), కె.తేజ (కంప్యూటర్ ఆపరేటర్)లకు జిల్లా కలెక్టర్ అవార్డ్ అందజేశారు. కార్యక్రమంలో పురపాలక సంఘ అన్ని విభాగాల అధికారులు, వార్డు ఆఫీసర్లు, బిల్ కలెక్టర్లు, కంప్యూటర్ ఆపరేటర్లు, జవాన్లు, సిబ్బంది, మాజీ ప్రజా ప్రతినిధులు, పట్టణ పెద్దలు,వివిధ పార్టీలనాయకులు పాల్గొన్నారు

# మండలంలో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

**తిరుమలాయపాలెం నవభూమి ఆగస్టు 15-** 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు శుక్రవారం తిరుమలాయపాలెం మండలంలో ఘనంగా నిర్వహించారు స్థానిక పోలీస్ స్టేషన్లో ఎస్ ఐ కూచిపూడి జగదీష్ తహసీల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ లూథర్ విల్సన్ ఇందిరా క్రాంతి పథకం కార్యాలయంలో మండల అధ్యక్షురాలు షేక్ నస్రిన్ ప్రాథమిక కొక్కిరేణి గ్రామపంచాయతీ కార్యాలయంలో గ్రామ ప్రత్యేక అధికారి డిప్యూటీ తహసిల్దార్ ఆర్ సుధీర్ కస్తూర్బా కళాశాలలో ప్రత్యేక అధికారి రమాకుమారి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ కృపా ఉష శ్రీ ఆయా గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో పంచాయతీ కార్యదర్శులు ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల్లో ప్రధానోపాధ్యాయులు సొసైటీ కార్యాలయాల్లో సొసైటీ చైర్మన్లు త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యం కోసం పరాయిపాలనుకు వ్యతిరేకంగా ఎంతోమంది తమ ప్రాణాలను అర్పించి స్వాతంత్రం తీసుకొచ్చారని గుర్తు చేశారు సూర్యుడు అస్తమించని బ్రిటిష్ సామ్రాజ్యాన్ని భారతదేశం నుంచి పారద్రోలేందుకు కుల మత జాతి వివక్ష లేకుండా ఐక్యంగా ముందుకు సాగారని వారి సేవలను కొనియాడారు

# మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు







**కుత్బుల్లాపూర్ - ఆగస్టు 15:(నవభూమి ప్రతినిధి)** మేడ్చల్ జిల్ల గండిమైసమ్మలోని బీఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు ఆదేశాల మేరకు ఈరోజు 79వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ సెక్రటరీ జహంగీర్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం జాతీయ గీతాలాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరిస్తూ, వారి ఆశయాల స్ఫూర్తితో ముందుకు సాగుతున్న సందర్భంగా అందరికీ స్వాతంత్ర్య దినోత్సవశుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బౌరంపేట్ పిఎసిఎస్ చైర్మన్ మిద్దెల బాల్ రెడ్డి, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ పద్మారావు,తాజా మాజీ కౌన్సిలర్లు శంభీపూర్ క్రిష్ణ, బెంబడి బుచ్చిరెడ్డి, మహేందర్ యాదవ్, సాయి యాదవ్, శంకర్ నాయక్, భరత్ కుమార్, పాక్స్ వైస్ చైర్మన్ వెంకటేష్ యాదవ్, డైరెక్టర్లు అర్కల జీతయ్య, సర్గారి బీమ్, మోహన్ నాయక్, మహిపాల్ రెడ్డి, బీఆర్ఎస్ మున్సిపల్ జనరల్ సెక్రెటరీ కోల్తూర్ మల్లేష్ ముదిరాజ్, సీనియర్ నాయకులు కొర్వి రాము, సగ్గిడి శ్రీనివాస్, వార్డు ప్రెసిడెంట్లు సర్వర్, అమర్ సింగ్, మున్సిపల్ యూత్ ప్రెసిడెంట్ మైసిగరి శ్రీకాంత్, వైస్ ప్రెసిడెంట్ ఆనబోయిన శ్రీకాంత్ యాదవ్, యువ నాయకులు విష్ణు యాదవ్, శ్రీకాంత్ రెడ్డి, మరియు బీఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్లో ఈరోజు 79వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డి హనుమాన్ టెంపుల్ బస్ స్టాప్ వద్ద, ఎస్ సి కాలనీ అంబేద్కర్ స్టాచ్యూ వద్ద, కొలన్ తులసి రెడ్డి కాలనీ పార్క్ వద్ద, ఫేస్ 2 వద్ద, ఫేస్ 1 వద్ద, చంద్రన్న కాలనీ వద్ద,రాజీవ్ గృహకల్ప ఆటో స్టాండ్ వద్ద మరియు 191 లోని త్రివర్ణ పతాకం ఎగురవేసి తమ దేశభక్తిని చాటుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, డివిజన్ అధ్యక్షు, కార్యకర్తలు, మహిళా కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు. 79వ స్వాతంత్ర నోత్సవం స్వామి వివేకానంద కాలనీ 60 గజాలు 9 వార్డ్, గండిమైసమ్మ దుండిగల్ మున్సిపాలిటీలో ఉన్న వినాయకుడి మండపం యందు స్వాతంత్ర్య దినోత్సవ వేడుక ఘనంగా జరుపు కోవడం జరిగినది.కాలనీ పెద్దలు శ్రీమతి వసంత రెడ్డి పంబల్ల , యూత్ ప్రెసిడెంట్ శివ వీరేశం , బాబు రెడ్డి కాలనీ వాసులు అందరు పాల్గొనడం జరిగినది.అనంతరం మిఠాయిలుపంచడం జరిగినది. బహదూర్ పల్లి డబుల్ బెడ్ రూమ్ సముదాయంలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవం వేడుకలు.జాతీయ జెండాను ఆవిష్కరించిన దుండిగల్ మున్సిపల్ బీఆర్ఎస్ నాయకులు శంభీపూర్ క్రిష్ణ కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ బహదూర్ పల్లిలో డబుల్ బెడ్ రూమ్స్ సముదాయంలో ఈరోజు 79వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా జాతీయ జెండాను మాజీ వైస్ చైర్మన్ తుడం పద్మారావు గారితో కలిసి జెండాను ఆవిష్కరించిన బీఆర్ఎస్ నాయకులు శంభీపూర్ క్రిష్ణ .అనంతరం జాతీయ గీతాలాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరిస్తూ వారి ఆశయాల స్ఫూర్తితో ముందుకు సాగుతున్న సందర్భంగా అందరికీ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ కౌన్సిలర్లు ఎల్లుగారి సత్యనారాయణ, భరత్ కుమార్, ఎక్స్ సర్పంచ్ కొమురయ్య యాదవ్, సీనియర్ నాయకులు సగ్గడి శ్రీనివాస్, పాక్స్ డైరెక్టర్ జీతయ్య, మున్సిపల్ బీఆర్ఎస్ యూత్ ప్రెసిడెంట్ మైసిగారి శ్రీకాంత్,–ాయకులు, కాలనీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.కైసర్ నగర్ లో జెండా ఆవిష్కరించిన నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి 79 వ స్వాతంత్ర్యందినోత్సవం సందర్భంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 125 డివిజన్ గాజులరామారం పరిధిలోని కైసర్ నగర్ లో ఏర్పాటు చేసిన జెండా వందన కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొని జెండాను ఆవిష్కరించిన కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి అనంతరం హన్మంతన్న మాట్లాడుతూ మన స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలనుస్మరించుకుంటూ, బలమైన, ఐక్యమైన భారతదేశం కోసం కలిసి ముందుకు సాగుదాం అని తెలిపారు . ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు సిద్దనోల్ల సంజీవ రెడ్డి, కందుల ఎల్ల రెడ్డి, మైనారిటీ అధ్యక్షులు సయ్యద్ షఫీ, ఫరీన్ ఖాన్, అజీమ్, రహీమ్ , ఆసిఫ్ , హాజీ, జాఫర్, కరీమ్, గంగాదర్, ఆనంద్, షేక్ అలీ, మహిందర్, షబ్బీర్, శేఖర్, షరీఫ్ ,ఎండీసమీర్, రాజుపాల్గొన్నారు. బాచుపల్లి గ్రామంలో జెండా ఆవిష్కరించిన నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి.79 వ స్వాతంత్ర్యం దినోత్సవం సందర్భంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని బాచుపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన జెండా వందన కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొని జెండాను ఆవిష్కరించిన లికుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి అనంతరం హన్మంతన్న మాట్లాడుతూ “ సమరయోధుల పోరాట బలం.. అమర వీరుల త్యాగఫలం బ్రిటీష్ పాలకులపై తిరుగులేని విజయం..మన స్వాతంత్ర్య దినోత్సవం..సామ్రాజ్యవాదుల సంకెళ్లు తెంచుకుని..భరతజాతి విముక్తి పొందిన చరిత్రాత్మకమైన రోజు అని స్మరించుకుంటూ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు . ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు గ్రామ వాసులు పాల్గొన్నారు.

# యూరోకిడ్స్ ఆధ్వర్యంలో పద్మారావునగర్‌లో ఘనంగా 79వ స్వాతంత్ర్య దినోత్సవం: జాతీయ జెండా ఆవిష్కరించిన ప్రిన్సిపాల్

**ఖైరతాబాద్ ఆగస్టు 15 (నవభూమి ప్రతినిధి)** యూరోకిడ్స్ పద్మారావు నగర్ 79వ స్వాతంత్ర్య దినోత్సవం మరియు జన్మాష్టమి 2025 వేడుకలను దేశభక్తి మరియు ఆనందంతో జరుపుకుంది. ఈ కార్యక్రమానికి ప్రిన్సిపాల్ శ్రీమతి ఎస్తేర్ విద్యావతి మరియు కరస్పాండెంట్ శ్రీ థామస్ ఉదయ్ కుమార్, అంకితభావంతో కూడిన బోధన మరియు బోధనేతర సిబ్బంది హాజరయ్యారు. ప్రిన్సిపాల్ శ్రీమతి ఎస్తేర్ విద్యావతి జెండా ఎగురవేసి, ఆ తర్వాత జాతీయ గీతాన్ని ఉత్సాహంగా ఆలపించారు. ప్రిన్సిపాల్ సమావేశాన్ని ఉద్దేశించి ప్రసంగిస్తూ, చిన్న పిల్లలకు స్వేచ్ఛా దినోత్సవం యొక్క ప్రాముఖ్యతను సరళమైన పదాలలో వివరిస్తూ, స్వేచ్ఛ యొక్క విలువను మరియు మన దేశం పట్ల గౌరవాన్ని అర్థం చేసుకోవడానికి వారికి సహాయపడింది. పిల్లలు ప్రసంగం, దేశభక్తి పాటలు, నృత్యాలు మరియు స్కిట్‌లు వంటి సాంస్కృతిక ప్రదర్శనల ద్వారా తమ ప్రతిభను ప్రదర్శించారు. ఉపాధ్యాయులు కూడా ఉత్సాహభరితమైన ప్రదర్శనలతో పాల్గొన్నారు, పండుగ వాతావరణానికి



మరింత తోడ్పడ్డారు. పాఠశాల ప్రాంగణాన్ని త్రివర్ణ జెండాలు, బెలూన్లు మరియు రంగోలితో అందంగా అలంకరించారు, ఉత్సాహభరితమైన మరియు దేశభక్తి వాతావరణాన్ని సృష్టించారు. పిల్లలందరికీ రిఫ్రెష్‌మెంట్‌లు పంపిణీ చేయడంతో కార్యక్రమం ముగిసింది, ఇది రోజును మరింత ఆనందదాయకంగా మార్చింది. వేడుక చిరునవ్వులను చిందించినది .పిల్లల ముఖాలకు సంతోష్ వెల్లివిరిసింది. వారిలో జాతీయ గౌరవం మరియు ఐక్యత భావాన్ని నింపింది

# గుండ్ల పోచంపల్లిలో స్వాతంత్రదినోత్సవం దినోత్సవం వేడుకలు



**కుత్బుల్లాపూర్ - ఆగష్టు 15:(నవభూమి ప్రతినిధి)** గుండ్లపోచంపల్లి మున్సిపల్ 5వ వార్డు లో కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులు కుండ భానుచందర్ ఆధ్వర్యంలో 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో గుండ్ల పోచంపల్లి మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులు కుండ భానుచందర్, నర్సింగరావు, రాజుకుమార్, ప్రవీణ్ కుమార్, బాబురావు, ఉదయ్, డప్పు రాజు, కృష్ణ, సాయిలు, జోగోల్ల చింటూ, స్వామి తదితరులు పాల్గొన్నారు.

# శ్రీశ్రీశ్రీ లక్ష్మీనరసింహ స్వామిని వారిని యాదగిరిగుట్ట దర్శించుకున్న బిఆర్ ఎస్ నాయకులు గుమ్మడి మధుసుదన్





**కుత్బుల్లాపూర్ -ఆగష్టు15 (నవభూమి ప్రతినిధి,)** నిమిషాలకు శ్రీశ్రీశ్రీ లక్ష్మీ నరసింహ స్వామిని సందర్శించుకుని అనంత రం స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించడం జరిగింది. శ్రీశ్రీశ్రీలక్ష్మీ నరసింహస్వామి, దర్శించుకోవడం పూర్వజన్మ సుకృతం. అనంతరం శ్రీ అడ్డూరి లక్ష్మణ కుమార్ కలవడం జరిగిందిఆయన గుమ్మడి మధుసూదన్ రాజుని శాలువాతో సత్కరించారు అనంతరం స్వామి వారిసందర్శించుకున్న వారిలో గుమ్మడి మధుసూదన్ రాజు, మోహన్ గారు, ప్రభాకర్ గారు తదితరులు ఉన్నారు

# ఘనంగా 79వ భారత స్వాతంత్ర్య దినోత్సవం వేడుకలు

**కుత్బుల్లాపూర్ - ఆగష్టు 15:(నవభూమి ప్రతినిధి-** 79వ భారత స్వాతంత్ర్య దినోత్సవం నిజాంపేట్ వార్డు కార్యాలయం వద్ద సీపీఐ బాచుపల్లి మండల కార్యదర్శి పాలభిందెల శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమనికి ముఖ్య అధితిగా లీడర్ కోలన్ నర్సింహా రెడ్డి రావడం జరిగింది. ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు ఆశీ.యాదయ్య, దస్తగిరి, బాలకృష్ణ, భాగ్యమ్మ, నర్సమ్మ, జీతయ్య, తదితరులు పాల్గొన్నారు



# ఆపరేషన్ హిందూ విజయవంతంతో 79నిమిషాలు నాన్ స్టాప్ స్కేటింగ్ ప్రోగ్రాం



**కుత్బుల్లాపూర్ - ఆగష్టు 15:(నవభూమి ప్రతినిధి)** ఆపరేషన్ సింధు విజయవంతం అయిన సందర్భంగా బౌరంపేట్ పరిధిలో 79వ స్వతంత్ర దినోత్సవం సందర్భంగా 79 నిమిషాలు నాన్ స్టాప్ స్కేటింగ్ ప్రోగ్రాం వంశీ రెడ్డి, కే శ్రీరామ్ , రవికాంత్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి గారితోస్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ చైర్మన్ కె శివసేన రెడ్డి తో పాటుబిజెపినాయకులుగాజులరామారం కార్పొరేటర్ రావుల శేషగిరి ఎల్టి కోల్ డాక్టర్ ఎన్ఎస్ రావు రావుల రాజు సిద్ధి రాములు తదితరులు పాల్గొన్నారు

# నిజాంపేటలో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ సంబరాలు

### జాతీయ సమైక్యతను పెంపొందించడానికి ఘనంగా తిరంగా ర్యాలీ





**కుత్బుల్లాపూర్ - ఆగష్టు 15:(నవభూమి ప్రతినిధి)** 79 వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా నిజాంపేట బిజెపి పార్టీ అధ్యక్షులు బిక్షపతి యాదవ్ ఆధ్వర్యంలో జాతీయ సమైక్యత భావాన్నిపెంపొందించడానికి బండారి లేఅవుట్ శ్రీ దక్షిణముఖ అభయాంజనేయస్వామి దేవాలయం నుండి నిజాంపేటలోని హనుమాన్ టెంపుల్ వరకు నిజాంపేట లోని వివిధ కాలనీయులైన బండారి లేఔట్, రెడ్డి రెవెన్యూ, ఈశ్వర్ విల్లాస్ , ఇందిరమ్మ కాలనీ, కేటీఆర్ కాలనీ నుండి నిజాంపేట మెయిన్ రోడ్డు మీదుగా తిరంగా బైక్ ర్యాలీ నిర్వహించడం జరిగింది తిరంగా ర్యాలీ అనంతరం నిజాంపేట బస్టాండ్ వద్ద జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమం చేపట్టడం జరిగింది జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర కార్యదర్శి శ్రీమతి కొల్లి మాధవి , జిల్లా ఇన్చార్జ్ అధ్యక్షుడు డాక్టర్ మల్లారెడ్డి , కుత్బుల్లాపూర్ అసెంబ్లీ కన్వీనర్ శేఖర్ యాదవ్ తో పాటుగా వివిధ రాష్ట్ర జిల్లా స్థానిక నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ కు సంబంధించిన వివిధ కార్యకర్తలు పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొన్నారు

### ఇంటెలిజెన్స్ అధికారికి ప్రశంసాపత్రం

**గుండాల ఆగష్టు 15 నవభూమి:** 79వ స్వాతంత్ర దినోత్సవ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రం ప్రగతి మైదానం నందు ఆళ్లపల్లి గుండాల మండల పరిధిలో ఉత్తమ ప్రతిభ కనపరిచిన ఇంటలిజెన్స్ డిపార్ట్మెంట్లో సపావత్ సోమన్న హెడ్ కానిస్టేబుల్కి ప్రశంస పత్రాన్ని అందించడం జరిగినది

# కుత్బుల్లాపూర్ ప్రెస్క్లబ్లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు




**కుత్బుల్లాపూర్ - ఆగష్టు 15:(నవభూమిప్రతినిధి)** సూరారం లోని కుతుబులాపూర్ ప్రెస్ క్లబ్ ఆవరణలో ఏర్పాటుచేసిన జాతీయ జెండాను మేడ్చల్ జిల్లా జర్నలిస్టు సంఘం , టి యు డబ్ల్యూ జే అధ్యక్షులు గడ్డమీది బాలరాజు ఎగరవేశారు. ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి పి సాయి బాబా ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకలకు జర్నలిస్టులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జర్నలిస్టులు స్వతంత్ర వేడుకల ప్రాముఖ్యతపై ప్రసంగించారు. కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు దయాకర్ రెడ్డి, ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షులు రాజేందర్, కల్కి మూర్తి, కోశాధికారి శేషారెడ్డి, సీనియర్ జర్నలిస్టులు గ్రంథాలు, మల్లేష్, సైదులు, నాగబాబు, సుగ్రీవుడు, సంతోష్, శోభన్, శ్రీనివాస్, రవీందర్, పెంటయ్య, వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

# మేడ్చల్ మున్సిపల్ కార్యాలయం ముందు జెండా ఎగుర వేసిన: ఎమ్మెల్యే మల్లారెడ్డి



**కుత్బుల్లాపూర్ - ఆగష్టు 15:(నవభూమి ప్రతినిధి)** 79వ స్వతంత్ర దినోత్సవం సందర్భంగా మేడ్చల్ పట్టణంలో మున్సిపాలిటీ కార్యాలయం లో జరిగిన స్వతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొని జాతీయ పతకా ఆవిష్కరించిన మేడ్చేల్ ఎమ్మేల్యే చామకూర మల్లారెడ్డి ఈకార్యక్రమంలో కమీషనర్ పాల్గొన్నారు

# షఫీనగర్లో ఘనంగా జరిగిన స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

**మల్కాజిగిరి - నవభూమి ప్రతినిధి :**మల్కాజిగిరి సర్కిల్ పరిధిలోని షఫీ నగర్ లోని శ్రీనివాస హెూమ్స్ అపార్ట్మెంట్స్ సముదాయంలో 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు మా రెడ్డి రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అపార్ట్ మెంట్ సముదాయం అధ్యక్షుడు ఫణి కుమార్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు దిలీప్ , రమేష్ బాబు, శ్రీనివాస్ చారి, వైకుంఠ రావు, తులసీ కృష్ణ, పురం శేఖర్, శ్రీకాంత్, సలీం, ఫియాజ్ , ఆనంద్ రావు, చంద్ బాషా పాల్గొన్నారు.



# స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు హాజరైన రాష్ట్ర ప్రభుత్వం సలహాదారు కేశవరావు





**మేడ్చల్- (నవభూమి బ్యూరో)** కలెక్టరేట్ కార్యాలయంలో నిర్వహించిన 79 వ స్వాతంత్రం దినోత్సవం వేడుకలకు ముఖ్య అతిథిగా రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు కేశవరావు హాజరై జాతీయ జెండా ఆవిష్కరించినారు.ఈ కార్యక్రమంలో మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంఛార్జి తోటకూర వజ్రేష్ గారు,జిల్లా ఆర్టిఏ మెంబర్ భీమిడి జైపాల్ రెడ్డి ,అధికారులు, అనాధికారులు తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్,ఎంపీ వద్దిరాజు తదితర ప్రముఖులతో కలిసి జాతీయ జెండాకు వందనం

**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి ఆగస్టు 15 :** స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే.టీ.రామారావు హైదరాబాద్ బంజారాహిల్స్ లోని పార్టీ కేంద్ర కార్యాలయం తెలంగాణ భవన్ లో జాతీయ జెండా ఎగురవేశారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, శాసనమండలిలో ప్రతిపక్ష నేత సిరికొండ మధుసూదనాచారి,మాజీ ఎంపీలు బోయినపల్లి వినోద్ కుమార్,రావుల చంద్రశేఖరరెడ్డి,మాజీ మంత్రులు మహమూద్ అలీ,రెడ్యానాయక్,సత్యవతి రాథోడ్,ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి,మాజీ ఎమ్మెల్యేలు పట్నం నరేందర్ రెడ్డి,గొంగిడి సునీతా మహేందర్ రెడ్డి తదితర ప్రముఖులు పాల్గొన్నారు.అంతకుముందు ఎంపీ రవిచంద్ర తెలంగాణ భవన్ లోని దివంగత ఆచార్య కొత్తపల్లి జయశంకర్ విగ్రహానికి పూలుజల్లి ఘనంగా నివాళులర్పించారు







# మేకల రమేష్ ఆధ్వర్యంలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

## జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన రమేష్





**కూకట్‌పల్లి, నవభూమి ప్రతినిధి, ఆగస్టు 15:** కూకట్పల్లి డివిజన్ దయర్‌గూడాలో 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను కాంగ్రెస్ పార్టీ డివిజన్ అధ్యక్షుడు మేకల రమేష్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. జరిగిన ఈ కార్యక్రమంలో ఆయన జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మేకల రమేష్ మాట్లాడుతూ...మన స్వేచ్ఛ అనేది యాదృచ్ఛికం కాదని..ఎన్నో మహానీయుల త్యాగాలు, రక్తబలి, ప్రాణత్యాగాల ఫలితమే ఈ రోజు మనకు లభించిన స్వాతంత్ర్యం అన్నారు. ఆ పోరాట వీరులు సంకెళ్ళను తెంచి, తెల్లదొరలను తరిమి కొట్టి మన దేశాన్ని స్వేచ్ఛా వాయువులతో నింపారని తెలిపారు. అంతటి చరిత్ర కలిగిన గొప్ప దేశ పౌరులమనే గర్వంతో ఎల్లప్పుడూ త్యాగధనులను స్మరించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు, కార్యకర్తలు జై హింద్, జై భారత్ అంటూ నినాదాలతో చేశారు.ఈ వేడుకలో డివిజన్ నాయకులు, పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు

# 79వ స్వాతంత్ర్య దినోత్సవం





**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి, ఆగస్టు 15:** 79స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా జూబ్లీహిల్స్ నివాసంలో జాతీయ జెండాను ఆవిష్కరించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , గోల్కొండ కోట జాతీయ జెండాను ఆవిష్కరించడం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

## సొసైటీలో జెండా ఎగురవేసిన అధ్యక్షులు లక్కినేని

**టేకులపల్లి ఆగస్టు 15 నవభూమి ప్రతినిధి :** టేకులపల్లి మండలంలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. టేకులపల్లి లోని బేథం పోడి సొసైటీ కార్యాలయంలో సొసైటీ అధ్యక్షులు లక్కినేని సురేందర్ జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో సొసైటీ డైరెక్టర్లు, కాంగ్రెస్ నాయకులు, గ్రామ పెద్దలు, కార్యాలయం ఉద్యోగులు పాల్గొన్నారు.



# ఘనంగా స్వతంత్ర దినోత్సవం వేడుకలు

**ఉప్పల్ -నవభూమి:** రామంతాపూర్ మెయిన్ రోడ్డులో రాజీవ్ గాంధీ విగ్రహం వద్ద,రామంతాపూర్ కాంగ్రెస్ పార్టీ.ఆధ్వర్యంలో,సత్యనగర్,కెసిఆర్ నగర్,శ్రీరామణపురం,చర్చి కాలనీ,దేవేందర్ నగర్ కాలనీ జాతీయ జెండావిష్కరణ చేసిన ఎంపీఆర్,ఉప్పల్ నియోజకవర్గంలో ఘనంగా స్వతంత్ర దినోత్సవం వేడుకలను నిర్వహించారు.కాలనీల్లో బస్తి లలో జరిగిన వేడుకలకు ముఖ్య అతిథిగా ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మందుముల పరమేశ్వర్ రెడ్డి విచ్చేసి జాతీయ జెండాను ఎగురవేశారు,రామంతాపూర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఆయా కాలనీల సంక్షేమ సంఘాల ప్రతినిధులతో కలిసి జెండాలను ఎగురవేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు కంది ఆగి రెడ్డి,రఫిక్, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు,

# చామకూరి గాయత్రికి ప్రోత్సాహక బహుమతులు అందించిన పిండిప్రోలు గ్రామవాసులు

## పదో తరగతిలో పాఠశాల ప్రథమ స్థానం మండల స్థాయిలో ద్వితీయ స్థానం

**తిరుమలాయపాలెం నవభూమి ఆగస్టు 15-** ఖమ్మం జిల్లా తిరుమలాయపాలెం మండలం పిండిప్రోలు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2024... 2025 లోపదవ తరగతి ఉత్తీర్ణతలో ప్రథమ స్థానాలలో వచ్చిన విద్యార్థిని విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు ఇవ్వడం జరిగింది ప్రథమ స్థాయి మార్కులు సాధించిన చామకూరి గాయత్రి గత సంవత్సరం విడుదల చేసిన పదవ తరగతి పరీక్షలలో మండలంలో రెండవ స్థానం పిండిప్రోలు హైస్కూల్లో మొదటి స్థానం వచ్చినందుకు గాను పాఠశాల హెడ్మాస్టర్ ఎంబీఎన్ జ్యోతి, పాఠశాల సిబ్బంది చామకూరి గాయత్రిని అభినందించినారు. పట్టుదలతో ప్రభుత్వ పాఠశాలలో మొదటి స్థానంలో ఉత్తీర్ణత సాధించినందుకు మండలంలో రెండో స్థానం సాధించినందుకు పిండిప్రోలు గ్రామ వాసులు స్వాతంత్ర్య సమరయోధులు తాతా కృష్ణమయ్య కమలమ్మ దంపతులు 5000 రూపాయలు, మాజీ పట్వారి కీర్తిశేషులు మా రావూరి జితేందర్ పుష్ప దంపతులు ఐదువేల రూపాయలు ప్రోత్సాహక బహుమతులు జరిగింది

# సెయింట్ ఆంటోని పాఠశాలలో స్వాతంత్ర్య వేడుకలు

**జూలురుపాడు, ఆగస్ట్ 15 (నవభూమి ప్రతినిధి)-** స్వాతంత్ర దినోత్సవ వేడుకలను సెయింట్ ఆంటోనీ పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్య క్రమానికి ముఖ్యఅతిథిగా మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ బానోత్ వెంకటేశ్వర్లు విచ్చేశారు.పాఠశాల విద్యార్థులు బ్యాండ్ తో ఘనస్వాగతం పలికారు. అనంతరం డాక్టర్ బానోత్ వెంకటేశ్వర్లు జాతీయ జెండాను ఆవిష్కరించారు. విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిస్తూ ఉపాధ్యాయుల బోధించిన విషయాలను అవగతం చేసుకుని అభివృద్ధిలోకి రావాలని కోరారు.మంచి క్రమశిక్షణతో ప్రతిభ కనబరచి పాఠశాలకు పేరు తేవాలని సూచించారు. అనంతరం విద్యార్థులచే ప్రదర్శించిన వేడుకలను వీక్షించి అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ సిస్టర్ సౌమ్య,ప్రిన్సిపాల్ సిస్టర్ ఆర్తి పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## శాతపురంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**పాలకుర్తి నవభూమి ఆగస్టు 15:** జనగామ జిల్లా పాలకుర్తి మండలం శాతపురం గ్రామంలో 79 వ స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా,గ్రామ స్పెషల్ ఆఫీసర్,ఆర్ డబ్ల్యూఎస్ డీఈ సంధ్యా గ్రామ పంచాయతీ కార్యాలయం ఆవరణలో జాతీయ జెండా ఆవిష్కరించి,శుక్రవారం గ్రామ ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేశారు.

# దిల్‌సుఖ్‌నగర్ లోటస్ లాప్ పబ్లిక్ స్కూల్స్‌లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**హైదరాబాద్, ఆగష్టు 15:(నవభూమి ప్రతినిధి)** లోటస్ లాప్ పబ్లిక్ స్కూల్స్, దిల్‌సుఖ్‌నగర్ బ్రాంచ్‌లో స్వాతంత్ర్య దినోత్సవ మహోత్సవాన్ని జాతీయ భావం, దేశభక్తి ఉత్సాహంతో ఘనంగా నిర్వహించారు. త్రివర్ణ పతాకాలతో అందంగా అలంకరించిన లోటస్ క్యాంపస్ స్వాతంత్ర్య స్ఫూర్తి, జాతీయ ఐక్యతను ప్రతిబింబించింది. ఎఫ్.వై.పీ. విభాగం 1, 2వ తరగతి విద్యార్థులు భగత్‌సింగ్, సుభాష్ చంద్రబోస్, చంద్రశేఖర్ ఆజాద్, సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్, మహాత్మా గాంధీ వంటి ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుల వేషధారణలో హాజరై చరిత్రను మళ్లీ సజీవం చేశారు. అన్ని లోటస్ విద్యార్థులు పాఠశాల భవనం టెర్రస్ వద్ద చేరి జాతీయ పతాక ఆవిష్కరణ ఘట్టాన్ని సాక్షాత్కరించారు. జాతీయ పతాకాన్ని మా గౌరవ అతిథులు ు నీసా అడ్వైజర్, టిఆర్ఎస్ఎంఏ స్టేట్ అడ్వైజర్, నేషనల్ ఎన్విరాన్‌మెంట్ ప్రొటెక్షన్ కౌన్సిల్ అడ్వైజర్ మరియు లోటస్ లాప్ పబ్లిక్ స్కూల్స్ చైర్మన్ విద్యారత్న లయన్ డా. కోమటి రెడ్డి గోపాల్ రెడ్డి గారు, డైరెక్టర్ శ్రీ కోమటి రెడ్డి అభిషేక్ రెడ్డి గారు సమక్షంలో ఎగురవేశారు. త్రివర్ణ దుస్తుల్లో విద్యార్థులు దేశభక్తి నృత్యాలు ప్రదర్శించారు. జాతీయ గీతాన్ని అందరూ గౌరవంగా ఆలపించారు. అతిథులు స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ, చిన్నారులను దేశ సంస్కృతి, సంప్రదాయాలు, ఆచారాలు కాపాడాలని, పర్యావరణ పరిరక్షణలో నీరు, నేల, ప్రకృతి రక్షణలో చురుకుగా పాల్గొనాలని ప్రేరేపించారు. మంచి నైతిక విలువలు, నాయకత్వ గుణాలు అలవరచుకోవాలని పిలుపునిచ్చారు. జూనియర్ డైరెక్టర్ శ్రీ కోమటి రెడ్డి అభిషేక్ రెడ్డి గారు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, ముఖ్యంగా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, స్పేస్ రీసెర్చ్‌లో భారత్ వేగంగా అభివృద్ధి చెందుతోందని విద్యార్థులకు వివరించారు. నేటి పోటీ ప్రపంచంలో ముందంజలో ఉండేందుకు టెక్నాలజీపై అవగాహన పెంచుకోవాలని, స్వయం సమృద్ధి సాధించి దేశ భవిష్యత్‌ను తీర్చిదిద్దే నాయకులుగా ఎదగాలని సూచించారు. 3వ తరగతి నుండి 10వ తరగతి విద్యార్థులు మూడు భాషల్లో దేశభక్తి ప్రసంగాలు చేశారు. పాటలు, నృత్యాలు





భారతదేశపు నదులు, సరస్సులు, ఆలయాలు, ఐక్యత, సమగ్రతతో కూడిన సాంస్కృతిక వైవిధ్యాన్ని ప్రతిబింబించాయి. హైస్కూల్ విద్యార్థుల ప్రదర్శనలతో లోటస్ పిరమిడ్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా నిర్వహించిన పోటీల్లో విజేతలకు సర్టిఫికెట్లు అందజేశారు.





ప్రత్యేకంగా 2019%-%20 బ్యాచ్ పూర్వ విద్యార్థుల హాజరుతో వేడుక మరింత వైభవంగా మారింది. వారు తమ విద్యా దశలోని మధురస్మృతులను పంచుకుంటూ, ప్రస్తుతం ఎంబీబీఎస్, ఇంజినీరింగ్, చార్టర్డ్ అకౌంటెన్సీ వంటి ఉన్నత కోర్సుల్లో చదువుకుంటూ ఉన్నారని తెలిపారు. ఏకతా, దేశభక్తి ఉత్సాహం నిండిన ఈ వేడుక ఘనవిజయవంతమైంది.

# దేశభక్తి ఉత్సాహంతో సమారిటన్ పబ్లిక్ స్కూల్స్, బ్రాంచ్ 79వ స్వాతంత్ర్య దినోత్సవం



**హైదరాబాద్, ఆగష్టు 15:(నవభూమి ప్రతినిధి)** సమారిటన్ పబ్లిక్ స్కూల్స్, బ్రాంచ్, 79వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని ఘనంగా, ఉత్సాహంగా, దేశభక్తి భావాలతో జరుపుకుంది. విద్యార్థులు పాడిన దేశభక్తి గీతాలు, భారత దేశంలోని వైవిధ్యభరితమైన రాష్ట్ర సంస్కృతులను ప్రతిబింబించే "జాతీయ సమైక్యత నృత్యం" వేడుకకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా టీఆర్ఎస్ఎంఏ జాతీయ సలహాదారు, ప్రేరణాత్మక వక్త, ప్రముఖ విద్యావేత్త, పర్యావరణవేత్త, లోటస్ ల్యాప్ పబ్లిక్ స్కూల్స్ చైర్మన్ డా. లయన్ కొమటి రెడ్డి గోపాల్ రెడ్డి గారు హాజరై, విద్యార్థులు మరియు తల్లిదండ్రులను ప్రేరేపించేలా విద్య, పర్యావరణ పరిరక్షణ, జాతీయ ఏకతా ప్రాముఖ్యతపై ఉత్సాహభరితమైన ప్రసంగం చేశారు. కార్యక్రమంలో ప్రధాన ఆకర్షణ 79 మీటర్ల పొడవైన జాతీయ పతాకాన్ని విద్యార్థులు పట్టుకొని నిర్వహించిన దేశభక్తి ర్యాలీ. "భారత్ మాతా కి జై", "నీటిని కాపాడండి, నేలను కాపాడండి, పర్యావరణాన్ని కాపాడండి, ప్రపంచాన్ని కాపాడండి" వంటి నినాదాలతో దేశభక్తి స్ఫూర్తి మరియు పర్యావరణ అవగాహనను ప్రజల్లో




కలిగించారు. ముఖ్య అతిథి డా. కొమటి రెడ్డి గోపాల్ రెడ్డి గారు, ప్రిన్సిపాల్ శ్రీమతి దేవి, వైస్ ప్రిన్సిపాల్ శ్రీమతి అంజలి, ఇన్‌ఛార్జీలు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు ర్యాలీలో చురుకుగా పాల్గొన్నారు. కబడ్డీ (జూనియర్, సీనియర్, అబ్బాయిలు, అమ్మాయిలు) సహా వివిధ క్రీడలలో విజేతలు,








రన్నరప్‌లకు సర్టిఫికెట్లు అందజేశారు. చివరగా విద్యార్థులు ప్రదర్శించిన పిరమిడ్ ఆకృతి ఏకతా, బలం, జట్టు స్ఫూర్తికి ప్రతీకగా నిలిచింది. ఈ వేడుక పాఠశాల దేశభక్తి, సాంస్కృతిక వారసత్వం, సామాజిక బాధ్యతలను విద్యార్థుల్లో పెంపొందించే కట్టుబాటును ప్రతిబింబించింది. సమారిటన్ పబ్లిక్ స్కూల్స్ మేనేజ్‌మెంట్

# పెళ్లి పేరుతో అమ్మాయిల మతం మార్చి

## హైదరాబాద్‌లో మోసాలకు పాల్పడుతున్న పాకిస్థాన్ యువకుడు ఫహద్

**హైదరాబాద్, ఆగష్టు 15:(నవభూమి ప్రతినిధి)** ప్రేమ, పెళ్లి పేరుతో అమ్మాయిల మతం మార్చి హైదరాబాద్‌లో మోసాలకు పాల్పడుతున్న పాకిస్థాన్ యువకుడు ఫహద్ ను పోలీసులు అరెస్ట్ చేశారు. హైటెక్ సిటీ దగ్గరున్న సిపాల్ కంపెనీలో పనిచేస్తుండగా పాకిస్థాన్ యువకుడు ఫహద్.. కీర్తి అనే అమ్మాయిని ప్రేమలోకి దింపాడు. హిందూ మతానికి చెందిన కీర్తిని.. దోహా ఫాతిమాగా పేరు, మతం మార్చి 2016 లో పెళ్లి చేసుకున్నాడు. అయితే, మరో యువతిని ప్రేమలోకి దింపే యత్నాల్లో తన భర్త ఉన్నాడని గ్రహించిన ఫాతిమా భర్తను రెడ్ హ్యాండెడ్ గా పట్టుకుంది. బంజారాహిల్స్ మౌంట్ బంజారా కాలనీలో తన భర్త రాసలీలలు సాగిస్తున్నాడన్న విషయాన్ని తెలుసుకున్న ఫాతిమా ఈ ఉదయం అక్కడికి వెళ్లింది. సిపాల్ కంపెనీలో పనిచేసిన మరో మహిళతో రెడ్ హ్యాండెడ్ గా దొరికిపోయాడు పాకిస్థాన్ యువకుడు ఫహద్. దీంతో పోలీసులకు సమాచారం ఇచ్చి భర్తను మరో మహిళను పట్టించింది భార్య దోహా ఫాతిమా. దీంతో పోలీసులు వారిద్దరినీ అదుపులోకి తీసుకొని బంజారాహిల్స్ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. కాగా, ఫహద్.. 1998లో పాకిస్థాన్ నుండి భారత్ వచ్చి హైదరాబాద్‌లో స్థిరపడ్డాడు. అమ్మాయిల మతం కన్వర్ట్ చేసి ప్రేమ పేరుతో, పెళ్లి పేరుతో మోసాలకు పాల్పడుతున్నట్టు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. దీంతో పోలీసులు ఫహద్ పూర్వాపరాలు సేకరిస్తున్నారు.